Pubilshed from Kadapa
PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com


మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.
వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

కడప KADAPA | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 303 Issue No.303 | శనివారం Saturday | అక్టోబరు 25, 2025 25 October 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## కర్నూలు జిల్లా బస్సు ప్రమాదంపై చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

- తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని మంత్రులు, అధికారులకు ఆదేశం

2 పేజీలో..

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి :

కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దుబాయ్ నుంచి రాష్ట్రంలోని అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు మంటల్లో చిక్కుకుని పెద్దసంఖ్యలో ప్రయాణికులు చనిపోవడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్య మంత్రి... సహాయక చర్యలను అడిగి తెలుసుకున్నారు.




# నిర్లక్ష్యం..నిర్లక్ష్యం.. నిర్లక్ష్యం..

- అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణాలు బలి
- నేటి సంఘటన కొత్తేమి కాదు...
- గతంలో మహబూబ్ నగర్,మొన్న గార్లదిన్నె దారిలో బస్సు దగ్ధం..
- రోడ్డు ప్రమాదాలు అనేకం..
- సంఘటన జరిగినప్పుడే సొల్లు మాటలు
- రోజులు గడిస్తే అంతా సక్రమే..
- రవాణా శాఖ అధికారుల తీరే వేరు...
- వారి అవినీతి కి అడ్డుకట్ట వేసే వారు లేక పోవడమే..
- రోడ్డు భద్రత పై రక్షణ చర్యలు ఎక్కడో...
- పకటనలకే పరిమితమవుతున్న ప్రభుత్వ ఆదేశాలు..
- పజల ప్రాణాలు మాత్రం పై లోకాలకే..
- మితిమీరిన వేగం...బస్సుల్లో కొరవడిన భద్రత ప్రమాణాలు..
- ఇంకెంతమందిని పొట్టన పెట్టుకుంటారో మరి..
- ప్రజల్లో కూడ మార్పు రావాల్సిందే..
- గమ్యం కోసం గత తప్పుతుంటే..
- ప్రవేటు ప్రయాణం పై లోకాలకు పయనమే..
- ఈ ప్రభుత్వ అధికారుల తీరు మారేదెన్నడు..ఈ ప్రజల ప్రాణాలు నిలబడేదెన్నడూ...
- మారదు ఈ లోకం..మరణం తప్పదు మనుష్యులకు




(రామమోహన్ రెడ్డి)

"నిగ్గదీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్ని
అగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్ని
మారదు లోకం మారదు కాలం
దేవుడు దిగిరానీ ఎవ్వరు ఏమైపోనీ
మారదు లోకం మారదు కాలం"

అని సిరివెన్నెల సీతారాముశాస్త్రి ఆనాడే చెప్పాడు. ఈ దేశం,ఈ రాష్ట్రంలో ఉన్న అవినీతి అధికారులు, డబ్బే పరమాధిగా భావించి ముందుకు వెళ్తున్న తరుణంలో సగటు మనిషి బ్రతుకు ను ఛిద్రం చేస్తున్నామనే కనీస విజ్ఞత లేని సమాజంలో ఉన్నప్పుడు ప్రజల ప్రాణాలకు రక్షణ గ్యారెంటీగా లేదని చెప్పాలి. కొంతమంది మనిషుల స్వార్థం ఎన్నో కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్న సంఘటనలు అనేకం చోటు చేసుకుంటున్న తరుణంలో కనీస బాద్యత గా ఉండాల్సిన అధికారులు తమ ఉద్యోగ ధర్మాన్ని విస్మరించడం వల్లే నేడు ఎంతో మంది అమాయక ప్రజల ప్రాణాలు మంటల్లో కాలిబూడిద అయి పోతున్నాయి.

2 పేజీలో..



## ఘోర ప్రమాదం తీవ్రంగా కలచివేసింది

- వైఎస్.జగన్

ప్రజా భూమి ప్రతినిధి :

కర్నూలు ఘోర బస్సు ప్రమాదంపై వైసిపి అధినేత వైఎస్.జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. " కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైన ఘటనలో పలువురు సజీవదహనమవడం అత్యంత విషాదకరం.

2 పేజీలో..

## అగ్నికి ఆహుతైన ట్రావెల్ బస్సు..

- దాదాపు 19 మంది సజీవ దహనం.
- హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న కావేరి బస్సులో అగ్ని ప్రమాదం.
- కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ఘటన

అమరావతి ప్రజా భూమి ప్రధాన ప్రతినిధి :

అర్ధరాత్రి సమయం... అందరూ గాఢ నిద్రలో ఉన్న సమయం... ఒక్కసారిగా అరుపులు కేకలు... ఏమి జరిగిందో తెలియక పోవడంతో దట్టంగా అలుముకున్న మంటలలో చిక్కొని దాదాపు 19 మంది సజీవ దహనం అయిన విషాద ఘటన కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద శుక్రవారం జరిగింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న వేమూరి కావేరి ఏసీ ట్రావెల్ బస్సు కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్దకు వచ్చేసరికి ఓ బైకును ఢీకొంది. ఈ ఘటనలో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు చెలరేగడంతో బస్సులో ఉన్న తలుపులు తెరచుకోకపోవడంతో బస్సు మొత్తం మంటలు వ్యాపించాయి. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు మంచి గాఢ నిద్రలో ఉన్నారు.

- మిగతా 2లో..



## కర్నూలు బస్సు ప్రమాదం..



### మృతులకు రూ.5 లక్షల నష్టపరిహారం ప్రకటించిన హెూం మంత్రి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

కర్నూలు జిల్లాలో శుక్రవారం ఉదయం ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ఈ ఘటనతో రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. శుక్రవారం తెల్లవారు జామున 3.30 గంటల సమయంలో హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ ప్రైవేట్ బస్సులో మంటలు చెలరేగి 20 మందికి పైగా ప్రయాణికులు సజీవదహనం అయ్యారు. బస్సు బైక్ ఢీకొట్టడం వల్ల ఈ అగ్నిప్రమాదం సంభవించినట్లు సమాచారం. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ హెూం మంత్రి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన చాలా దురదృష్టకర సంఘటనని.. మృతుల్లో 17 మంది పెద్దలు, ఇద్దరు పిల్లలు ఉన్నారని ఆమె తెలిపారు. సమాచారం అందిన వెంటనే పోలీస్, ఫైర్ సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు.

- మిగతా 2లో..

## తరలిపోతుంది ఎర్రబంగారం

### అడ్డుకట్ట వేయలేక పోతున్నారు అధికారులు

- కొండలు పిండి చేస్తున్న పట్టించుకునే నాధుడే లేరు
- రాత్రి పగలు లేదు..లారీల మోతకు
- పోలీస్, రెవెన్యూ కార్యాలయాలకు కూతవేటు దూరమే
- అయినా వారి కళ్ళకు కనిపించని వైనం
- అటు లారీల మోత ఇటు అధిక స్పీడు
- అల్లాడిపోతున్నామని ఆవేదనలో ప్రజలు
- ఈ అక్రమాలను ఆపేదెవరంటున్న అక్కడి ప్రజలు
- జాజులవానిపాలెంలో అక్రమ గ్రావెల్ ఆగే దెన్నడూ..?

2 లో

ప్రజాభూమి ప్రతినిధి,అనకాపల్లి:

జిల్లాలోని పరవాడ మండల కేంద్రం దేశపాత్రునిపాలెం పరిధి జాజుల వాణిపాలెంకు ఆనుకొని వున్న నాలుగు స్థంబాల కొండ ప్రాంతంలో నిత్యం అక్రమ గ్రావెల్ దందా యధేచ్ఛగా జరుగుతుంది.






## ఉమ్మడి శిక్షణా శిబిరాలు, ఫ్రెండ్లీ మ్యాచ్ లపై దృష్టి సారించండి

- క్రికెట్ విక్టోరియా ఎగ్జిక్యూటివ్‌లతో మంత్రి నారా లోకేష్ భేటీ
- భారత్ లో క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు వెల్లడి

2 లో..

## వాయుగుండంగా మారనున్న అల్పపీడనం

ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి:

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం గడిచిన 3గంటల్లో పశ్చిమ- వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.

- మిగతా 2లో..






## డ్వామాలో అవినీతి ఆరోపణలు

- అధికార దుర్వినియోగం, అక్రమ నియామకాలు, ఉద్యోగులపై ఒత్తిడి
- చిట్టమూరు మండల టీడీపీ కార్యకర్త నాగముంతల వెంకటేష్ ఆరోపణలు

ప్రజాభూమి ప్రత్యేకప్రతినిధి(అమరనాథ్) - తిరుపతి

తిరుపతి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డ్వామా)లో అవినీతి ముసురుకుంది అన్న ఆరోపణలు మళ్లీ తెరపైకి వచ్చాయి. ప్రాజెక్ట్ డైరెక్టర్ (పిడి)పై కోట్ల రూపాయల అవినీతి, అధికార దుర్వినియోగం, అక్రమ నియామకాలు, ఉద్యోగులపై మానసిక ఒత్తిడి వంటి తీవ్రమైన ఆరోపణలతో జిల్లా పరిధిలో చిట్టమూరు మండలానికి చెందిన ఓ టీడీపీ కార్యకర్త నాగముంతల వెంకటేష్ ఆరోపణలు చేశారు.

వెంకటేష్ గత కొంతకాలం క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కూడా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. తిరుపతి పిడి గత 9 సంవత్సరాలుగా డ్వామాలో పలు కీలక స్థానాల్లో కొనసాగుతూ, చిత్తూరు జిల్లాలో వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి ఆదేశాల మేరకు పుంగనూరు, గంగాధర నెల్లూరు, గూడూరు

2 పేజీలో..



# సంపాదకీయం

## బంగారం ధరలను నిర్ణయించేదెవరు ?



బంగారం ధరలను ఎవరు నిర్ణయిస్తారు..ఇది అతి పెద్ద ప్రశ్న. సామాన్యుల నుంచి అసామాన్యుల వరకు ఉన్న భేతాళ ప్రశ్న. పెట్టుబడులు పెడుతూ పోతుంటే..అమ్మకాలు పెరిగితే ధరలు తగ్గాలి. కానీ తగ్గడం లేదు. ఇటీవల ఒక్కరోజులో 9వేలు తగ్గిందని తెగ ప్రచారం చేశారు. కానీ ఎంత పెరిగితే 9 వేలు తగ్గిందో చెబితే బాగుండేది. నిజానికి ఇప్పటికే సామాన్యులు వన్ గ్రామ్ గోల్డ్‌పై మోజు పెంచుకున్నారు. గిల్టు నగలకు ప్రాధన్యం పెరిగింది. బంగారంతో పోలిస్తే దీనిని అట్టే గుర్తించలేం. ప్రపంచ వ్యాప్తంగా బంగారం నిల్వలు, పెరుగుదలపై అన్నీ భేతాళ కథలే వినిపిస్తున్నాయి. నిజానికి బంగారం మీద మోజు తగ్గించుకుంటే జీవితాలు బగుపడతాయి. బంగారంపై పెట్టే పెట్టుబడులు ఇతరత్రా రంగాలపై పెడితే మంచిది. బంగారం ధరలు పెరగడం వల్ల మనిషి ప్రాణ్నాలకు విలువ లేకుండా పోతోంది. తులం బంగారం మెడలో వేసుకుని వెళ్లినా పుటుక్కున చంపేసి లాక్కెళ్లుతున్నారు. ఇటీవల వరుసగా జరిగిన ఘటనలు చూస్తుంటే బంగారం ధరలు పెరగడంతో దొంగలు ప్రాణాలు తీయడానికి కూడా వెనకాడడం లేదు. బంగారం, వెండి ఏది ఉన్నా ప్రాణాలమీదకు రావడం ఖాయం. బంగారం, వెండి ధరలు ఇలా అనూహ్యంగా పెరుగుతూ పోతుంటే సామాన్యలు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టక తప్పడం లేదు. బంగారానికి వన్ గ్రామ్ గోల్డ్ ఆర్నమెంట్లు వచ్చినట్లే ..వెండిలో జర్మన్ సిల్వర్ అందుబాటులోకి వచ్చింది. ఇది కూడా ఎవరు గుర్తించలేరు. అచ్చు వెండిలాగే ఉంటుంది. ఇప్పుడు పెళ్లిళ్లు పేరంటాల్లో జర్మన్ సిల్వర్ తళుక్కుమంటోంది. ఫోటో గ్రఫీ కోసం వన్ గ్రామ్ గోల్డ్ నగలు మెరిసి పోతున్నాయి. ప్రజలు తమవల్ల కానప్పుడు వ్యామోహం తగ్గించుకుంటా రనడానికి ఈ రెండు లోహాల వాడకాన్ని గుర్తించవచ్చు. అయితే భారతదేశంలో బంగారం ధరలు గతంలో ఎప్పడూ లేనంతగా మరొకసారి చరిత్ర సృష్టిస్తున్నాయి. ఆగస్టు నుండి బంగారం ధరలు ప్రతివారం మూడు నుండి నాలుగుసార్లు కొత్త రికార్డులు సృష్టిస్తూ, ఆకాశాన్నంటుతున్నాయి. వరుసగా ధరల పెరుగు దలతో బంగారం ధరలు ఆల్‌టైమ్ హైని తాకాయి. అంతర్జాతీయంగా పెరుగుతున్న జియోపాలిటికల్ ఉద్రిక్తతలు, అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం ప్రభావం, అలాగే అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ పెట్టుబడిదారుల నమ్మకంపై దెబ్బతీస్తున్నాయి. ఈ నేపథ్యంలో బంగారం, వెండి ధరల కదలికలపై అందరి చూపు పడింది. భారతదేశంలో బంగారం ధరల నిరంతర పెరుగుదల అంతర్జాతీయ మార్కెట్‌లోనూ గోల్డ్ రేట్ల పెరుగుదలతో సమాంతరంగా కొనసాగుతోంది. పెట్టుబడిదారులు భద్రతా ద్రవ్యంగా బంగారాన్ని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. దీపావళి వారంలో రికార్డు స్థాయిలను తాకిన తర్వాత, అక్టోబర్ 24న భారతదేశంలో బంగారం మరియు వెండి ధరలు కొంత తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లలో లాభాల బుకింగ్,డాలర్ బలపడటం వల్ల ధరల్లో స్వల్ప సవరణ కనిపించింది. బంగారం మరియు వెండి ధరలు పరిశీలిస్తే తాజాగా 24 క్యారెట్ బంగారం గ్రాముకు 12, 507, 22 క్యారెట్ బంగారం గ్రాముకు 11,464, 18 క్యారెట్ బంగారం గ్రాముకు 9,380 గా ఉంది. వెండి కిలో ధర 1.59 లక్షలుగా నమోదైంది. దీపావళి ర్యాలీ తర్వాత ఇది మార్కెట్ సాధారణ సవరణగా పరిగణించబడుతోంది. మొత్తంగా బంగారం ధరల పెరుగుదల ఇప్పుడు కొందరికి ఆనందంగానూ ఉంది. తరతరాలుగా ఇంట్లో మూలుగుతున్న బంగారం ఉన్న వాళ్లకు ఇదో ఆస్తిగా నిలుస్తోంది. తులం బంగారంపై బ్యాంకులు కూడా 70 నుంచి 80 వేల వరకు రుణాలను ఇస్తున్నాయి. సామాన్యులకు దూరమవుతున్న బంగారం సంపన్నులకు చేరువవుతోందని చెప్పలేం. ఇప్పుడు కనీవినీ ఎరుగని రీతిలో పసిడి ధరలు రికార్డుల్ని తిరగ రాస్తోంది. దేశీయ మార్కెట్లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు, పండగ, పెళ్లిళ్ల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తాంది. బుధవారం నాడు హైదరాబాద్లో రూ.1.30 లక్షలు దాటింది. మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3వేలు ఎగబాకింది. ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రస్తుత పరిస్థితుల్లో బంగారం మీద పెట్టే పెట్టుబడులకు మంచి భద్రత ఉందన్న మాట ఎవరూ కాదనలేరు. అలాగని బంగారం పెరుగుతుందో పెరగదో, ఒక వేళ తగ్గుతుందా, ఎలాంటి పరిస్థితుల్లో తగ్గుతుంది, ఎప్పుడు జాగ్రత్త పడాలి, ఎలా జాగ్రత్త పడాలన్న అంశాలపై పూర్తి అంచనా, విశ్లేషణలు అవసరం. ఎందుకంటే ఒక్కోసారి మనం కొన్న ధరలు అలాగే ఉంటాయని అనుకోవడానికి లేదు. ఏ క్షణమైనా ధమాల్ మని అనవచ్చు. అప్పుడే బంగారం లాంటి నిర్ణయాలు తీసుకోవ చ్చు. వీటిపై ఎవరూ ఏమీ చెప్పలేకపో తున్నారు. బంగారం ధర పెరుగుతుందనో, తగ్గుతుందనో ఊహించడమంటే అదొక లాటరీగానే భావించాలి. మార్కెట్ విశ్లేషకుల అంచనా కూడా ఇదే. కొందరైతే సోషల్ మీడి యాలో వస్తున్న కొన్ని విశ్లేషణలు గమనిస్తే కిలో బంగారం ఖరీదు బాగా తగ్గుతుందంటు న్నారు. కనుక అంతవరకు ఆగితేమంచిదని విశ్లేషిస్తున్నారు. ఒకవేళ తగ్గితే ఆడవారికి ఊరటే. మరో పక్కన ఆకాశం పైకెగురుతున్న ధర నేలచూపులు చూసే అవకాశమే ఉందని, అంతర్జాతీయ స్థాయిలో మార్పులు వస్తే తగ్గడం ఖాయమంటున్నారు. ప్రధానంగా దుబాయ్ వంటి అరబ్ దేశాలలో, భారతదేశం లో మహిళలు బంగారాన్ని ఆభరణాలుగా చేయించుకుని ధరించేందుకు మోజు పడతారు. అలా బంగారాన్ని దాచుకున్న వాళ్ళకి ఇప్పుడు అనూహ్యంగా ధనం వచ్చి చేరినట్లే. ఎందుకంటే కాస్త బంగారం ఉన్నా ప్రత్యామ్నాయ పెట్టుబడులకు ఉపయోగపడుతున్నాయి. వాటిపై బ్యాంకు రుణాలి స్తున్నాయి. మానవాలి అవసరాలు తీరుతున్నాయి. ఏదైనా వ్యాపారాల్లో పెట్టుబడి పెట్టాలన్నా వారిని బంగారమే నిలబడుతోంది. అమెరికా షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, యూఎస్ చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణామాలతో బంగారంలో పెట్టుబ డులకు మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమం లోనే గోల్డ్ వెండికి గిరాకీ విపరీతంగా ఉంటోందని విశ్లేషణలు వస్తున్నాయి. భౌతిక రాజకీయ ఆర్థిక అనిశ్చిత పరిస్థితుల కారణంతో ఈ ఏడాది ఇంతవరకు బంగారం ధర 67 శాతం పెరిగింది. మార్కెట్ అనిశ్చితులు ఇలాగే ఉంటే బంగారం మోజు తగ్గించుకోవడమే శ్రేయస్కరం. ఒకప్పుడు షేర్ మార్కెట్ మీద ఇలాంటి అంచనాలతో జనం పెట్టుబడిపెట్టేవారు. అలా పెట్టుబడి పెట్టి మోసపోయిన వారూ ఉన్నారు. కాబట్టి ఈ పెరుగుదలతో ఆనందపడరాదు. మోసపోరాదు.

## నిర్లక్ష్యం..నిర్లక్ష్యం..నిర్లక్ష్యం..

మొదటి పేజీ తరువాయి

గొంతులో ప్రాణం ఉండగానే సజీవంగా తగలబడి పోయి కనీసం వారి శరీరాలు కూడా గుర్తుపట్టలేని స్థితి కి చేరుకున్న దౌర్భాగ్య ఘటన చూస్తుంటే ఈ సమాజం నివ్వెర పోతుంది.ఆ హృదయవిదారకర ఘటన తలుచుకుంటేనే ఒళ్ళు గగుర్పాటు చెందుతుంది.ఇదంతా కూడ నిర్లక్ష్యం.. నిర్లక్ష్యం.. నిర్లక్ష్యం.

ఈ నిర్లక్ష్యం ఏ ఒక్కరిదో కాదు.ఈ ప్రజలను పాలిస్తున్నా మని చెప్పుకునే ప్రభుత్వం లో ఉన్న ప్రతి ఒక్కరిది. పాలించే ప్రభువు ఒక్కడు మంచి వాడు అయినంత మాత్రానా ప్రజలు సుభిక్షంగా ఉంటారన్నది ఈ భూమి మీద శుద్ధ అబద్ధం. ప్రభుత్వం లో ఉన్న ప్రతి వ్యక్తి తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వర్తించి నప్పుడే ప్రజల సుఖ సంతోషాలతో ఉంటారనేది జగమెరిగిన సత్యం. కానీ ఇక్కడ అలా జరగడం లేదే. దేశం నుంచి రాష్ట్రం.. రాష్ట్రం నుంచి గ్రామాల వరకు ప్రజల రక్త మాంసం తో కడుతున్న పన్నులు రూపంలో జీతాలు తీసుకుని ప్రజా సంక్షేమ ము కోసం పని చేయడానికి అధికార వ్యవస్థలు వెలగ బెడుతున్నారుగా. జరుగుతున్న ఘోరమైన దుర్ఘటనలలో ఏ ఒక్కరికీ మినహాయింపు ఉండదుగా.ప్రతి వ్యవస్థను గాడిలో పెట్టేందుకు గ్రామ స్తాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఎన్నో విభాగాలు గా పరిపాలన చేస్తున్నప్పుడు ఆ పరిపాలన లో ఉన్న లోపాలు స్పష్టంగా తెలిసి కూడా ఎందుకు ఆ లోపాలను సరి చేయలేక పోతున్నారన్నదే అసలు ప్రశ్న. అందుకు సమాధానం దొరకని పరిస్థితి. కారణం స్వతంత్ర భారతావని లో రాజ్యాంగం ఇచ్చిన అపార మైన స్వేచ్ఛ. ఆ స్వేచ్ఛను ఆసరాగా తీసుకుని దనార్జనే ధ్యేయంగా ఏ రాజకీయ పార్టీ అదికారంలో ఉంటే ఆ పార్టీ పేరు ఒక వైపు, మరో వైపు కుల జాడ్యం, మరో వైపు ఆర్థిక స్థిరత్వం ఇవేమీ కాదంటే లంచాలు ఎరగా వేసి లుచ్చాపనుల చేస్తూ లాలూచి పడితే చివరికి బ్రతికుండగానే చితికి చేరే పరిస్థితి దాపురిస్తుంది. మనిషి బ్రతికుండగా కట్టడి చేయలేని అసమర్థ ప్రభుత్వము,ఆ ప్రభుత్వం లో ఉన్న పెద్ద పెద్ద నేతలు,ఆ నేతల మోకాళ్ళ దగ్గర తమ ఉద్యోగ ధర్మాన్ని మోకరిల్లచేసి ముష్టి కోసం అర్రులు చాచే అవినీతి అధికారుల అలసత్వం ప్రదర్శిస్తున్న కాలం ప్రజలు బ్రతికుండగానే దహించి పోతారన్నాది సత్యం. ఇది ఎవరు కాదన్న ఆవునన్న అది జీవిత పరమార్థం.జీతాల పెంపు,అలవెన్స్ కోసం అనేక ఉద్యమాలు చేస్తూ ఉప నిసత్తులు చేసే ఉత్తమొత్తములు తమ ఉన్నతమైన ఉద్యోగ ధర్మాన్ని విస్మరించడం వల్లనే ఇలా ప్రజలు విగత జీవులు గా మిగిలి పోవాల్సి వస్తోంది .

ఇలా ఎందుకు అనాల్సి వస్తోంది అంటే అందుకు సవా లక్ష కారణాలు లేక పోలేదు. ప్రవేటు బస్ చూడడానికి అందంగా చక్కగా అలంకరించుకుని ఉంటుంది. ఆ అలంకరణ వెనుక ఉన్న అనేక మతలబులు అమాయక ప్రయాణికులకు తెలియదు కాబోలు. అవినీతి అధికారుల అలసత్వం కారణంగా మేడి పండు చూడ మేలిమైనుండు పొట్ట విప్పి చూడ పురుగులుండు అన్న చందంగా అనుమతులు కానీ ఆ బస్ సామర్థ్యం అంతా లోపభూయిష్టంగా ఉంటుందనేది అక్షర సత్యం. అసలు ఒక బస్ కెపాసిటీ ఎంత ,ప్రయాణ సమయం ఎంత వేగపరిమితి ఎంత డ్రైవర్లు ఎందరు అన్నది అంతా మాయే.పైగా లగేజి బస్ పైన కింద కాళీ లేకుండా నింపడం ఇలా ఒకటి కాదు అనేకం లోపాలు ఉంటాయి.ఇవన్ని ప్రయాణిస్తున్న ప్రయాణికుడి కి తెలియవు. తెలుసుకోవడానికి వీలు ఉండదు. సగటు ప్రయాణికులు టికెట్ తీసుకున్నామా సౌకర్యాలు ఉన్నాయా చూసుకుని కొంత ఇబ్బంది ఉన్నా తప్పని పరిస్థితుల్లో ప్రయాణాన్ని సాగిస్తారు. కానీ లోపభూయిష్టంగా ప్రయాణికుల జీవితాల తో చెలగాటం ఆడకుండా చూడాల్సిన రవాణా శాఖ ఎక్కడ ఉంది అంటే రూపాయిలు లెక్క పెట్టుకోవడం లో క్షణం తీరిక లేకుండా ఉందనే విమర్శల పాలవుతోంది.

ఇందులో కొంత వాస్తవం లేక పోలేదు.ఇలా ఒక వ్యవస్థ నిర్లక్ష్యం కారణంగా నిద్రమత్తులో ఉన్న నిండు ప్రాణాలు నిలువున కాలి బూడిద అవుతున్నాయి. ఈ పాపం కేవలము రవాణా శాఖ అధికారులే అన్న బహిరంగ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు ప్రజల ప్రాణాలు పోయాక ప్రగాఢ సానుభూతి ప్రకటించే ప్రభుత్వ పెద్దలు,ప్రకటించే ఎక్స్‌గ్రేసియా తో పాటు ప్రజల ప్రాణాలు పోవడానికి కారకులైన వారికి కంటి మీద కునుకు లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని పలువురు బాదాతప్త హృదయం తో తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

## అగ్నికి ఆహుతైన ట్రావెల్ బస్సు...

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో బస్సులో ఒక్కసారిగా మంటలు రావడంతో ఏమి జరిగిందోనని దిగ్గున మేలుకోవడంతో అప్పటికే మంటలు బస్సులో వ్యాపించాయి. బస్సులో ప్రయాణిస్తున్న వారిలో క్రింది సీట్లలో నిద్రిస్తున్న వారు బస్సు అద్దాలను పగలగొట్టి బయటకు వచ్చారు. పైన ఉన్న సీట్లలో నిద్రిస్తున్న ప్రయాణికులు బయటకు రాలేక అగ్నిలో సజీవ దహనమయ్యారు. ఈ ఘటనలో బస్సు నడుపుతున్న డ్రైవర్లు పరార్ అయినట్లు సమాచారం. అందరూ తేరుకునే సమయానికి దాదాపు 19 మంది సజీవ దహనమయ్యారు. ఈ ఘటనలో నెల్లూరు జిల్లా వింజమూరుకు చెందిన ఒకే కుటుంబ సభ్యులు నలుగురు సజీవ దహనం కావడం విషాదఛాయలు అలముకున్నాయి. ఘటనా స్థలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకునే లోపే బస్సు పూర్తిగా కాలిపోయింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో గాయపడిన వారిని కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. బస్సులో అగ్ని ప్రమాదం చోటుచేసుకున్నపుటి సమయానికి దాదాపు 41 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. అగ్నికి ఆహుతైన బస్సులో సజీవ దహనమైన ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు



నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**తరచుగా ప్రైవేటు బస్సుల్లో జరుగుతున్న ప్రమాదాలపై కొరవడిన పర్యవేక్షణ.**

ఇటీవల కాలంలో రాష్ట్రంలో ప్రైవేట్ ట్రావెల్ బస్సుల్లో జరుగుతున్న అగ్ని ప్రమాదాలపై అధికారుల పర్యవేక్షణ కొరవడిందనే విమర్శలు ఉన్నాయి. రవాణా శాఖ అధికారులు మామూళ్లకు అలవాటు పడి ప్రైవేట్ బస్సులను తనిఖీలు చేయడం మరిచిపోయారనే విమర్శలు ఉన్నాయి. రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యానికి సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న సంఘటన అధికంగా ఉంది. ప్రైవేట్ ట్రావెల్ బస్సుల్లో ఇన్సూరెన్స్, ఫిట్నెస్ తదితర పత్రాలను తర్జుమా చేయించి ట్రావెల్ బస్సులను యాజమాన్యాలు తిప్పుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఒకే నంబర్ తో పదుల సంఖ్యల్లో బస్సులను యాజమాన్యాలు నడుపుతున్నా రవాణా శాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేట్ ట్రావెల్ బస్సుల్లో ప్రయాణికులకు భద్రత కరువైందని వాదన వినిపిస్తుంది. అర్హత లేని డ్రైవర్లు బస్సులు నడపడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వాదనా వినిపిస్తుంది. రాత్రి వేళల్లో డ్రైవర్లు ఇష్టారాజ్యంగా బస్సులు నడుపుతుండడం ప్రమాదానికి ప్రథమ కారణమనే చర్చ నడుస్తుంది. ఈ కోణంలోనే కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదం కూడా జరిగి ఉంటుందనే చర్చ నడుస్తుంది. అతివేగంతో అర్హత లేని డ్రైవర్లు బస్సులు నడపడం అవి కాస్త ప్రమాదానికి గురికావడం ఈలోపు బస్సుల్లో మంటలు చెలరేగడం ప్రజలు ప్రాణాలు కోల్పోవడం క్షణాల్లో జరిగిపోతుండే విధానంతో ప్రజలు ఒకింత ఆందోళనకు గురవుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ ప్రైవేట్ ట్రావెల్ బస్సులను అధికారులు పూర్తిగా పరిశీలించకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయనే వాదన వినిపిస్తుంది. ఇకనైనా ప్రభుత్వ పెద్దలు స్పందించి ప్రైవేట్ ట్రావెల్ బస్సులను అందంగా పరిశీలించి కండిషన్లో ఉన్న బస్సులకు అనుమతించి ప్రయాణికులు ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉమ్మడి శిక్షణా శిబిరాలు, ఫ్రెండ్లీ మ్యాచ్‌లపై దృష్టి సారించండి

**ఆస్ట్రేలియా (మెల్బోర్న్):** ఏపీలో ప్రతిభగల క్రికెట్ క్రీడాకారులను గుర్తించడానికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ఆధ్వర్యాన ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్)ను నిర్వహిస్తోందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్ లో క్రికెట్ విక్టోరియా ఎగ్జిక్యూటివ్ లతో మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఏపీ క్రీడాకారులను ఐపీఎల్ స్థాయికి తీసుకెళ్లడమే ఏపీఎల్ ముఖ్యోద్దేశం. IPL 2025 మెగా వేలంలో ఆంధ్రప్రదేశ్ (APL) నుండి షేక్ రషీద్, త్రిపూర్ణ విజయ్, నితీష్ రెడ్డి, సత్యనారాయణ రాజు, పైలా అవినాష్ ఎంపికయ్యారు. వీరితో పాటు గతంలో APLలో ఆడిన ఇతర ఆటగాళ్లను కూడా వివిధ IPL జట్లు తమ జట్టులో చేర్చుకున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్/విక్టోరియాలలో క్రికెట్ క్రీడాకారుల నైపుణ్యాన్ని పెంచేందుకు ఉమ్మడి శిక్షణా శిబిరాలు, స్నేహపూర్వక మ్యాచ్ లు నిర్వహించే అంశాన్ని పరిశీలించాల్సిందిగా విజ్ఞప్తిచేశారు.



క్రికెట్ సౌకర్యాలు, ఈవెంట్ల నిర్వహణలో పర్యావరణ అనుకూల పద్ధతులను ప్రోత్సహించాలి. మహిళా క్రికెట్ క్రీడాకారులకు అవకాశాలను విస్తరించే కార్యక్రమాలపై దృష్టిసారించాలని కోరారు. లైవ్ స్ట్రీమింగ్, సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా అభిమానుల అనుభవాన్ని మెరుగుపర్చేందుకు చొరవచూపాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు. క్రికెట్ విక్టోరియా ప్రతినిధులు మాట్లాడుతూ... భారతదేశంలో జారీ చేయబోయే క్రికెట్ విద్య డిప్లొమాలు, డిగ్రీలపై మేం ఆసక్తిగా ఉన్నాం. భారత్ లో క్రికెట్ అకాడమీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. మహిళల క్రికెట్ అభివృద్ధికి మా వంతు సహకారం అందిస్తాం. విక్టోరియా రాష్ట్రంలో వివిధ స్థాయిల్లో క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించడం, క్రీడాసౌకర్యాలను అభివృద్ధి చేయడం మా లక్ష్యం. విక్టోరియా పురుషుల జట్టు (విక్టోరియా బుష్‌రేంజర్స్), విక్టోరియన్ మహిళల జట్టు (విక్టోరియా స్పిరిట్)తో సహా విక్టోరియా ప్రొఫెషనల్ క్రికెట్ జట్లను క్రికెట్ విక్టోరియా పర్యవేక్షిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఔత్సాహిక క్రికెటర్ల ప్రోత్సానికి జూనియర్ క్రికెట్, స్కూల్ ఈవెంట్స్, కమ్యూనిటీ క్లబ్ లకు మద్దతు ఇస్తున్నాం. అంతర్జాతీయంగా పేరొందిన మెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్ సహా రాష్ట్రవ్యాప్తంగా క్రికెట్ సౌకర్యాలను అభివృద్ధి చేస్తున్నాం. విక్టోరియా బుష్‌రేంజర్స్ షెఫీల్డ్ షీల్డ్ (ఫస్ట్-క్లాస్ క్రికెట్), మార్ష్ వన్-డే కప్ (దేశీయ వన్డే పోటీ)లో పోటీపడుతుడగా, విక్టోరియా స్పిరిట్ మహిళల జట్టు జాతీయ క్రికెట్ లీగ్ (WNCL), మహిళల బిగ్ బాష్ లీగ్ (WBBL) లలో తలపడుతున్నట్లు చెప్పారు.

## ఘోర ప్రమాదం తీవ్రంగా కలచివేసింది

**ఈ ఘోర ప్రమాదం నన్ను తీవ్రంగా కలచివేసింది. మరణించినవారి కుటుంబా లకు నా ప్రగాఢ సంతాపం. మృతుల కు టుం బాలను ప్రభుత్వం ఉదారంగా ఆదు కోవాలి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాలి" అని జగన్ ట్వీట్ చేశారు.**

## కర్నూలు జిల్లా బస్సు ప్రమాదంపై చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్యాన్ని అందించాలని ఆదేశించారు. హోంమంత్రి, రవాణా శాఖా మంత్రి, సీఎస్, డీజీపీ, స్థానిక డీఐజీ, జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఫోన్లో మాట్లాడి ప్రస్తుత పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాలను త్వరితగతిన గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించాలని, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని సూచించారు. గాయపడ్డవారికి పూర్తి స్థాయిలో వైద్యం అందేలా అధికారులు, మంత్రులు దగ్గరుండి పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఘటనపై పూర్తి విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

## కర్నూలు బస్సు ప్రమాదం..

మంటలు చెలరేగగానే అప్రమత్తమై 27 మంది ప్రయాణికులు ప్రాణాలు కాపాడుకోగలిగారని, ప్రస్తుతం 9 మంది చికిత్స పొందుతున్నారని మంత్రి తెలిపారు. మృతుల్లో తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ప్రయాణికులు ఉన్నట్లు చెప్పారు. ప్రమాదం ఎలా జరిగిందో తేల్చేందుకు అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని, నాలుగు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని హోం మంత్రి అనిత తెలిపారు. ఈ ప్రమాదంపై విచారణ కమిటీని కూడా ఏర్పాటు చేస్తామని ఆమె ప్రకటించారు. ఇకపోతే, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మృతులకు రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షలు నష్టపరిహారం అందిస్తామని ఆమె ప్రకటించారు. మరోవైపు, మృతదేహాలను గుర్తించేందుకు అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రమాదంలో 19 మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తైంది. మృతదేహాలు పూర్తిగా గుర్తుపట్టలేని విధంగా ఉండటంతో, మృతుల బంధువుల నుంచి డీఎన్ఏ శాంపిల్స్‌ను ఫోరెన్సిక్ బృందం సేకరించింది. డీఎన్ఏ పరీక్షల ద్వారా మృతులను గుర్తించి, వీలైనంత త్వరగా వారి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అప్పగించేలా చర్యలు తీసుకుంటున్నామని హోం మంత్రి తెలిపారు.

## వాయుగుండంగా మారనున్న అల్పపీడనం

రేపటికి ఆగ్నేయ, దాని ప్రక్కనే ఉన్న మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా, ఆదివారం నాటికి తీవ్రవాయుగుండంగా రూపంతరం చెందుతుందని పేర్కొన్నారు. ఇది సోమవారం ఉదయానికి నైరుతి, దానికి ప్రక్కనే ఉన్న పశ్చిమ-మధ్య బంగాళా ఖాతంలో తుపానుగా బలపడే అవకాశం ఉందని వెల్లడించారు. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ళరాదని హెచ్చరించారు.దీని ప్రభావంతో రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఇవాళ-రేపు భారీ వర్షాలు, ఆదివారం భారీ నుంచి అతిభారీవర్షాలు, సోమవారం అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతప్రజలు అలెర్ట్ గా ఉండాలన్నారు. తుపాను సమయంలో అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దని, ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని ప్రఖర్ జైన్ విజ్ఞప్తి చేసారు.



## తరలిపోతుంది ఎర్రబంగారం



ఈ గ్రావెల్ మాఫియాకు మొత్తం జాజులవాణిపాలెం అక్రమ గ్రావెల్ ముఠాలను కలుపుకొని పూర్తి స్థాయిలో గడచిన 30 రోజుల్లో కొండనే మాయం చేసినట్టు అక్కడ పరిస్థితి చూస్తే అర్థమవుతుంది. కొండనుసైతం కనీ వినీ ఎరగని రీతిలో త్రవ్వకాలు జరుపుతున్నారు. కొండకు అటు వైపు ఈదులపాకబోనంగి సర్కిల్ ఇటువైపు దేశపాత్రునిపాలెం రైల్వే రోడ్ పరిధి జగనన్న లేఔట్ కు ఆనుకొని గ్రావెల్ దందాకు మార్గం కోసం రహదారి ఏర్పాటు చేసి కొండ పై హై టెన్షన్ వైర్లు కింద తవ్వకాలు జరిపారు. పరవాడ పోలీస్ స్టేషన్ , తహసీల్దార్ కార్యాలయకు అత్యంత సమీపంలో ఈ అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు జరుగుతూ ఉండడం ఇక్కడ విశేషం.ఆయా గ్రావెల్ మాఫియా వారు సాయంత్రం అయితే చాలు దర్జాగ అక్రమ గ్రావెల్ త్రావ్వకాలు జరుపుతున్నారు. ఈ గ్రావెల్ మాఫియా ఆయా అక్రమ మట్టిని పలు కంపెనీలకు, ప్రైవేట్ లేఔట్లకు మరియు మిగతా స్వంత ప్రయోజనాలకు తరలించి సొమ్ము చేసుకుంటూన్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వంకు సుమారు కోట్ల రూపాయుల నష్టం వాటిల్లిందని ప్రాధమిక అంచనగా అక్కడి వారి ద్వారా తెలుస్తుంది.రాత్రిపూట పెద్ద పెద్ద శబ్దాలు వస్తున్నాయని భయాందోళనతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నామని,అక్రమ గ్రావెల్ రవాణాలో పలు వాహనాలు అత్యంత వేగంగ ప్రయాణిస్తూ ఉండడం తో స్థానికులు భయందోళనలో ఉన్నామని వాపోతున్నారు. రాత్రి 12 గంటల సమయంలో జెసిబిలతో తవ్వకాలు చేపడుతున్నారని తెలుస్తుంది. ఈ అక్రమ మైనింగ్ పై ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని లేనియడల జిల్లా కలెక్టర్ కు పూర్తి ఆధారాలతో తెలియజేసి తగు చర్యలు వుండేల కృషి చేస్తామని స్థానిక పెద్దలు మరియు పలు స్వచ్ఛంద సంస్థలు మీడియా ముఖం గా తెలియజేస్తున్నారు.

## డ్వామాలో అవినీతి ఆరోపణలు

మొదటి పేజీ తరువాయి

మండలాల్లో విస్తృత అవినీతి కార్యక్రమాలకు పాల్పడినట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తూ, తప్పుడు పనులు చూపించి భారీ మొత్తంలో బిల్లులు చెల్లింపులు జరిగినట్లు ఆరోపించారు. 2019-21 మధ్య పుంగనూరు నియోజకవర్గంలో జగనన్న కాలనీ చదును చేసే పనుల పేరుతో రూ.60 కోట్ల బిల్లులను పనులు చేయకుండానే చెల్లించబడ్డాయని ఆయన ఆరోపించారు. డ్వామా ఆధ్వర్యంలో నడుస్తున్న వాటర్‌షెడ్ ప్రాజెక్టుల్లో కూడా కోట్ల రూపాయల అవకతవకలు చోటుచేసుకున్నట్లు సోషల్ ఆడిట్ రిపోర్టులు స్పష్టంగా వెల్లడించాయని ఆయన తెలిపారు. గూడూరు మండలంలో ఏపిఓలుగా నియమితులైన కొందరికి ఒకే మండలంలో రెట్టింపు వేతనాలు చెల్లించడం, విధులు నిర్వర్తించకుండానే కొంతమంది అధికారులకు నెలవారీ జీతాలు అందించడం వంటి అవకతవకలను వెంకటేష్ వివరించారు. (ఎంజీఎన్ఆర్ఇజిఎస్) పథకం కింద తిరుపతి రూరల్ మండలంలోని పాతకాలువ గ్రామపంచాయతీలో ఏ పనులు జరగకుండానే రూ.70 లక్షల బిల్లులు చెల్లించారని, ఇది తీవ్రమైన అవినీతి ఉదాహరణ అని పేర్కొన్నారు. తిరుపతి డ్వామాలో కార్యాలయంలో అధిక ఒత్తిడితో పలువురు ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని, మరికొందరు తీవ్రమైన మానసిక సమస్యలతో బాధపడుతున్నారని ఆరోపించారు. డ్వామా పిడి కార్యాలయ అటెండర్లను తన వ్యక్తిగత పనుల కోసం వినియోగించడం, అధికార స్థానాన్ని దుర్వినియోగం చేయడమేనని అన్నారు. ఇలాంటి వ్యవహారాలు ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆయన విమర్శించారు. ప్రభుత్వ నిధులు నిరుపేదల అభివృద్ధికి కాకుండా కొందరి వ్యక్తిగత లాభాల కోసం దారితప్పుతున్నాయని, దీనిపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు ప్రతులను ఉప ముఖ్యమంత్రి కొనెదల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, తిరుపతి జిల్లా ఎమ్మెల్యేలు, పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిపారు. ఈ ఆరోపణలతో తిరుపతి జిల్లాలోని పరిపాలనా వర్గాల్లో కలకలం రేగింది. డ్వామాలో జరుగుతున్న అవకతవకలపై ఇప్పటికే పలువురు ఉద్యోగులు, కాంట్రాక్టర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ప్రజా నిధుల దుర్వినియోగంపై సాధారణ ప్రజలు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేదల పునరావాసం, గ్రామీణాభివృద్ధి పేరుతో నడుస్తున్న డ్వామా ప్రాజెక్టుల్లో ఇలాంటి అక్రమాలు వెలుగుచూసిన నేపథ్యంలో, ఈ ఆరోపణలు ప్రభుత్వం దృష్టిలో ప్రాధాన్యత పొందే అవకాశం ఉన్నదని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ప్రస్తుతానికి ఈ అంశంపై అధికారిక స్పందన వెలువడలేదు. అయితే, రాష్ట్ర స్థాయి విచారణ కమిటీ ఏర్పాటుకు అవకాశముందని అధికార వర్గాలు సూచిస్తున్నాయి. డ్వామాలో నిజంగా అవినీతి జరిగిందా? లేక రాజకీయ దురుద్దేశ్యంతో ఆరోపణలు చేసారా? అన్న ప్రశ్నకు సమాధానం రాబోయే రోజుల్లో బయటపడనుంది.

# సమష్టి కృషితో 22 సూచికల్లో శత శాతం ప్రగతి

- మిగిలిన 18 సూచికల్లోనూ మెరుగైన అభివృద్ధి
- విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు
- పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణతతో పాటు కెరీర్ గైడెన్స్‌పైనా దృష్టి
- సబ్జెక్టు నైపుణ్యాలతో పాటు లైఫ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ పైనా దృష్టి
- వైద్య సేవల్లోనూ అత్యంత నాణ్యతకు ప్రాధాన్యం
- ఇబ్రహీంపట్నం బ్లాకులో పర్యటించిన కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్‌బాబు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అత్యంత పారదర్శకంగా, జవాబు దారీతనంతో అమలుచేస్తూ సమష్టి కృషితో ఆకాంక్షిత బ్లాకుల్లో సమగ్రాభివృద్ధికి కృషిచేయడం జరుగుతోందని.. ఆకాంక్షిత బ్లాకు అయిన ఇబ్రహీంపట్నం బ్లాకులో మొత్తం 40 సూచికలకుగాను 22 సూచికల్లో 100 శాతం లక్ష్యాలను చేరుకున్నట్లు కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్‌బాబు తెలిపారు.నేషనల్ వాటర్ మిషన్ (NWM) డైరెక్టర్, కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్లఅశోక్‌బాబు ఆకాంక్షిత మండలమైన పెనుగంచిప్రోలులో గురువారం పర్యటించగా శుక్రవారం మరో ఆకాంక్షిత మండలమైన ఇబ్రహీంపట్నంలో పర్యటించారు. తొలుత కాచవరం గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను కలెక్టర్ డా. జి.లక్ష్మీశతో కలిసి సందర్శించి ప్రజలకు అందుతున్న వైద్యసేవలను పరిశీలించారు. రోగులతో మాట్లాడి ఈ కేంద్రం ద్వారా అందించే నాణ్యమైన వైద్య సేవలపై అభిప్రాయాలు తీసుకున్నారు. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు, మునగ ఉత్పత్తులపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకునేలా చూడాలని వైద్యాధికారులకు సూచించారు. జిల్లాలో హరిత విస్తీర్ణాన్ని 33 శాతానికి చేర్చేందుకు గ్రామాలవారీగా తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. అనంతరం కేతనకొండలో సాక్షం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కేంద్రం పరిధిలో 425 కుటుంబాలు ఉండగా, కేంద్రంలోని 15 మంది చిన్నారులకు అందుతున్న పూర్వ ప్రాథమిక విద్యా ప్రణాళికను పరిశీలించారు. చిన్నారుల గ్రోత్ పెరామీటర్స్ రికార్డులను పరిశీలించారు.



వయసుకు తగ్గ ఎత్తు, బరువు ఉన్నారో లేదో స్వయంగా పరిశీలించారు. గర్భిణీతో మాట్లాడి అంగన్వాడీ కేంద్రం ద్వారా అందుతున్న పోషకాహారం, కౌన్సెలింగ్, ఇతర మద్దతుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాంగణంలోని పోషణ వాటికను పరిశీలించి.. అందులో సాగుచేస్తున్న ఆకుకూ రలను పరిశీలించారు.

**లక్ష్యాలకు అనుగు ణంగా మార్గ నిర్దేశనం చేయండి:ప్రభారీ అధికారి అశోక్‌బాబు..**

మూలపాడు జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించి కెరీర్ పరంగా వారి ఆకాంక్షలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో గత పదోతరగతి పరీక్షల్లో 87 శాతం ఉత్తీర్ణత నమోదైందని ఉపాధ్యాయులు వివరించగా ఇకపై 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషిచే యాలని అశోక్ బాబు సూచించారు. విద్యార్థులు ఏ సబ్జెక్టులో వెనుకబడు తున్నారో గుర్తించి.. ఆయా సబ్జెక్టుల్లో ప్రగతి సాధించేందుకు ప్రత్యేకంగా దృష్టిసారించాలని ఉపాధ్యాయులకు సూచిం చారు. చిన్నారుల ఆకాంక్షలకు అనుగుణంగా కెరీర్ ఆప్షన్లపై మార్గనిర్దేశనం చేయాలని.. ఇందుకు ఆధునిక సాంకేతికతను కూడా ఉపయోగించుకోవాలన్నారు. విద్యా ర్థుల్లో సబ్జెక్టు నైపుణ్యాలతో పాటు లైఫ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేందుకు కృషిచేయాలన్నారు. అనంతరం పాఠశాలలోని మధ్యాహ్న భోజన శాలను పరిశీలించారు. అనంతరం కొండపల్లి బొమ్మల కళాకారులతో మాట్లాడారు. బొమ్మల తయారీ విధానాన్ని పరిశీలించారు. ఒక జిల్లా _ ఒక ఉత్పత్తి కార్యక్రమం ద్వారా హస్తకళాకారులకు మేలు జరుగుతోందన్నారు.క్షేత్రస్థాయి పర్యటన అనంతరం అశోక్‌బాబు ఇబ్రహీం పట్నం ఎంపీడీవో కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ 2023 నుంచి ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) అమలవుతోందని.. ఇందుకు దేశ వ్యాప్తంగా 500 బ్లాక్‌లను కేంద్రం ప్రకటించగా.. ఇందులో ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు బ్లాక్‌లు/మండలాలు ఉన్నాయన్నారు. ఈ మండలాల్లో ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు అఖిల భారత సర్వీసుల సీనియర్ అధికారులకు ప్రభారీ అధికారులుగా బాధ్యతలు అప్పగించడం జరిగిందని.. జిల్లాలోని రెండు బ్లాకులను పరిశీలించేందుకు తాను ఇప్పుడు జిల్లాలో పర్యటిస్తున్నట్లు వివరించారు. వైద్య ఆరోగ్యం, విద్య, వ్యవసాయ-వ్యవసాయ అనుబంధ సేవలు, మౌలిక వసతులు, సామాజిక అభివృద్ధి ఇలా అయిదు ఇతివృత్తాలకు సంబంధించి మొత్తం 40 సూచికలు ఉన్నాయని.. ఈ సూచికల్లో ప్రగతిని ఎప్పటికప్పుడు మదిస్తూ.. మెరుగైన ప్రణాళికలను అమలుచేస్తూ ముందు కెళ్లడం జరుగుతోందన్నారు. మొదటి దశ సంపూర్ణతా అభియాన్‌ను విజయవంతంగా ఇబ్రహీం పట్నం, పెనుగంచిప్రోలులో అమలు చేయడం జరిగిందని.. ఇందులో ప్రగతికి ఫ్రంట్ లైన్ సిబ్బందికి నీతి ఆయోగ్ బంగారు పతకాలు కూడా లభించాయన్నారు. త్వరలో సంపూర్ణతా అభియాన్ 2.0 కూడా ప్రారంభమవుతుందని బ్లాకు కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్ వివరించారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీఈవో యూవీ సుబ్బారావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఐసీడీఎస్ పీడీ రుక్సానా సుల్తానా బేగం, ఏబీపీ కోఆర్డినేటర్లు పి.శ్రీనివాస్, జి.మోహన్ సందీప్, ఎంపీడీవో డి.శకుంతల, తహశీల్దార్ వై.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ట్రీట్ మెంట్ ప్లాంట్ ను పరిశీలిస్తున్న దృశ్యం

# పట్టణ ప్రజలందరికీ శుద్ధ జలాలు అందిస్తాం

## -మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్ హిందూపురం పట్టణ వాసులందరికీ శుద్ధ జలాన్ని అందించడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. శుక్రవారం కొట్నూరు సమీపంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంటును మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రీట్ మెంట్ ప్లాంట్ లో అపరిశుభ్రం నెలకొనడంతో కార్మి కులచే శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సిబ్బందికి ఎప్పటికప్పుడు ట్రీట్ మెంట్ ప్లాంట్ ను కార్మికులతో శుభ్రం చేయించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పట్టణంలో దాదాపు 70 శాతం ప్రజలకు ఈ ప్లాంట్ నుంచి నీటి సరఫరా జరుగుతోందన్నారు. త్వరలో అన్ని ప్రాంతాలకు పైప్ లైన్ ఏర్పాటు చేసి శుద్ధ జలాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జనార్ధన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైకాపా నాయకులకు పోలీసుల నోటీసులు



వైకాపా నాయకులకు నోటీసులు జారీ చేస్తున్న పోలీసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్ హిందూపురం పట్టణంలో గత ఐదు నెలల క్రితం జరిగిన స్తూపం తొలగింపు నిరసనలో పాల్గొన్న వైకాపా నాయకులకు పోలీసులు శుక్రవారం నోటీసులు జారీ చేశారు. పట్టణంలోని రహమత్ పురం సర్కిల్ లో ఉన్న వైయస్సార్సీపి స్తూపాన్ని తొలగించడం పై అప్పట్లో ఆ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. అయితే అప్పట్లో పోలీసులు నాయకులపై అనుమతులు లేకుండా నిరసన చేపడుతున్నారని కేసులను నమోదు చేశారు. ఈ మేరకు శుక్రవారం టూటౌన్ పోలీసులు వైకాపా కార్యాలయాన్ని చేరుకొని 35 బిఎన్ఎస్ కింద నోటీసులు జారీ చేశారు. కార్యాలయంలో అందుబాటులో ఉన్న వైకాపా నాయకులకు నోటీసులను జారీ చేశారు.

# 'ఎక్సైజ్ సురక్ష' యాప్ పై వినియోగదారులకు అవగాహన

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి: కూటమి ప్రభుత్వం ప్రారంభించిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ పట్ల శుక్రవారం గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మద్యం వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు ఆయన పట్టణంలోని ఓ మద్యం షాపు వద్ద ఎక్సైజ్ పోలీసు అధికారులతో కలసి మద్యందారులకు అవగాహన కల్పిం చారు. మద్యం విధానంలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా కూటమి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతోందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం హయాంలో లిక్కర్ మాఫియా నడిపి రూ.1500 కోట్లు దక్కించుకున్న విషయాన్ని ప్రజల దృష్టి మళ్లించడానికి జగన్మోహన్ రెడ్డి కుట్రలకు తెర లేపారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వ ప్రతిష్ట ను దెబ్బతీయాలని ఉద్దేశంతోనే కుట్రపూరితంగా కల్తీ మద్యం ఫార్ములా ను తాడేపల్లి ప్యాలెస్ లో తయారు చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మద్యం తయారీ కంపెనీలన్నింటినీ జగన్ గుప్పిట్లో పెట్టుకుని జే బ్రాండ్ ను



మాత్రమే తయారు చేశారని విమర్శించారు. దీని ద్వారా రాష్ట్రంలో 30 వేలమంది ప్రాణాలు కోల్పోయారన్నారు. 30 లక్షల మంది అనారోగ్యం పాలయ్యారున్నారు. గత ఐదేళ్లుగా సరఫరా చేసిన జే బ్రాండ్లలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు చెన్నై, బెంగళూరు ల్యాబులు వెల్లడించాయన్నారు. మద్యం కుంభకోణంలో డి కార్డు లాజిస్టిక్స్ ఖాతా నుంచి వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి కుటుంబీకుల ఖాతాకు ఐదు కోట్లు జమైనట్లు సిట్ తేల్చిందన్నారు. ఎక్కడో ఒకరు ఏదో కారణంతో చనిపోతే వారిని కూడా మద్యానికి ముడిపెట్టి వైసిపి సైకో బాచ్ పైశాచిక ఆనందం పొందుతోందన్నారు. యాచకులు చనిపోయిన కూడా మద్యమే కారణమని చెబుతున్నారన్నారు. ఏలూరు సంఘటన సంబంధించిన మద్యాన్ని(రాయల్ లేనర్స్ విస్కీ) ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ ల్యాబ్ కు పంపగా కల్తీ మద్యం కాదని నిర్ధారణ అయినట్లు ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనివి ధంగా ఈ ఎన్ఏని 15 రకాల పరీ క్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎట్టి పరిస్థి తులను ఏ స్థాయిలో కూడా మద్యం కల్తీ అయ్యేందుకు ఆస్కారం లేకుండా డిస్టల రీలు, డిపోలు, మద్యం షాపులు, బార్లలో కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి శాంపిళ్లు సేకరిస్తూ పరీక్షలు జరుపుతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు గుంతకల్లు టిడిపి ఇంచార్జి గుమ్మనూరు నారాయణస్వామి, గుంతకల్లు సింగిల్ విండో అధ్యక్షుడు తలారి మస్తానప్ప, టిడిపి మాజీ కన్వీనర్ బండారు ఆనంద్, ఎక్సైజ్ సీఐ శివసాగర్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ తెలుగు తమ్ముళ్లు


-ఫ్లెక్సీలు చించివేత

-త్వరలోనే జగన్మోహన్ రెడ్డి మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం ఖాయం



జగన్ వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి శ్రేణులు

**ప్రజాభూమి, హిందూపురం టౌన్** హిందూపురం శాసనసభ్యులు, సినీ నటులు నం దమూరి బాలకృష్ణ ఉద్దే శించి మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. శుక్రవారం బాలకృష్ణను ఉద్దేశించి జగన్మోహన్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ చించి వేశారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పై మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు చేశారని టిడిపినాయకులు కోపోద్రిక్తులై వైయస్ జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి ప్రయత్నించారు. అంతలోనే పోలీసులు అప్రమత్తమై టిడిపి నాయకుల చేతిలోఉన్న వైయస్ జగన్ ఫ్లెక్సీలను లాక్కోవడానికి ప్రయత్నించారు. దీంతో పోలీసులకు టిడిపి నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డిఈరమేష్ కుమార్ మాట్లాడుతూ, నందమూరి కుటుంబం అంటే ఎంతో క్రమశిక్షణతో కూడుకున్నదని, అలాంటి కుటుంబంలో పుట్టిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ క్రమశిక్షణ, ఆధ్యాత్మికతకు మారుపేరుగా ఉంటున్నారని పేర్కొన్నారు. అలాం టి వ్యక్తిని అసెంబ్లీకి తాగి వచ్చి ఏదేదో మాట్లా డారని వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడడం నీచ సంస్కృతికి నిదర్శనమని పేర్కొ న్నారు. ఓ ప్రక్క సినీరంగంలోమరో ప్రక్క రాజకీయ రంగంలో ఉంటూ సమాజ అభివృద్ధికి ఎంత గానో కృషి చేస్తు న్న బాలకృష్ణ పై జగన్మోహన్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మద్యం కుంభకోణంలో ఇరుక్కుపోయిన జగన్మోహన్ రెడ్డి అదే జపం చేస్తు న్నారని, త్వరలోనే ఆయన మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఫ్లెక్సీలను చించి వేస్తున్న దృశ్యం

# ముస్లింలపై చంద్రబాబు కపట ప్రేమ

-వైకాపాతోని ముస్లింల సంక్షేమం

-వైకాపా పరిశీలకులు ఫయాజ్ భాష

**ప్రజాభూమి, హిందూపురం టౌన్** తెలుగుదేశం పార్టీ తొలి నుండి ముస్లింలపై కపట ప్రేమ ప్రదర్శిస్తోందని వైకాపా హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు ఫయాజ్ భాష విమర్శించారు. ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చంద్రబాబు ఉపయోగించు కుంటున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం హిందూపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఫయాజ్ భాష ముస్లిం మైనార్టీలతో కలిసి పాత్రికేయులతో మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ అమలు చేశారన్నారు. దీని వల్లే ముస్లింలకు విద్యా , ఉద్యోగ, రాజకీయ అవకాశాలు దక్కినట్లు పేర్కొన్నారు. అంతకుముందు ఓసిలుగా జనరల్ కేటగిరీలో మాత్రమే తమకు అవకాశాలు ఉండేవని, ఇప్పుడు బీసీ-ఈ కేటగిరీలో తమకు విద్యా, వైద్యరంగంలో ఉపాధి రంగంలో అవకాశం పెరిగిందని చెప్పారు. అలాగే చట్టసభల్లో కూడా తమకు అవకాశాలు మెరుగయ్యాయని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వంలో మైనార్టీలకు మంత్రివర్గంలో మొండి చేయి చూపి మైనార్టీ శాఖ మంత్రి పదవిని నాలుగు సంవత్సరాలు తన వద్దే ఉంచుకున్నారని, చివరి 9 నెలలు మాత్రం ముస్లిం ఓటర్లు తమకు ఓటు వేయాలని నమ్మించడానికి ముస్లిం వ్యక్తిని మంత్రిగా చేసి ముస్లింలపై కపట ప్రేమను చూపారని విమర్శించారు. అయితే మాజీ జగన్మోహన్ రెడ్డి ముస్లింలను రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రిగా, నలుగురికి ఎమ్మెల్యేలుగా, నలుగురికి ఎమ్మెల్సీలుగా అవకాశం ఇచ్చారని తెలిపారు. అలాగే ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన ఓడిపోయిన చోట్ల ఎమ్మెల్సీ అవకాశం కూడా ఇచ్చారని, జగన్మోహన్ రెడ్డికి మైనార్టీల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు చంద్రబాబు కపట ప్రేమను నమ్మకుండా అసలైన ప్రేమను నమ్మి వైయస్సార్సీపి గెలిపించాలని పిలుపునిచ్చారు. వైకాపాతోని ముస్లింల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా, వైకాపా మైనార్టీ విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఫయాజ్ భాష

జగ్గయ్యపేటలో విషాదం....

# హార్ట్ స్ట్రోక్ తో 15 సంవత్సరాల బాలుడు మృతి





ప్రజాభూమిప్రతినిధి,జగ్గయ్యపేట జగ్గయ్యపేట పట్టణంలో హార్ట్ స్ట్రోక్ తో పదవ తరగతి చదువుతున్న 15 సంవత్సరాల బాలుడు మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. శుక్రవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ట్యూషన్ కి వెళ్లేందుకు సైకిల్ పై బయలుదేరిన గోలి వెంకట గణేష్ కాగితాల బజార్లో సైకిల్ ట్యూషన్ కి వెళుతూ సైకిల్ పై నుంచి కింద పడిపోవటంతో చుట్టుపక్కల వారు స్పందించి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యశాలలో వైద్యులు తక్షణమే స్పందించి వైద్య సేవలు అందించినప్పటికీ వెంకట గణేష్ మృతి చెందారు. హార్ట్ స్ట్రోక్ కారణంగానే మృతి చెందినట్లు వైద్యులు భావిస్తున్నారు. వెంకట గణేష్ తండ్రి గోలి రామారావు గతంలోనే మృతి చెందారు. తల్లి శిరీష వాలంటీర్ గా పనిచేసి ప్రస్తుతం ఆమె మిషన్ కుడుతూ కుమారుడ్ని కుమార్తెను పోషిస్తున్నారు. మృతుడు చెల్లి గోలి లక్ష్మీ నవ్య ఏడవ తరగతి చదువుతోంది. ఉన్నత చదువులు చదివి కొడుకు ఎదిగి వచ్చి ఆదుకుంటాడు అనుకుంటే కళ్ళముందే కొడుకు చనిపోవడంతో తల్లి శిరీష కుటుంబ సభ్యులు కన్నీరు మున్నేరుగా వినిపిస్తున్నారు. ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ పరామర్శ గోలి వెంకట గణేష్ మృతి చెందిన వార్త తెలియగానే శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ హుటాహుటిన గణేష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. చైర్మన్ రాఘవేంద్ర పదివేల రూపాయల ఆర్థిక సాయం మృతి చెందిన గణేష్ కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. పత్రికా ప్రతినిధులు అల్లి కిషోర్, మెటి కల శ్రీనివాసు లు కుటుంబ పరిస్థితిని చైర్మన్ రాఘవేంద్ర దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి తక్షణ సహాయంగా పదివేల రూపాయలను అందించారు. బాలుడు మృతితో అనాధగా మారిన ఆ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.



# గుమ్మనూరు నారాయణకు రాజ గోపుర శిఖర ప్రతిష్ట ఆహ్వాన పత్రిక అందజేత

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి: మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో ఈనెల 29, 30,31 తేదీల్లో నిర్వహించనున్న రాజగోపుర కలశ ప్రతిష్ట మహోత్సవానికి హాజరు కావలసిందిగా కసాపురం గ్రామ పెద్దలు పి. రామాంజనేయులు, రాయల్ రంగ, పాపిరెడ్డి తదితరులు శుక్రవారం ఆలూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుమ్మనూరు నారాయణ కు ఆహ్వాన పత్రికను అందజేశారు. దేవస్థాన కమిటీ, ఆలయ ఈవో మేడిరాజు విజయరాజు సారధ్యంలో వేద పండితులు, అర్చకుల ఆధ్వర్యంలో కసాపురం దేవస్థానంలో ఈ రాజగోపుర కలశ ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుందన్నారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని గుంతకల్లు పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఆయన కార్యాలయంలో ఉన్న గుమ్మనూరు నారాయణను గ్రామ పెద్దలు ప్రత్యేకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.



# గర్భవతులకు పౌష్టికాహారం అందజేసిన లేపాక్షి ఆలయ చైర్మన్



ప్రజాభూమి,లేపాక్షి : లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం గర్భవతులకు వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వెంకట చిరంజీవి గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో గర్భవతులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గత రెండు సంవత్సరాలుగా లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పరీక్షల నిమిత్తం వచ్చే గర్భవతులకు పౌష్టికాహారం అందజేయడం జరుగుతోందన్నారు. మాతృమూర్తులకు తన జీవితకాలం పౌష్టికాహారాన్ని అందజేస్తానని చైర్మన్ రమానందన్ పేర్కొన్నారు. అదేవిధంగా ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ సుబ్రహ్మణ్యం, పీహెచ్ఎన్ భాగ్యలక్ష్మి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శనివారం , 25 అక్టోబర్, 2025

## దెందులూరు నర్సింగ్ కళాశాలలో ఘనంగా ప్రపంచ పోలియో దినోత్సవం

ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి:



స్థానిక బీఆర్ అండ్ డీ స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో శుక్రవారం ప్రపంచ పోలియో దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జె. సిరి మాట్లాడుతూ, పోలియో వ్యాక్సిన్ అభివృద్ధి చేసిన డాక్టర్ జోనాస్ సాల్క్ పుట్టినరోజును పురస్కరించుకుని ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. "పోలియో వ్యాధిని పూర్తిగా అంతం చేయడమే ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. ఈ సంవత్సరం థీమ్ "పోలియోను అంతం చేయండి: ప్రతి బిడ్డ, ప్రతి టీకా, ప్రతి చోటా" అని ఆమె పేర్కొన్నారు. పోలియో వ్యాక్సిన్ అభివృద్ధి ప్రపంచవ్యాప్తంగా పోలియో కేసులు, పక్షవాతం, మరణాల సంఖ్యలో గణనీయమైన తగ్గుదలకి దారి తీసిందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామంలో పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. "పోలియో రహిత ప్రపంచం మన బాధ్యత" వంటి నినాదాలతో ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు మానవహారం (హ్యూమన్ చెయిన్)గా నిలబడి పోలియో నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాలో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ప్రజసభూమి, జీలుగుమిల్లి

పోలవరం నియోజకవర్గానికి చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రోత్సాహంతో కొయ్యలగూడెం ప్రకాశం కాలేజీ ప్రాంగణంలో మెగా జాబ్ మేళా శుక్రవారం నిర్వహించారు. ఈ మేళాలో నియోజకవర్గం నలుమూలల నుండి అధిక సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొని, వివిధ కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ "యువత తమ ప్రతిభను ప్రదర్శించుకునేందుకు, ఉద్యోగ అవకాశాలను పొందేందుకు ఈ జాబ్ మేళాలు ముఖ్యమైన వేదికలు. ఎన్డీఏ ప్రభుత్వం యువత భవిష్యత్తు కోసం అన్ని విధాలా కృషి చేస్తోంది. ప్రతి నిరుద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శులు గడ్డమనగు రవికుమార్, కరాటం సాయి, గ్రీన్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, జిల్లా సంయుక్త కార్యదర్శి మద్దు తేజ, జనసేన మండల అధ్యక్షులు తోట రవి, టిడిపి మండల అధ్యక్షులు పారేపల్లి నరేష్, బిజెపి మండల అధ్యక్షుడు బొలిశెట్టి వాసు, టౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శ్రీనివాస్, సర్పంచ్ ముప్పిడి విజయకుమారి, రాష్ట్ర ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ పెండ్యాల రమాదేవి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మి, ఎక్స్ జెడ్పీ వైస్ చైర్మన్ చింతల వెంకటరమణ, తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆకుల అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం ప్రవేశపెట్టే పథకాలను అందరూ సద్వినియోగపరచుకోవాలి

### - బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మల కిషోర్

ప్రజా భూమి కుక్కునూరు



మండల కేంద్రమైన కుకునూరులో జరిగిన బిజెపి మండల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షురాలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలన్నిటిని ప్రజలందరూ సద్వినియోగపరుచుకోవాలని కోరారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలను ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి తెలిపారు ఉచిత గ్యాస్ పిఎం కిసాన్ ఉచిత బియ్యం మరుగుదొడ్లు పోలవరం నిధులు ఇలా



అనేక రకాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని తెలిపారు ప్రతి బిజెపి కార్యకర్త కేంద్రం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అందరికీ ఉపయోగపడే విధంగా తెలియజేయాలని సూచించారు బిజెపి అందరి పార్టీ అని ఇది వారసత్వంగా వచ్చే పార్టీ కాదని పార్టీ పరంగా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ఎవరైతే కష్టపడతారు వారికి ఈ కుటుంబంలో మంచి స్థానం దక్కుతుందని తెలిపారు ఈ సందర్భంగా కార్యకర్తలు వారికున్న సమస్యలను పార్టీ పెద్దలకు విన్నవించారు పోలవరం ముంపు పేరుతో అభివృద్ధికి నోచుకోవటం లేదని వివరించారు ఈ యొక్క మండల కమిటీ కార్యక్రమాన్ని బిజెపి మండల నాయకులు వాడపల్లి లక్ష్మణాచార్యులు పర్యవేక్షణలో కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం వచ్చిన కార్యాకర్తలందరికి భోజనాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం అనంతరం పార్టీలోకి పలువురు కార్యకర్తలను ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తూము వెంకన్న జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బొరగం వెంకటలక్ష్మి పార్లమెంట్ ఇంచార్జ్ కృష్ణ ప్రసాద్ కుక్కునూరు మండల నాయకులు వెల్కం బాలకృష్ణ వాడపల్లి లక్ష్మణ చార్యులు బొల్లు ప్రసాద్ రాధాకృష్ణ వెంకట్ నరసయ్య మండల కమిటీ సభ్యులు సతీష్ భిక్షమాచారి రాము చారి బొ ల్లు రాము బాలమణి కంఠ శేషగిరి కార్యకర్తలు పాల్గొన్నారు

## పాలకొల్లులో త్వరలో ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ :అధ్యక్షులు ముత్యాలు శ్రీనివాస్ వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో జాతీయ తెలుగు సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో తెలుగు లో శిక్షణ అందించే జాతీయ ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ ను ప్రారంభించనున్నట్లు పరిషత్ సంఘ అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌరవ ధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, గౌరవ సలహాదారు చేగుండి వెంకట హరి రామ జోగయ్య తో కలిసి శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ ఫిల్మ్ ఇన్స్టిట్యూట్లో ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలవారు నటనలో తర్ఫీదు పొందేందుకు రెండు నెలలపాటు నామమాత్ర ఫీజులతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని శ్రీనివాస్ తెలిపారు. ఈ ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ కు అల్లూరి సీతారామరాజు జాతీయ ఫిలిం ఇన్స్టిట్యూట్ గా నామకరణం చేసినట్లు తెలిపారు. ఈ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ గా ప్రముఖసినీ దర్శకులు రాజ వన్నెం రెడ్డిని, గౌరవ అధ్యక్షులుగా మాజీ ఏఎంసీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, గౌరవ సలహాదారుగా మాజీ మంత్రి చే గుండి వెంకట హరి రామ జోగయ్యను, 12 మంది సభ్యులు నియమితులైనట్లు శ్రీనివాస్ వెల్లడించారు. ఫిల్మ్ ఇన్స్టిట్యూట్లో ట్రైనింగ్ పొంద తలచినవారు నవంబర్ నెల ఆఖరి వరకు దరఖాస్తులు పంపుకోవాలని, డిసెంబర్లో స్క్రూట్ ని చేసి జనవరిలో ప్రారంభించే కోర్సులో జాయిన్ కావచ్చు అని తెలిపారు. గౌరవ సలహాదారు, మాజీ మంత్రి చేగుండు వెంకట హరి రామ జోగయ్య మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయిన తర్వాత హైదరాబాద్ నుంచి ఫిల్మ్ ఇండస్ట్రీ ఏపీకి రాజమండ్రిలో గాని, పాలకొల్లుకు గాని తరలిస్తే, బాగా అభివృద్ధి చెందిందని తెలిపారు. ఇందులో భాగంగానే జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో పాలకొల్లు లో అల్లూరి సీతారామరాజు ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ పేర్లతో నటనలో శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఈ ఇన్స్టిట్యూట్ ను జనవరిలో స్థానిక మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. గౌరవ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ కళలకు పుట్టినిల్లు అయిన పాలకొల్లులో అల్లూరి సీతారామరాజు పేరుతో ఫిల్మ్ ప్రారంభించడానికి కృషి చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. దాతలు సహకారంతో ఏ ఇన్స్టిట్యూట్ను విజయవంతంగా నిర్వహించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇందుకోసం భవనాన్ని కూడా వచ్చే నెల 5వ తేదీన అద్దెకు తీసుకుంటున్నట్టు తెలిపారు. ప్రముఖ సినీ డైరెక్టర్ రాజా వన్నెంరెడ్డి మాట్లాడుతూ పాలకొల్లు ఫిలిం ఇన్స్టిట్యూట్ ప్రారంభించడానికి గతంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని కూడా మాజీ మంత్రి జోగయ్య తో కలిసి సంప్రదించడం జరిగిందని తెలిపారు. త్వరలో ప్రారంభించే ఇన్స్టిట్యూట్ కి ప్రిన్సిపాల్ గా ఉండడం ఎంతో గర్వంగా ఉందని, ఇన్స్టిట్యూట్ ని షిప్పుకు మంచి కెప్టెన్ మాదిరిగా విజయవంతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. నటనలో శిక్షణ అందించే మంచి శిక్షకులను కూడా నియమిస్తానని తెలిపారు. సమావేశంలో పీవీ ఎస్ ఎస్ ఎన్ రాజు, బోనం వెంకట నరసయ్య, విటాకుల వెంకటరమణ, చేకూరి సూర్యనారాయణ రాజు, కలిదిండి కృష్ణ వర్మ, డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మ, రేపాక ప్రవీణ్ భాను మాట్లాడారు. గొట్టుముక్కల మనోహర్ వర్మ, కాలనాధభట్ల సుధీర్, వీర పోతన, తాళబత్తుల వెంకటేశ్వరరావు, ముత్యాల శ్రీ వాత్సవ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## "ప్రపంచ పోలియో దినోత్సవం" సందర్భంగా వ్యాధి నిర్మూలన పై భారీ ఎత్తున ర్యాలీ

ప్రజాభూమి ఏలూరు




ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా పోలియో వ్యాధి నిర్మూలనపై భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ,వైద్య అధికారులు ,ఆరోగ్య కార్యకర్తలు మరియు సమాజ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. యు. శోభా పోలియో వ్యాక్సిన్ ప్రాముఖ్యతను ప్రత్యేకంగా వివరించారు."ప్రపంచ పోలియో దినోత్సవం "ప్రతి సంవత్సరం అక్టోబర్ 24న జరుపుకుంటామని, దీని ప్రధాన ఉద్దేశ్యం పోలియో వ్యాధి నిర్మూలన కోసం ప్రజలలో అవగాహన కలిగించడం, మరియు ప్రతీ చిన్నారిని పోలియో వ్యాధి నుండి కాపాడటంలో టీకాల ప్రాముఖ్యతను ప్రచారం చేయడమన్నారు.పోలియో ఒక తీవ్రమైన మరియు సంక్రమించగల వైరల్ వ్యాధి అని , ఇది ముఖ్యంగా ఐదేళ్లలోపు పిల్లలను ప్రభావితం చేస్తుందన్నారు. . వ్యాధి కారణంగా శరీర భాగాల పక్షవాతం వచ్చే ప్రమాదముందని,. అయితే, టీకాల ద్వారా ఈ వ్యాధి పూర్తిగా నివారించదగినదన్నారు. . మన భారతదేశం 2014 సంవత్సరంలో పోలియో రహిత దేశంగా ప్రకటించబడిందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ రోజు **Lets join hands to End Polio now and Forever End Polio: Every Child, Every Vaccine, Everywhere** అనే సూక్తి నేపధ్యంగా పాటించబడుతుందన్నారు. ఈ సమావేశంలో ప్రజల్లో పోలియో వ్యాక్సినేషన్ ప్రాముఖ్యతను, పోలియోపై అవగాహన కల్పించేందుకు సంబంధిత అంశాలపై చర్చించారు. పోలియో టీకాలు ప్రతి గ్రామ, పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ఆరోగ్య ఉపకేంద్రాల్లో, అంగన్వాడీ కేంద్రాలలో ప్రతీ బుధవారం మరియు శనివారం ఉచితంగా అందించడం జరుగుతుందని డా.శోభ తెలిపారు.

## భక్తుల సంకల్పం బలంగా ఉంటే భగవంతుడే ప్రసన్నమవుతాడు



### ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ఏలూరు

భక్తుల సంకల్పాలు బలంగా ఉంటే భగవంతుడే ప్రసన్నమవుతాడు అనడానికి అనేక నిదర్శనాలు ఉన్నాయని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడించారు. అటువంటి దృఢ సంకల్పానికి ప్రతీకే శ్రీ షిరిడీ సాయి ప్రేమ మందిర్ అని ఆయన పేర్కొన్నారు. ఏలూరు ఆదివారపుపేటలో వేంచేసియున్న శ్రీ షిరిడీ సాయి ప్రేమ మందిర్ వద్ద శుక్రవారం శ్రీ అభయాంజనేయ స్వామివారి విగ్రహ ప్రతిష్ఠోత్సవంలో ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులు, ఏపిఎస్ ఆర్టీసి విజయవాడ జోన్ - 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, నగర మేయర్ షేక్ నూర్జహాన్, కో - ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు దంపతులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. తొలుత వారికి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు ఇసుకపల్లి తాతారావు ఆధ్వర్యంలో ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే చంటి, ఆర్టీసి జోన్ చైర్మన్ అప్పలనాయుడు, మేయర్ నూర్జహాన్ పెదబాబులు అభయాంజనేయ స్వామివారి విగ్రహ ప్రతిష్టను వేడుకగా నిర్వహించారు.అనంతరం అన్నసమారాధనను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబా ఆలయాభివృద్ధికి కంకణబద్ధులై పయనిస్తున్న భక్తుల అభీష్టాలన్నీ నెరవేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిడిపి నగరాధ్యక్షులు చోడే వెంకటరత్నం,డిప్యూటి మేయర్ వందనాల దుర్గాభవానీ శ్రీనివాస్, కార్పొరేటర్ ఇలియాస్ పాషా, టిడిపి సీనియర్ నాయకులు ఇసుకపల్లి తాతారావు, డివిజన్ నాయకులు రామ లక్ష్మణ్ సోదరులు, ఎలమంచిలి నాగశేషు, సాయి సేవకులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం - ఆదివాసి విద్యార్థులకు శాపం

### పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇ. భూషణం.



ప్రజాభూమి, బుట్టాయగూడెం.

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం, ఆదివాసి కొండరెడ్డి విద్యార్థుల పట్ల శాపంగా మారిందని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇ.భూషణం ధ్వజమెత్తారు. స్థానిక పత్రికలకు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మండలంలోని మోతుగూడెంకు చెందిన గురుగుంట్ల లచ్చిరెడ్డి కుమారుడు కిరణ్(5వ తరగతి), కిచ్చెల చిన్నయ్య కుమార్తె ఐశ్వర్య( పదవ తరగతి) తమ ఆధార్ కార్డు, పుట్టిన తేదీ నమోదులో తప్పులు దొర్లాయని, వాటిని మార్చటానికి బుట్టాయగూడెం తహసిల్దార్ కు వీఆర్వో ద్వారా ఈ ఏడాది మే 31 తేదీన నోటరీ చేయించి, అర్జీ చేసుకున్నట్లు చెప్పారు. రెవెన్యూ అధికారులు సకాలంలో ఆ విద్యార్థుల సమస్యను పరిష్కరించకుండా, ఐదు నెలల తరువాత ఆ విద్యార్థులు పెట్టుకున్న దరఖాస్తు గడువు, ముగిసింది కాబట్టి మరల నోటరీ చేయించి దరఖాస్తు చేసుకోవాలని సూచించినట్లు చెప్పారు. దీంతో ఆ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆవేదనకు గురయ్యారని అన్నారు. తిరిగి నోటరీ చేయించడం విద్యార్థులకు ఆర్థికంగా, ఇతరత్రా భారంగా మారిందని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి విద్యార్థులు పలువురు ఆధార్, పుట్టిన తేదీ సంబంధించి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు బన్నే వినోద్ వివరించారు. విద్యార్థులకు సరైన ధ్రువపత్రాలు లేకుంటే విద్యార్థులకు చదువు మాత్రం చెప్పగలమని భోజన సదుపాయాన్ని కల్పించలేమని ఆయా విద్యాలయాల ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ సంరక్షకులు అంటున్నారని తెలిపారు. సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు విద్యార్థుల సమస్య పై సానుకూలంగా స్పందించి, పరిష్కరించాలని కోరారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దుర్మార్గం

### - రెండవ రోజు రచ్చబండ -కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమం

ప్రజాభూమి ఏలూరు





ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా, ఆ ఉత్తర్వులను వెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన "రచ్చబండ - కోటి సంతకాల ప్రజా ఉద్యమం"కార్యక్రమంలో భాగంగా ఏలూరు నియోజకవర్గంలోని వర్షాన్ని సైతం లెక్కచేయ కుండా సి ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ దగ్గర రెండవ రోజు ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మామిళ్ళపల్లి జయప్రకాష్ ఆధ్వర్యంలో యువత, విద్యార్థుల,ప్రజల సంతకాలు సేకరించరు. ఈ కార్యక్రమం లో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నగర అధ్యక్షులు గుడిదేసి శ్రీనివాసరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నేరుసు చిరంజీవి,రాష్ట్ర కార్యదర్శి దాసరి రమేష్,జిల్లా అధికార ప్రతినిధి జాన్ గురునాథ్, నగర మహిళా అధ్యక్షురాలు జిజ్జువరపు విజయ నిర్మల, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనుపనూరి జగదీష, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు చిలకపాటి డింపుల్ జాబ్, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి భాస్కర్ల బాచి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కొల్లిపాక సురేష్,జిల్లా విభాగాల అధ్యక్షులు, స్టాలిన్, రాష్ట్ర మైనార్టీ సహాయ కార్యదర్శి గాజుల బాజీ, జిల్లా కార్యదర్శి తులసి నగర విభాగాల అధ్యక్షులు ఘంటా సాయి ప్రదీప్, లీగల్ సెల్ అధ్యక్షులు ప్రత్తిపాటి తంబి,జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు బండ్లముడి సునీల్, జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి దావులూరి రవి,పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ పాఠశాల విద్యార్థులకు ప్రథమ చికిత్స, సిగ్నల్ అంశాలపై శిక్షణ



ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి:

మండలంలోని కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఏలూరు జిల్లాలోని 25 పీఎంశ్రీ పాఠశాల విద్యార్థులకు పెట్రోల్ లీడర్ క్యాంప్ రెండవ రోజు శుక్రవారం రాష్ట్ర శిక్షణ అధికారులు డి ప్రసాద్ మరియు ధనలక్ష్మి వివిధ రకాల ముడులు తాడులతో, కర్రలు ఉపయోగించి వేయదగ్గ ముడులు మరియు ప్రమాదం జరిగినప్పుడు తక్షణమే చేయవలసిన ప్రథమ చికిత్స, సిగ్నల్ అంశాలపై శిక్షణ ఇచ్చారు. శిక్షణలో విద్యార్థులు స్వయంగా పలు అంశాలను నేర్చుకున్నారు. రెండవ రోజు శిక్షణ కార్యక్రమాలను స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రెటరీ భాస్కర్ కుమార్ పర్యవేక్షించగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మ , వారి ఉపాధ్యాయ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు.

## రంగ్రేజీల మఠం నూతన భవన సముదాయం ప్రారంభోత్సవం



ప్రజాభూమి ఏలూరు

స్థానిక ఏలూరు వన్ టౌన్ ఊర్వశి హోటల్ ప్రక్క రోడ్డులో రంగ్రేజీల మఠం ఆధ్వర్యంలో ధ్యాన మందిరం, షాపులు, మరియు కార్యాలయ భవనం నూతన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఈ కార్యక్రమంలో విజయవాడ ఏపీఎస్ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు,నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు,ఈ డా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, ఈవో నాగేశ్వరరావు, రంగ్రేజీల కమ్యూనిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల లో డ్రగ్స్ నివారణ పై అవగాహన సదస్సు

ప్రజాభూమి ఏలూరు జిల్లా ప్రతినిధి

ఏలూరు క్రైమ్ బ్రాంచ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే హానికారక ప్రభావాలు, యువతలో మాదకద్రవ్యాల వాడకాన్ని నివారించే మార్గాలు గురించి విపులంగా వివరించడం జరిగింది.క్రైమ్ బ్రాంచ్ , ఎస్ ఐ అధికారి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "డ్రగ్స్ మన జీవితాన్ని నాశనం చేసే ప్రమాదకర అలవాటు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపల్ , అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు.



# ప్రజాభూమి

కాకినాడ, కోనసీమ 5

శనివారం , 25 అక్టోబర్, 2025


## త్రిరత్న బౌద్ధ ధమ్మ సొసైటీ లోగో ఆవిష్కరించిన అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు



ప్రజాభూమి ప్రతినిధి అమలాపురం

త్రిరత్న బౌద్ధ ధమ్మ ఏపీ సొసైటీ లోగో ను అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు ఆవిష్కరించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలా పురం నియోజకవర్గం శాసన సభ్యుడు అయితాబత్తుల ఆనందరావు చేతులు మీదగా శుక్రవారం త్రి రత్న బౌద్ధ ధమ్మ సొసైటీ ఏపీ సంస్థ ప్రెసిడెంట్ మరియు బీమగాన కళా రత్న అవార్డు గ్రహీత ఉపాసక గిడ్ల వీర ప్రసాద్ ఆధ్వర్యంలో లోగో మరియు వివాహ అధికార సర్టిఫికెట్ ను గౌరపదంగా భక్తిశ్రద్ధలతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ.బౌద్ధ ప్రథమ గురువు గౌతమ బుద్ధుడు ద్వారా మానవాళికి అందించిన పరమార్ధం గొప్పదన్నారు. ప్రపంచ మేధావి బోధిసత్వ బాబాసాహెబ్ అంబేద్కర్, గౌతమ బుద్ధుని గురువుగా స్వీకరించడం గొప్ప విశ్వేషం అన్నారు. అంబేద్కర్ జీవిస్తున్న పుడే బోదిసత్వ బిరుదు అందుకున్నారన్నారు.బోధిసత్వ అంటే సకల జీవుల సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి అని అర్థం. ఆయన తన జీవితకాలంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఎంతో కృషి చేశారు అని ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ ను ఎమ్మెల్యే కొనియాడారు. బౌద్ధమతంలో వివాహాల విషయంలో అంబేద్కర్ చేసిన సూత్రాలు పాటించాలన్నారు. కుల రహిత వివాహాలు జరగాలన్నారు. బౌద్ధమతంలో కుల వ్యవస్థ ఉండకూడదని, కులంతో సంబంధం లేకుండా ఏ వివాహమైన చెల్లుబాటు అవుతుందని ఆయన సూచించారని చెప్పుకొచ్చారు. హిందూ కోడ్ బిల్లుపై చర్చ సందర్భంగా వివాహాలలో కులం లేదా ఉప కులం పరిగణలోనికి తీసుకోబడదని ఆయన స్పష్టంగా పేర్కొన్నారని ఎమ్మెల్యే ఆనందరావు గుర్తు చేశారు. లోగో మరియు పౌర రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ నేడు ఆవిష్క రించడం సంతోషకరంగా ఉందని ఆనందరావు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రవ్వా భూషణం , పెయ్యిల దుర్గాప్రసాద్, ఎన్ విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళా మరియు మాజీ ప్రజా ప్రతినిధి పెచ్చెట్టి విజయలక్ష్మి,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి పొలమూరు ధర్మ పాల్ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదవాలి : డాక్టర్ చప్పిడి



రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.

విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదవాలని మీకు నచ్చిన రంగంలో ని ష్ణా తు ం ల ం గా తయారవ్వటానికి వీలుగా చదువును ఎంచుకొని, తద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలనుకుడా కాపాడుకోవాలని హెల్త్ అవేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు స్థానిక ఎస్టి హాస్టల్ విద్యార్థులకు సుమారు 50 జతలు పాత మరియు కొత్త బట్టలు పంపిణీ చేయడం జరిగింది. హెల్త్ అవేర్ సంస్థ సభ్యులు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా చప్పిడి మాట్లాడుతూ లోకేష్ గారు రాష్ట్ర విద్యా మరియు ఐటీ శాఖ మంత్రిగా రాష్ట్రంలో ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యారంగంలో అనేక సమూల మార్పులు తీసుకురావడం జరిగిందని అలాగే తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ 15 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని ఇంతకుముందు జగన్ ప్రభుత్వంలో అమ్మఒడి పేరుతో ఇంట్లో ఒకరికి మాత్రమే ఈ పథకాన్ని వర్తింపజేసి అందులోనూ కేవలం 45 శాతం మాత్రమే పంపిణీ చేయడం జరిగిందని ప్రజలు గుర్తించాలని తెలిపారు. ఈరోజు రాష్ట్రంలో అనేక పెట్టుబడులను తీసుకువచ్చి భారతదేశంలోనే ఒక బ్రాండ్ అంబాసిడర్ గా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని ఉద్దేశంతో ఆస్ట్రేలియా మరికొన్ని దేశాల్లో లోకేష్ పర్యటిస్తూ మనకి ఎక్కువ ఉద్యోగ అవకాశాలు వచ్చేలా కృషి చేస్తున్నారని చెప్పారు కార్యక్రమంలో కిరణ్ హాస్టల్ వార్డెన్ శ్రీ మురళీకృష్ణ, కోశాధికారి పద్మావతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ తో ప్రజలకు మరింత చేరువ

### -43 దఫాలుగా ప్రజాదర్బార్ నిర్వహణ

### - కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం – ప్రజాదర్బార్ ద్వారా ప్రజలకు మరింత చేరువగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యా నందరావు వ్యాఖ్యానించారు. రావుల పాలెం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి పిర్యాదులు, వినతులను స్వీకరించారు. మొత్తం 34 వినతులు అందగా పలు సమస్యలను అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతీ వినతిని, పిర్యాదును పరిష్కరించే విధంగా పనిచేస్తున్నామన్నారు. 43 దఫాలుగా నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు.



## రాష్ట్రాభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ కుతంత్రాలు

### - చిల్లర మాటలు మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి హితవు.

### - మా అజెండా నిత్యం నియోజకవర్గ అభివృద్ధి కోసమే పరితపిస్తాం

### - కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజభూమి కొత్తపేట ప్రతినిధి



.రావులపాలెం – కూటమి పాలనలో రాష్ట్రాభివృద్ధిని చూసి వైసిపి నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైజాగ్ కు గూగుల్ వచ్చిందని, అమరావతి నిర్మాణం శరవేగంగా జరుగుతుందని, ఇవన్నీ చూసి వైసీపీ నాయకులకు గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయన్నారు. దానితో ఏం చేయాలో పాలుపోక ప్రజలని రెచ్చగొట్టడం కోసం కులవైషమ్యాలు సృష్టించడం, కుట్రలు, కుతంత్రాలతో వారిని తప్పుదోవపట్టించడమే పనిగా జగన్ సహా మాజీ శాసనసభ్యుడు జగ్గిరెడ్డి పెట్టుకున్నారని వ్యాఖ్యానించారు. రూ.3500కోట్ల అక్రమ మద్యం కేసుల్లో ఇరుక్కున్న జగన్ అండ్ కో నేడు నకిలీ మద్యం పేరుతో కుట్రలకు తెరలేపి లేనిపోని దుష్ప్రచారాలు చేస్తున్నారన్నారు. కూటమి వచ్చిన తర్వాతే మద్యం షాపులు కేటాయింపు పారదర్శకంగా చేయడం జరిగిందన్నారు. తాను చిల్లర ఆరోపణలు చెయ్యను, అటువంటి వాటికి స్పందించను అని గతంలోనే చెప్పడం జరిగిందని అయితే మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాత్రం అటువంటి ఆరోపణలు పదే పదే చేస్తూనే ఉన్నారని తెలిపారు. నియోజకవర్గంలో వైసిపి వారికి కూడా మద్యం షాపులు ఉన్నాయని వారు కూడా అక్రమ మద్యం అమ్ముతున్నారని, ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతున్నారని చెప్పదల్చుకున్నారా? అని మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డిని ఆయన ప్రశ్నించారు. కూటమి పాలనలో నకిలీ మద్యం నిర్మూలనకు సురక్షా యాప్ తెచ్చినట్లు తెలిపారు. ఈ యాప్ ని వినియోగించి బాటిల్ పై క్యూఆర్ కోడ్ స్కానింగ్ చేయడం ద్వారా పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు. ఇప్పుడే క్షేత్రస్థాయిలో యాప్ పనితీరు పరిశీలించడం జరిగిందన్నారు. తన హయాంలో జరిగిన మద్యం అక్రమాలను మరిచిపోయి గురివింద గింజ సామెతలా మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. ఇసుక, మద్యం అంటూ పాడిందే పాడరా పాచిపళ్ల పాట అన్నట్లు జగ్గిరెడ్డి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో కూడా ఎన్డీయే కూటమి గెలవడం ఖాయమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం, గ్రామాల అభివృద్ధి కోసం, రోడ్ల నిర్మాణం కోసం, పారిశ్రామికంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం కోసం తాను నిరంతరం కృషి చేస్తున్నానన్నారు. అవే లక్ష్యాలుగా పెట్టుకుని ముందుకు వెళుతూ గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను కలవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రితో లొల్లలాకుల పునర్నిర్మాణానికి సహకారం అందించాలని, కొత్తపేట ఆర్డీవో ఆఫీసుల కాంప్లెక్సు మార్కెట్ యార్డు స్థలంలో కట్టాలని అంటే ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ఎమ్మార్వో కార్యాలయం కట్టాలని అంటే వెంటనే సీఎంవో అధికారి రవిచంద్రను ఆ అంశంపై దృష్టిసారించాలని ఆయన తెలిపారన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కల్సి రావులపాలెం జాతీయరహదారి నుంచి వాడపల్లి వరకూ 7కి .మీల రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరిన వెంటనే ఆయన స్పందించి రూ.6కోట్లను మంజూరు చేశారని వారిరువురికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. తాను నిధులు తెచ్చి నియోజకవర్గ అభివృద్ధి మీద దృష్టి పెడితే ఓర్చుకోలేక వైసిపి నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కర్నూలు వద్ద ప్రైవేట్ బస్సు కాలి బూడిదైన ప్రమాదంపై ఎమ్మెల్యే బండారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సంఘటనలో రావులపాలెంకు చెందిన ఒక వ్యక్తి మరణించడంపై ఆవేదన వ్యక్తం చేశారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరో వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, కంఠంశెట్టి శ్రీనివాస్,అయినవిల్లి సత్తిబాబు గౌడ్, ముత్యాల బాబ్జి, పాలింగి రవిచంద్ర, గనిశెట్టి వీరేష్, పల్లి కుమార్ రాజా, యల్లమెల్లి జగన్మోహన్, మేడపాటి కాసురెడ్డి, చిన్నం శ్రీనివాస్ రెడ్డి, గుబ్బల వెంకటరమణ, వాసంశెట్టి సత్యనారాయణ, తమ్మన సాయిప్రసాద్, కోట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గోరక్షకుడు సోను ఆలియాస్ ప్రశాంత్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు

### గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి.....పాలచర్ల నాగేంద్ర చౌదరి.

ప్రజాభూమి.ప్రతినిధి.జగ్గంపేట.




.కాకినాడజిల్లా జగ్గంపేట హై స్కూల్ వద్దగల శ్రీ సోమాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద సత్య సనాతన గో సంరక్షణా పరిషత్ జగ్గంపేట, ఆధ్వర్యంలోభారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహకఅధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి హిందూ బంధువులు కలిసి గో సంరక్షకుడు సోను అలియాస్ ప్రశాంత్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని, గోవధను నిషేధించాలని, డిమాండ్ చేస్తూ నిన్న జరిగిన హైదరాబాదులో ఘటన గో సంరక్షకుడు ప్రశాంత్ పై జరిగిన దాడి మీ అందరికీ తెలిసిందే, దేశవ్యాప్తంగా చర్చనీయంగా మారిందిఅనిఅన్నారు.మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ వద్ద గో సంరక్షణ కార్యకర్త సోను, అలియాస్ ప్రశాంత్, అక్రమంగా కబేలాలకు తరలిస్తున్న గోవులను, అడ్డుకుంటున్న పరిస్థితుల్లో గోవులను తరలించే మాఫియా ముఠాలు దారుణంగా సోను పై కాల్పులు జరపటంపై మేము ఖండిస్తున్నాం అని అన్నారు. ఆయనతో పాటు మిగతా ఉన్న గో రక్షకులు వెంటనే సికింద్రాబాద్ లో ఉన్న యశోద హాస్పిటల్ కి తరలించడం వారికి ట్రీట్మెంట్ జరుగుతోంది, సోనుని చూడడానికిహాస్పిటల్ దగ్గర గోరక్షకులు హిందూ బంధువులు వేలాదిగా వెళ్లడం జరుగుతుంది, సోను తల్లి గా మాట్లాడిన మాటలు యావత్ హిందూ బంధువులు అందరూ కూడా గర్వించే విధంగా ఉన్నాయి అన్నారు.మేము వాల్మీకి సామాజిక వర్గం హిందువులం మా సనాతన ధర్మం కోసం గోమాత కోసం ఇంకో 10 మంది కొడుకుల్ని ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నానూ గోవులని తరలించే మాఫియా ముఠాల కి వార్నింగ్ ఇవ్వడం జరిగింది, అలాంటి మహాతల్లి దేశం కోసం ధర్మం కోసం ఒక పది మంది కొడుకుల్ని ఇస్తానని ఆ తల్లికి పాదాభివందనాలు తెలియజేసుకుంటూ,మేం కూడా ఈరోజు మా జగ్గంపేట గ్రామంలో మా సోమాలమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద, సోను త్వరగాకోలుకోవాలని, ప్రత్యేక పూజలు చేస్తున్నాము.అలాగే మా జగ్గంపేట పరిసర ప్రాంతాల్లో గాని ఇక్కడ నేషనల్ హైవేలో గాని అక్రమంగా తరలిస్తున్న గోవులను మేము కూడా మా గోరక్షకులు 24 గంటలు వెళ్లే వెహికిల్స్ అన్నీ కూడా పరిశీలిస్తూ ఉంటాం ఇకనుంచి మేము కూడా ఇప్పటివరకు మేము గోవులను తరలించే వెహికల్స్ ని పట్టుకుని పోలీస్ స్టేషన్ కి అప్ప చెప్పడం జరిగేది, ఏదైతే హైదరాబాదులో ఈ ఘటన జరిగిందో అన్యాయంగా కాల్పులు జరిపారు. ఇకనుంచి మేము సహించేది లేదు, గోవులని తరలించే మాఫియా ముఠాలకి, ఇదే మా వార్నింగ్. ఖబడ్దార్, గోవులని మా గోమాతలను ఎవరైనా అన్యాయంగా తరలిస్తే వారి తాట తీస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను అని నాగేంద్ర చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొన్నారు.

## రోడ్లు వేయిస్తారా...చేపలు పెంచటానికిస్తారా..

### ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్ర

ప్రజాభూమి.ప్రతినిధి.జగ్గంపేట.



ఎన్నికలకు ముందు అడుగుకో గొయ్యి–గజానికో గుంత అనే నినాదంతో తక్షణం రహదారులు నిర్మించాలని గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని అందరం కలిసి దుమ్మెత్తి పోసామని,కూటమి ప్రభుత్వంలో రహదారులకు మహర్దశ వస్తుందని వెంటనే రోడ్లు నిర్మిస్తారని ఆశపడ్డ ప్రజలకు 16 నెలలవుతున్నా నేటికీ నిరాశే ఎదురైంది.జగ్గంపేట నియోజకవర్గంలోని రామవరం నుండి రాజుపాలెం రోడ్డుపై ఏర్పడిన గుంతల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించడంపై ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తక్షణం రహదారి నిర్మించాలని డిమాండ్ చేస్తూ వాహనదారులతో కలసి పాటంశెట్టి సూర్యచంద్ర రోడ్డుమీద చెరువులను తలపించే విధంగా ఉన్న నీటిలో చేపలను పడుతూ నిరసన తెలియజేశారు. రోడ్డు నిర్మాణం వెంటనే మొదలుపెట్టండని చేతకాకపోతే చెరువులకు లీజుకివ్వండని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు.ఈ రోడ్డుపై ప్రయాణించడం ప్రయాణికులకు ప్రాణసంకటంగా మారిందని ఈ సమస్యపై ప్రజలు స్థానిక అధికారులకు, పాలకులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఇంతవరకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ఈ సమస్యపై వెంటనే దృష్టి సారించి రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా మొదలుపెట్టాలని నిర్లక్ష్యం చేసిన ఎడల ఈ రహదారిలో ఉన్న గ్రామ ప్రజలతో కలిపి పెద్ద ఎత్తున నిరసనలు, ఆందోళనల ద్వారా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడేలా చేస్తామని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రోడ్డు నిర్మాణ పనులు తక్షణం మొదలుపెట్టాలని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## కర్నూలు బస్సు ప్రమాద ఘటనలో మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన మాజీ ఎంపీ చింతా అనురాధ

ప్రజా భూమి ప్రతినిధి, అమలాపురం



కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు సమీపంలో జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఘోర అగ్ని ప్రమాద ఘటనపై అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుండి బెంగుళూరు వెళ్తున్న బస్సు దుర్ఘటనకు గురై పలువురు ప్రాణాలు కోల్పోవడం హృదయవిదారకమని ఆమె పేర్కొన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం వారికి మెరుగైన వైద్యసేవలు, తగిన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## పనిచేసే వారికే పదవులు



యు.కొత్తపల్లి ప్రజా భూమి

వైసీపీలో కష్టపడి పని చేస్తే పదవులు వస్తాయని వైసిపి మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్ తెలిపారు. రాష్ట్ర వైయస్సార్ పార్టీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా నియమితులైన రావు చిన్నారావును పలువురు ఎంపీటీసీలు శుక్రవారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పిఠాపురం నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ వంగ గీత ఆశీస్సులతో పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి పదవులు అందిస్తున్నారని తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా రావు చిన్నారావు పలు రాజకీయ పార్టీలలో అనేక పదవులు చేపట్టారని ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు తెలుసుకుంటూ సేవ చేసేవారిని నాయకులు కొనియాడారు అనంతరం ఎంపీటీసీలు మెరుగు ఎల్లాజీ, గోగు బుజ్జి, బొందు రాంబాబు, ఉప్పాడ గ్రామ కమిటీ అధ్యక్షుడు గంటా శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్ పలువురు నాయకులు చిన్నారావును సన్మానించారు

## ఆటో యూనియన్ అధ్యక్షుడిగా కోన శ్యాం ప్రసాద్



యు కొత్తపల్లి ప్రజా భూమి

యు కొత్తపల్లి మండలం ఉప్పాడ శ్రీ కనకదుర్గ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా కోన శ్యాంప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఉప్పాడలో ఉన్న 450 మంది ఆటో డ్రైవర్ లంతా ఉప్పాడ లో ఉన్న యూనియన్ ఆఫీస్ వద్ద శ్యాంప్రసాద్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉప్పాడ నుంచి పిఠాపురం వైపుల, కాకినాడ వైపు. అద్దరపేట వైపు 3 వైపుల అధ్యక్షుడిగా శ్యాంప్రసాద్ ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు ఆటోడ్రైవర్లు శ్యాంప్రసాద్ నీ సాలువ కప్పి అభినందించారు.

## ఏలేరు వరదలపై అప్రమత్తంగా ఉండాలని సూచించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



ప్రజాభూమి ప్రతినిది.జగ్గంపేట.

జగ్గంపేట స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా ఏలేరు జలాశయం నిండుకుండలా మారిందని రోజు 2100 క్యూసిక్కులు నీరు దిగువ ప్రాంతానికి వదలడం జరుగుతుందని అదే 2500 క్యూసెక్కుల నీరు కిందకు వదిలితే కృష్ణవరం, ఎస్ తిమ్మాపురం, శృంగారాయుని పాలెం, భూపాలపట్నం, రాజుపాలెం గ్రామాల కు ముంపు వాటిల్లే ప్రమాదం ఉందని కాబట్టి ఈ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ముఖ్యంగా ముందు మనం చేపట్టిన బ్రిడ్జి పనులు ముంపు నివారించే పనులు మళ్లీ చేపట్టుకుని ఎత్తైన ప్రాంతాలకు పునరావాస కేంద్రాల ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పరంగా కూడా ఎమ్మార్వో గ్రామాల్లో దండోరా కూడా వేయించాలని కోరడం జరిగిందని కాబట్టి ఏలేరు పరివాహక గ్రామాల ప్రజలు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నానని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.

## కర్నూలు బస్సు ప్రమాదంలో రావులపాలెం వాసి మృతి



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం – శుక్రవారం తెల్లవారి జామున కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం, రావులపాలెం మండలం ఊబలంక గ్రామానికి చెందిన కొవ్వూరి శ్రీనివాస్ రెడ్డి (39) మృతి చెందారు. ఈయన క్రేన్ ఆపరేటర్ గా జీవనం సాగిస్తున్నారు. రెండు రోజుల క్రితం క్రేన్ పని నిమిత్తం హైదరాబాద్ కు వెళ్లి , అక్కడినుంచి బస్సు ప్రయాణంలో బెంగళూరు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఆయన కి భార్య లక్ష్మీ జ్యోతి గృహిణి, ఎనిమిదవ తరగతి చదువుతున్న కుమారుడు వెంకటరెడ్డి, మూడో తరగతి చదువుతున్న కుమార్తె దివ్య ఉన్నారు. ఈయన మరణ వార్త తెలియడంతో రావులపాలెం ఆయన స్వగ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
శనివారం 25, అక్టోబర్ 2025

# డ్రగ్స్, గంజాయి సమస్యను అరికట్టడంలో అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాలి: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి

డ్రగ్స్ మరియు గంజాయి సమస్యను అరికట్టడంలో అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మాదకద్రవ్యాలు మరియు గంజాయి నియంత్రణ చర్యలు- అవగాహన కార్యక్రమాల సమీక్షకు సంబంధించి ఎన్సిఓఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్) జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతా కోసం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సామాజిక సంక్షేమ శాఖ (ఎన్ఎంబిఏ), డిఎంహెచ్ఓ, జిజిహెచ్ సూపరింటెండెంట్, ఎక్సైజ్ శాఖ, డిఈఓ, ఆర్ఐఓ, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ విభాగం అందరూ కలిసి విద్యార్థులు ప్రజలలో ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972, కోడ్ గురించి, అలాగే డ్రగ్స్ గంజాయి ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని





ఆదేశించారు. డీ-అడిక్షన్ సెంటర్, ప్రిజన్ వార్డ్ లను బలంగా ఏర్పాటు చేయాలని, డ్రగ్ వ్యసన బాధితుల పునరావాసానికి సమర్థవంతంగా పనిచేయాలని డిఎంహెచ్ఓ మరియు జిజిహెచ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు. మున్సిపల్, పంచాయతీ అధికారులు తమ పరిధిలోని విడిచి పెట్టబడిన అనుమానాస్పద ప్రదేశాలను పర్యవేక్షించాలన్నారు. మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలు జరగకుండా చూడాలని సూచించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ నిధులను (ఎన్ఎంబిఏ) డ్రగ్స్, గంజాయి అవగాహన కార్యక్రమాల కోసం సక్రమంగా పారదర్శకంగా ఉపయోగించాలని వికలాంగుల సంక్షేమ శాఖ ఏడిని ఆదేశించారు. ఆయా కార్యక్రమాల నిర్వహణలో జిల్లా ఎస్పీతో సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. వాహనాల తనిఖీలను మరింత బలోపేతం చేసి, డ్రగ్స్, గంజాయి రవాణాను నిరోధించడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలని డిటిసిని ఆదేశించారు. డిఎంహెచ్ఓ తమ పరిధిలోని పిహెచ్సిలు, ఆశా వర్కర్లు ఏఎన్ఎంల ద్వారా ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కోడ్ విస్తృత ప్రచారం కల్పించాలని, గ్రామీణ స్థాయిలో ప్రజల్లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన పెంపొందించాలన్నారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో కలిసి పనిచేయాలని, డ్రగ్స్, గంజాయి సమస్యను అరికట్టడంలో ప్రభుత్వ-ప్రజా భాగస్వామ్యం అత్యంత అవసరమని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంత బాబు, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, డిటిసి వీర్రాజు, పిడి నేషనల్ హైవే తరుణ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.రామమోహన్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, డివిఈవో వెంకటరమణ నాయక్, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డీఈవో ప్రసాద్ బాబు, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎఫ్ఆర్ఓ శివరాం, జిజిహెచ్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, జిల్లా సిరికల్చర్ అధికారి విజయకుమార్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు మున్సిపల్ కార్మికుల సమస్యల ఏకరువు

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:



గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు స్థానిక మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెట్టారు. ఈ మేరకు చెత్త సేకరణ కోసం కొత్తగా సమకూర్చిన ట్రాక్టరును మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. గుంతకల్లు మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు గత మూడు సంవత్సరాలు నుండి చెప్పులు, యూనిపాం, నూనె, బ్లౌజులు సరఫరా చేయడం లేదన్నారు. గతంలో పట్టణ విస్తరణ జరగకముందు మున్సిపాలిటీలో 240 మంది పారిశుధ్య కార్మికులు పనిచేసేవారన్నారు. ప్రస్తుతం పట్టణం భారీగా విస్తరించిన కారణంగా వార్డులు పెరిగి రోడ్లు, డ్రైనేజీలు కూడా కూడా పెరిగాయన్నారు. అయితే కార్మికులు మాత్రం 160 మంది మాత్రమే ఉన్నారన్నారు. పని ఒత్తిడితో అనారోగ్యానికి గురవుతున్నామని కార్మికులు ఎమ్మెల్యే వద్ద విచారం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య చర్యలకు మరో 150 మంది కార్మికులు అవసరమవుతారని వారు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అలాగే చెత్త సేకరణకు కొత్తగా సమకూర్చిన ట్రాక్టర్ నిర్వహణకు డ్రైవర్లు, కార్మికులు కూడా లేని పరిస్థితి అన్నారు. సమాన పనికి సమాన వేతనం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకు పర్మిట్ చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాకే నాగరాజు, జగదీష్, మున్సిపల్ యూనియన్ నాయకులు నరసయ్య, రంగనాయకులు, సామిల్, తిమ్మప్ప, హనుమంతు, సురేష్, మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## పులమతి గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే పి ఎస్.

ప్రజా భూమి, లేపాక్షి



మండల పరిధిలోని పులమతి గ్రామ సచివాలయాన్ని హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ అధికారిక వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వీరయ్య మాట్లాడుతూ, సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలన్నారు. సచివాలయానికి సమస్యలపై వచ్చే రైతులకు, ప్రజలకు తగిన సూచనలు, సలహాలను అందజేయాలన్నారు. మీ పరిధిలో సమస్యలు పరిష్కారమయ్యే విధంగా ఉంటే వాటిని పరిష్కరించి పంపాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత కూడా మీపై ఉందన్నారు. పంచాయతీ పరిధిలో సమస్యలను కార్యదర్శి దుర్గయ్యను అడిగి తెలుసుకున్నారు. కార్యదర్శి సచివాలయ సిబ్బందితో కలిసి మెలిసి ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. సీజనల్గా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సచివాలయ సిబ్బందికి సూచించారు.

## 7,10 వ తరగతి విద్యార్థులు ఈఈఎంటి ఆన్లైన్ పరీక్షకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాభూమి, ఆలూరు ప్రతినిధి (చిప్పగిరి):

ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశా లల్లో ఏడో తరగతి, పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈఈఎంటీ ఆన్లైన్ పరీక్ష కోసం నవంబరు 14వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కర్నూలు జిల్లా, ఆలూరు నియోజకవర్గం, చిప్పగిరి మండల విద్యాశాఖాధికారి -1 ఎం. సావిత్రి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిలిమ్స్, మెయిన్స్ దశల్లో జరిగే పరీక్షల్లో ప్రిలిమ్స్ పరీక్షను..పాఠశాల వద్ద గానీ ఇంటి వద్ద గానీ ఆన్లైన్లో రాసుకోవచ్చున్నారు. మెయిన్స్ పరీక్ష మాత్రం 13 ప్రధాన కేంద్రాల్లో రాయాల్సి ఉంటుంద న్నారు. పదో తరగతి విద్యార్థులు రాసే పరీక్షలో రాష్ట్ర స్థాయిలో తొలి మూడు స్థానాల్లో నిలిచిన వారికి రూ.30 వేలు, రూ.25 వేలు, రూ.20 వేలు చొప్పున నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఏడో తరగతి విద్యార్థులు రాసే పరీక్షలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి వరుసగా రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు నగదు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో జరిగే పరీక్షలో పదో తరగతి విద్యార్థులు రాసే పరీక్షకు సంబంధించి వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచిన వారికి రూ.8 వేలు, రూ.6 వేలు, రూ.4 వేలు చొప్పున, ఏడో తరగతి పరీక్ష రాసే వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధిం చిన వారికి వరుసగా రూ.5 వేలు, రూ.4 వేలు, రూ.3 వేలు చొప్పున నగదు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే మండల స్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి మెమొంటో, ప్రశంసాపత్రం అందజేయడం జరుగుతుందన్నారు.

## చిప్పగిరిలో డ్రైడే పాటించిన పీహెచ్ సి వైద్య సిబ్బంది

ప్రజాభూమి, ఆలూరు ప్రతినిధి (చిప్పగిరి):

కర్నూలు జిల్లా, ఆలూరు నియోజకవర్గం, చిప్పగిరి మండల కేంద్రంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారులు, సిబ్బంది శుక్రవారం డ్రైడేను పాటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని భోగేశ్వర స్వామి ఆలయం వద్ద ర్యాలీ నిర్వహించి ప్రజలకు పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. నీటిని నిల్వచేసే పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడం ద్వారా దోమలు నిల్వ ఉండకుండా ఉంటాయన్నారు. అలాగే వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే శుక్రవారం ప్రపంచ పోలియో దినోత్సవం కావడంతో పుట్టిన ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ సి కమ్యూనిటీ హెల్త్ ఆర్గనైజర్ (సిహెచ్ఓ) వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్వైజర్ కె. చంద్రకళ, ఏఎన్ఎం వి. శాంతకుమారి, ఆశా కార్యకర్తలు కవిత, రాధ, జమ్మలమ్మ, మస్తానమ్మ, అనంతలక్ష్మి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ రద్దీని అధిగమించేందుకు ప్రజల సహకారంతో చర్యలు చేపడదాం..!

### - పోలీస్ అవుట్ పోస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

నిత్యం రద్దీగా ఉండే గుంతకల్లు పట్టణంలోని ట్రావెలర్ బంగ్లా ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు ఇక్కడి వ్యాపారుల సహకారంతో కృషి చేస్తామని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ఈ మేరకు ట్రావెల్స్ బంగ్లా ప్రాంతంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను కొంతమేర తీర్చేందుకుగాను పోలీసు శాఖ ఇక్కడ పోలీసు అవుట్ పోస్ట్ ను ఏర్పాటు చేసింది. శుక్రవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చేతుల మీదుగా ఈ పోలీస్ ఔట్ పోస్టు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైల్వే కాలనీ సమీపంలో ఉన్న ట్రావెల్స్ బంగ్లా ప్రాంతం నిత్యం రద్దీగా ఉంటూ ప్రజలకు ట్రాఫిక్ సమస్య ఎదురవుతోందన్నారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో చేపలు, మాంసం దుకాణాలు అధికంగా ఉండడంవల్ల నిత్యం ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతోందన్నారు. ఎలాగైనా ఈ సమస్యను పరిష్కరించాలని ఈ ప్రాంత వార్డు టిడిపి ఇంచార్జి అంజి తన దృష్టికి తెచ్చారన్నారు. తన దృష్టికి తేవడమే కాకుండా సమస్య పరిష్కారం అయ్యేందుకు అవుట్ పోస్టు ఏర్పాటు చేసే వరకు పట్టుబట్టిన విక్రమార్కుడిలా తన వెంటబడి సాధించుకున్నందుకు వార్డు టిడిపి ఇంచార్జి అంజి కృషిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. కసాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం కూడా నిత్యం భక్తుల తాకిడితో రద్దీగా ఉంటోదన్నారు. ప్రత్యేక మాసాల్లో ఆంజనేయ స్వామిని దర్శించుకునేందుకు ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి వేల సంఖ్యలో భక్తులు వస్తుండడంతో అక్కడ కూడా రద్దీ ఎక్కువగా ఉంటోందన్నారు.కసాపురం దేవస్థానంలో కూడా భక్తుల రద్దీకి అనుగుణంగా అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయన్నారు. ఇందుకు కసాపురం గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే గుంతకల్లు మీదుగా మద్దికెర, పత్తికొండ, కర్నూలు వైపు వెళ్లే బస్సుల రాకపోకలకు కసాపురం రోడ్డులో రైల్వే బ్రిడ్జి ఎత్తు



తక్కువగా ఉండడంతో నిత్యం ఈ మార్గంలో బస్సుల రాకపోకలకే కాదు వాహనదారులకు కూడా తీవ్ర ఇబ్బందిగా ఉందన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు గాను రైల్వే బ్రిడ్జి ఎత్తును పెంచడంతో పాటు రోడ్డు వెడల్పు చేసేందుకు కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. త్వరలోనే ఈ పనులకు టెండర్లను ఆహ్వాని ఆహ్వానించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు గుంతకల్లు టిడిపి ఇంచార్జి గుమ్మనూరు నారాయణస్వామి,గుంతకల్లు సింగిల్ విండో అధ్యక్షుడు తలారి మస్తానప్ప, గుంతకల్లు ఒకటవ, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ల సిఐలు మనోహర్, మస్తాన్, పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్లకు రెవెన్యూ కోర్టులో తప్పక న్యాయం లభిస్తుంది : ఆర్డీవో మహేష్

ప్రజాభూమి, ధర్మవరం

సీనియర్ సిటిజనులకు రెవెన్యూ కోర్టులో తప్పక న్యాయం చేకూరుతుందని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ధర్మవరం పట్టణం లోనికోటకు చెందిన గుంజర లక్ష్మమ్మ కూతురైన లక్ష్మీదేవికి స్థలాన్ని దానవిక్రయం చేసి, బాగోగులు చూసుకోకపోవడంతో ఎన్నో సమస్యలను, మానసిక బాధలను అనుభవించిన తల్లి గుంజర లక్ష్మమ్మ కు చివరకు ఆర్డిఓ మహేష్ న్యాయం చేకూర్చారు. ఈ సందర్భంగా ఆర్డీవో మహేష్ మాట్లాడుతూ.. గుంజల లక్ష్మమ్మ (భర్త లేట్ గుంజర నారాయణస్వామి) అనే తల్లి కు ముగ్గురు కూతుర్లు ఒక కుమారుడు గలరు తెలిపారు. ఇందులో రెండవ కుమార్తె అయిన లక్ష్మీదేవికి దాన విక్రయం కింద సర్వే నెంబర్ 596-1, విస్తీర్ణం 59.50 సెంట్ల స్థలాన్ని ఇచ్చి, తన బాగోగులు చూడాలని తెలిపింది. అందుకు అంగీకరించిన లక్ష్మీదేవి కొన్ని రోజులు బాగానే చూసుకుందని, అనంతరం తల్లికి అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టడం వలన, ఆ బాధలు తాళలేక ఫిబ్రవరి 5వ తేదీన ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. తదుపరి ఈ ఫిర్యాదును సీరియస్గా తీసుకొని పలుమార్లు కుటుంబ సభ్యులతో విచారణ జరపడం జరిగిందని, అనంతరం తల్లిని ఇబ్బందులకు గురి చేసింది వాస్తవం కావడంతో శుక్రవారం నాడు రెవెన్యూ కోర్టు ద్వారా కుమార్తె లక్ష్మీదేవికి ఇచ్చిన దాన విక్రయం స్థలమును తిరిగి తల్లి గుంజల లక్ష్మమ్మకు అప్పగిస్తూ సీనియర్ సిటిజన్ యాక్ట్ ప్రకారం ఉత్తర్వులను జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా





బాధితురాలు గుంజర లక్ష్మమ్మ, మనవడు మహేష్ మాట్లాడుతూ.. ఇటువంటి న్యాయం మాకు జరగడం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, భవిష్యత్తులో మాలాంటి వారికి కూడా ఇలాంటి న్యాయం జరగాలని వారు తెలిపారు. రెవెన్యూ కోర్టులో ఇంత త్వరగా మాకు న్యాయం జరగడం పట్ల ఆర్డిఓ మహేష్ కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎన్.ఎస్.పి.ఆర్.లో ఘనంగా ఐక్యరాజ్యసమితి దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




పట్టణంలోని ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్, రాజనీతి శాస్త్రం, రసాయన శాస్త్ర విభాగాలు సంయుక్తంగా ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. వెంకటేశులు మాట్లాడుతూ, అంతర్జాతీయ తగాదాలను శాంతియుతంగా పరిష్కరించడంలో, దేశాల మధ్య స్నేహ సంబంధాలను పెంపొందించడంలో ఐక్యరాజ్యసమితి కృషి అభినందనీయమన్నారు. యుద్ధం పేరుతో దేశాల మధ్య ఏర్పడే పలు తగాదాల వల్ల ఎంతో ఆస్తి నష్టం, ప్రాణనష్టం సంభవించడం విచారకరమన్నారు. ప్రపంచ దేశాల మధ్య ఆర్థిక, సామాజిక అభివృద్ధికి, మానవ హక్కుల పై సమిష్టికి ప్రపంచ దేశాలు ఏర్పాటు చేసుకున్న ఈ ఐక్యరాజ్యసమితిని 1945 అక్టోబర్ 24న స్థాపించారన్నారు. ప్రతి సంవత్సరం ఇదే రోజున ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగపు అధ్యాపకులు డా. రవి నాయక్, రసాయన శాస్త్ర అధ్యాపకులు పి. కళావతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎస్. రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ బి. నరసింహులు పాల్గొన్నారు.

## జగన్ విమర్శలకు నిరసనగా....

### లేపాక్షిలో మాజీ సీఎం జగన్ దిష్టిబొమ్మ దగ్ధం.

ప్రజా భూమి, లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షిలో తెలుగుదేశం పార్టీ కన్వీనర్ అభిలాష్, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో జగన్ విమర్శలకు నిరసనగా జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణను విమర్శించే హక్కు జగన్కు లేదన్నారు. జగన్ గురివింద నీతులు వల్లిస్తున్నారన్నారు. తాను చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఎమ్మెల్యే బాలయ్య పై విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రజా సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీకి వెళితే మీరు ఇంట్లో కూర్చుని బాలయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. జగన్కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, వెంటనే బాలయ్య కు జగన్ క్షమాపణలు చెప్పాలని పేర్కొన్నారు. అనంతరం జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో టిడిపి నేతలు సూర్య ప్రకాష్, శ్రీరామ్ రెడ్డి, శివశంకర్, అరుణ మ్మలతోపాటు అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా వైద్యాన్ని కూటమిప్రభుత్వం ఖూనీ చేసింది

## పేదల కల జగనన్న తోనే సాధ్యం - పోస్టర్లు ఆవిష్కరించి న వైయస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

మెడికల్ కళాశాలల్లో ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానాన్ని అడ్డుకునేందుకు అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో 28వ తేదీన ప్రజా ఉద్యమం చేపట్టనున్నట్లు వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్నపల్లెకిషోర్, మాజీ చైర్మన్ రసూల్, మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, లు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం భాకరాపురం లోని జగన్ క్యాంప్ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలుతో కలిసి వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూడాక్టర్ కావాలనే పేద ప్రజల కలను నిజం చేసేందుకు జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలు నిర్మించడం జరిగిందన్నారు. కక్ష సాధింపు తో కూటమి ప్రభుత్వం వారి బినామీ అయిన ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడం దుర్మార్గమని వారన్నారు. ప్రజలకు ఉచితంగా అందాల్సిన నాణ్యమైన వైద్యాన్ని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పూర్తిగా ఖూనీ చేసిందని వారన్నారు. వెనకబడిన వర్గాలు వారు అభ్యున్నతి సాధించాలని



సంకల్పంతో ఒకవైపు వైద్యం,విద్యను జగన్మోహన్ రెడ్డి తీసుకురావడంతో పాటు, ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించాలని ఒక మంచి ఉద్దేశంతో ఈ రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఒక రాజకీయ కక్ష తో, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి అయితే వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి కి మంచి పేరు వస్తుందని దురుద్దేశంతోను చంద్ర బాబు బినామీలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం వారికి ఈ మెడికల్ కాలేజిలను కట్టబెట్టడం కోసమే వైద్య కళాశాలలను ప్రవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారనీ వారు ఆరోపించారు. వై.యస్. జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన 17 మెడికల్ కాలేజీలను, ప్రవేటీకరణకు వ్యతిరేకంగాఈ నెల 28న అన్ని వర్గాల ప్రజలభాగస్వామ్యంతో ర్యాలీగా తహశీల్దారులకు వినతిపత్రాలు అందజేయాలని పిలుపునిచ్చారు. ఈ అంశంపై ఇప్పటికే నిర్వహి స్తున్న సంతకాల సేకరణ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోం దన్నారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని ప్రభుత్వంపై తమ నిరసన తెలియజేస్తున్నారన్నారు. ఈ నెల 28న నిర్వహించే ప్రజా ఉద్యమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైద్యాన్ని అమ్ముకునేలా చంద్రబాబు పాలన ఉందని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న వైద్య కళాశాలలను చంద్రబాబు ప్రైవేటుపరం చేస్తున్నారని మండిపడ్డారు. అడ్రస్ లేని కంపెనీలకు విలువైన భూములను కట్టబెడుతున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వ నిర్ణయాలతో రాష్ట్రంలో వైద్య రంగం ఊపిరి తీస్తున్నారని పీహెచ్సీ వైద్యుల సమ్మెతో గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలు బంద్ అయ్యాయని, ఆరోగ్యశ్రీ సేవల నిలిపివేతతో కార్పొరేట్ ఆస్పత్రుల్లో పేదలకు వైద్యం అందకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్చార్జ్ వివేక్, రిషికేశవరెడ్డి, చంద్రమౌళి, ఫక్రుద్దీన్, కౌన్సిలర్ బొగ్గిటి పురుషోత్తం,కనక, ఫైర్ రామకృష్ణ, రాజశేఖర్, సంపత్, కార్తీక్, వీరారెడ్డి, నూరుల్లా, కోళ్ల భాస్కర్, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, నాగరాజు, ఆర్ సి డి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్రరెడ్డి, శ్రీరాములు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు ,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్రానికి కొత్త దిశ! జి. ఈశ్వరయ్య ఎన్నికతో భద్రంపల్లె పేరు మళ్లీ వెలుగులోకి!

## కడపలో 28వ తేదీ జరగనున్న అభినందన సభకు ఆహ్వానం - పార్టీ శ్రేయోభిలాషులందరూ హాజరుకావాల

ప్రజా భూమి తొండూరు:

సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కొత్త కార్యదర్శిగా ఎన్నికైన జి. ఈశ్వరయ్యకు పులివెందుల ఏరియా సమితి తరఫున హృదయపూర్వక అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఏరియా సమితి నాయకులు ఫోన్ ద్వారా ఈశ్వరయ్యను అభినందిస్తూ ఆయన భవిష్యత్తు రాజకీయ ప్రయాణానికి శుభాకాంక్షలు తెలిపారు. సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి బి. వెంకట రాములు మాట్లాడుతూ, ఈశ్వరయ్య కడప జిల్లా తొండూరు మండలం భద్రంపల్లె గ్రామానికి చెందిన బాలమ్మ–ఓబన్న దంపతుల కుమారుడు అని పేర్కొన్నారు. ప్రాథమిక విద్యను ప్రొద్దుటూరు అన్నమ్మ హాస్టల్లో, ఇంటర్‌ను కడప రామకృష్ణ కాలేజీలో, డిగ్రీని కడప ఆర్ట్స్ కాలేజీలో, పీజీని ఎస్.వి. యూనివర్సిటీ (తిరుపతి)లో, లా విద్యను కడప బసవతారక లా కాలేజీలో పూర్తి చేశారని వివరించారు. విద్యార్థి దశలోనే ఆయన విద్యార్థి ఉద్యమాల వైపు ఆకర్షితుడై ఏఐఎస్ఎఫ్లో జిల్లా ప్రధాన కార్యదర్శి నుండి రాష్ట్ర అధ్యక్షుడిగా, జాతీయ కార్యదర్శిగా ఎదిగారు. అనంతరం ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జాతీయ ఉపాధ్యక్షునిగా పనిచేస్తూ యువజన, నిరుద్యోగ




సమస్యలపై నిస్వార్థ పోరాటాలు నిర్వహించారు. జిల్లా స్థాయిలో మూడు సార్లు సిపిఐ కడప జిల్లా కార్యదర్శిగా పనిచేసిన ఈశ్వరయ్య పేదల గృహాల కోసం, రేషన్ కార్డులు, పెన్షన్లు, మౌలిక వసతుల కోసం నిరంతర ఉద్యమాలు చేశారు. నీటిపారుదల ప్రాజెక్టులు, కడప ఉక్కు పరిశ్రమ అభివృద్ధి, కరోనా సమయంలో సేవా కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించారు. అలాగే సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యునిగా, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ ముందుండి పోరాడారు. ఇటీవల చండీగఢ్‌లో జరిగిన సిపిఐ 25వ జాతీయ మహాసభల్లో ఆయన జాతీయ సమితి సభ్యునిగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బుర్రి ఈశ్వరయ్య, సింహాద్రిపురం మండల కార్యదర్శి అమీర్ భాష పాల్గొన్నారు.

# పరవళ్ళు తొక్కుతూ ప్రవహిస్తున్న పెన్నా నది పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

## -ఒంటిమిట్ట, సిద్ధవటం, సీఐ టి బాబు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



సిద్ధవటం భారీ వర్షాల నేపథ్యంలో ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు సిద్ధవటం పెన్నమ్మ ఉగ్రరూపం దాల్చింది పెన్నా నదిలో చేపల వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు ఈ సందర్భంగా మండల ఒంటిమిట్ట సీఐ టి బాబు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఎగువ ప్రాంతాలలో కురిసిన భారీ వర్షాలకు పెన్నా నదిలో వరద నీరు భారీగా చేరుతున్నాయని చేపల వేటకు వెళ్లే జాలర్లు పెన్నా నదిలో చేపల వేటకు వెళ్ళద్దని హెచ్చరికలు జారీ చేశామని లోకాజ్వే, సమీపాన ఇరువైపులా పటిష్టమైన పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశామని హై లెవెల్ వంతెన వద్ద ఎవరు ఉండవద్దని తెలిపారు లోతట్టు గ్రామాలైన జ్యోతి, వంతాటిపల్లి, ఆకుల వీధి, గాండ్లపాలెం, తదితర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా విపత్తు సంభవిస్తే సమాచారం తెలపాలని ఆయన సూచించారు పెన్నా పరివాహ ప్రాంతాల్లో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే సమాచారం తెలపాలని వర్షాల కారణంగా గ్రామాల్లో ఉండే కుంటలు, చెరువుల వద్దకు ఎవరు వెళ్లవద్దని పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని మండల ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై మహమ్మద్ రఫీ స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# పెన్నాలో మహిళ ఆచూకీ కోసం విస్తృతంగా గాలింపు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



సిద్ధవటం పెన్నా నదిలో మహిళ ఆచూకీ కోసం గత,3 రోజులుగా గాలింపు చర్యలు చేపట్టిన ఆచూకీ లభ్యం కాలేదు సిద్ధవటం మండలంలోని దేగన వాండ్లపల్లి గ్రామానికి చెందిన పెసల అమ్మన్ని (56) గురువారం మధ్యాహ్నం నుండి కనిపించకపోవడంతో పెన్నా నదిలో గల్లంతు అయినట్లు అనుమానస్పదంతో ఫైర్ పోలీస్ సిబ్బంది గజ ఈత గాండ్లతో గాలింపులు చేపట్టిన ఆచూకీ లభ్యం కాలేదు శుక్రవారం మాచుపల్లి, సంటి గారి పల్లి, మూలపల్లి, సిద్ధవటం పెన్నా పరివాహ ప్రాంతాలలో గాలింపులు చేపట్టిన ఆచూకీలభ్యం కాలేదు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు

# మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

## -వాహనాల తనిఖీ డిఎస్పి మురళి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని పూలంగళ్ల సర్కిల్ వద్ద శుక్రవారం డీఎస్పీ మురళి నాయక్, ట్రాఫిక్ సీఐ హాజీవల్లి సిబ్బందితో కలసి శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా డిఎస్పి మురళి మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా మైనర్లకు వారి తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు. లైసెన్సు పొందకుండా వాహనాలు నడిపితే అటువంటి వారిపై కఠిన చర్య తీసుకోవ డంతో పాటు జరిమానా విధించడం జరుగుతుంద న్నారు. అనంతరం ఆయన వాహనాలకు సంబంధిం చిన లైసెన్సులను పత్రాలను పరిశీలించారు. లైసెన్సులు లేని వారిపై జరిమానాలు విధించారు.

# అరుణాచలం గిరి ప్రదర్శనకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

ప్రజాభూమి,పులివెందుల



కార్తీకమాసంలో పులివెందుల డిపో నుంచి అరుణాచలం క్షేత్ర గిరి ప్రదక్షణకు ప్రత్యేక బస్సుల ను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు . అక్టోబర్ 26వ తేదీన, నవంబర్ నెల 02,09, 16 తేదీలలో పులివెందుల నుండి ఉదయం 07:00 గంటలకు అరుణాచలం క్షేత్రానికి బస్సు బయలుదేరుతుందని డిఎం తెలిపారు. నవంబర్ 4వ తేదీ కార్తీక పౌర్ణమి రోజున ఉదయం 07:00 గంటలకు పులివెందుల డిపో నుండి ప్రత్యేక బస్సు అరుణాచల క్షేత్రానికి నడుపుతున్నట్లు వివరించారు. పులివెందుల నుండి అరుణాచల క్షేత్రానికి సూపర్ లగ్జరీ బస్సుకు రానుపోను చార్జీ 1200 రూపాయలుగా నిర్ణయిం చినట్లు ఆయన తెలిపారు. అలాగే కార్తీక మాసంలో ప్రతి సోమవారం అక్టోబర్ నెలలో 26వ తేదీ నవంబర్ నెలలో 02,09 మరియు16వ తారీకు లలో ఉదయం 6:30 గంటలకు శ్రీశైలానికి ఒక స్పెషల్ సర్వీస్ అల్ట్రా డీలక్స్ ఏర్పాటుచేశామని, రాను పోను చార్జీ 1280 రూపాయలు నిర్ణయించి నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలంటూ విద్యార్థుల ఆందోళన

ప్రజా భూమి ఒంటిమిట్ట:



భాకరాపేట–సిద్ధవటం ప్రధాన రహదారిపై వాహనాలు అతివేగంగా నడిపే ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాలు నివారించేందుకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు పోలీస్ పటాలయ సమీపంలో శుక్రవారం విద్యార్థులు ఆందోళన చేపట్టి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా టిడిపి అసెంబ్లీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ, పల్లె ప్రాంతాల నుండి బస్సుల్లో వచ్చే విద్యార్థులు రహదారి దాటేటప్పుడు ప్రమాదాల భయం ఉందని, తక్షణమే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ నీటమునిగిన దృశ్యం పూర్వం ఉన్న పంట కాలువల కబ్జాలే కారణం చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి వైస్సార్సీపీ జిల్లా కార్యదర్శి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ చెరువును తలపించేలా మారింది బస్టాండ్ లోకి ప్రయాణికులు రావాలన్నా నానా అవస్థలు పడుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మి నారాయణరెడ్డి మాట్లాడుతూ గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ మొత్తం నీటితో నిండిపోయింది. ఈ పరిస్థితికి కారణం పూర్వం ఈ ప్రాంతం మొత్తం వరి మగాని ఉండగా, ఇప్పుడు ఆ భూభాగంలో అనధికారికంగా నిర్మాణాలు చేసిన టీడీపీ నాయకులు అక్రమ కట్టడాలే కారణమన్నారు. పూర్వం ఈ ప్రాంతం నుండి వర్షపు నీరు వెళ్లడానికి ఉన్న 22 అడుగుల వెడల్పైన పంట కాలువను కబ్జా చేసి, దాని మీద గదులు, కాంప్లెక్సులు నిర్మించడం వల్ల నీరు వెళ్లే మార్గం పూర్తిగా మూసుకు పోయింది దీని కారణంగా రంగసముద్రం పంచాయతీ పరిధిలోని రెడ్డినగర్, గిరినగర్ మరియు పరిసర ప్రాంతాల నుండి వచ్చే వర్షపు నీరు ఇప్పుడు ఆర్టీసీ బస్టాండ్ నిలిచిపోయాయి. క్రితం ఇదే సమస్యపై కడప కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మరియు ఆర్డీవో చంద్రమౌళికి వినతిపత్రాలు అందజేసినా, ఎటువంటి స్పందన రాలదని పేర్కొన్నారు. ఇప్పుడైనా అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలన్నారు.

# అయ్యప్ప స్వామి భక్తులకు భిక్ష ఏర్పాటు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామి భక్తులకు చవ్వా సుదర్శన్ రెడ్డి, సరళదేవి లు గురువారం మధ్యాహ్నం భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చవ్వా సుదర్శన్ రెడ్డి కి దుశాలవాతో ఘనంగా సత్కరించారు. ముందుగా చవ్వా సుదర్శన్ రెడ్డి దంపతులు అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప మాల ధరించిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కార్తీక మాసంలో కఠిన దీక్ష చేస్తున్న అయ్యప్ప,శివమాల ధరించిన భక్తులకు భిక్ష ఏర్పాటు చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. అలాగే రాత్రి పులివెందుల అయ్యప్ప భక్తమండలి సభ్యులచే అయ్యప్ప, శివ భక్తులకు అల్పాహార భిక్ష ఏర్పాటు చేశారు.

# కర్నూలు బస్సు దుర్ఘటన దురదృష్టకరం

## -కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ సభ్యులు అన్వర్

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కర్నూలు జిల్లా, కల్లూరు మండలం, చిన్నటేకూరు వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు దగ్ధమై 20 మంది ప్రయాణికులు సజీవ దహనం కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి సభ్యులు అన్వర్ విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి చనిపోయిన వారికి ప్రభుత్వము, బస్సు యాజమాన్యం పరిహారం చెల్లించాలని అన్వర్ విజ్ఞప్తి చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మృతుల కుటుంబాలకు ఎక్స్గ్రేషియో ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ, చనిపోయిన వారి ఆత్మలకు శాంతిని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు. తరచు ఏదో ఒక రకంగా ప్రైవేట్ ట్రావెల్స్ ప్రమాదానికి గురవుతున్న సంఘటనలు బాధ కలిగిస్తున్నాయని, బస్సుల ఫిట్నెస్ తదితర అంశాలపై రవాణా శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, బస్సులకు పర్మిషన్లు ఇవ్వాలని ఆయన కోరారు.

# ఆలయ అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిది

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కడప జిల్లా పోరుమామిళ్ల మండలం బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి సమేత శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవస్థానం మరి యు ట్రస్ట్ కి సిగం శెట్టి శ్రీవాణి కార్తీక మాసం సందర్భంగా దేవస్థా నానికి అమ్మవారికి వెండి కిరీటం వితరణ చేయడం జరిగింది వారికి ఆలయ అర్చకులు ప్రధాన కార్యదర్శి కె. మధు శర్మ ఆలయ గౌరవ మర్యాదలతో ఆహ్వానాన్ని అందించి అమ్మవారికి కుంకుమార్చానలో పూజాది కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది శాలువతో సత్కరించి వేదమంత్రాలతో ఆశీర్వచనం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ధర్మకర్త కె. సత్యనారాయణరెడ్డి, ద్వారకచర్ల విజయభాస్కర్ రెడ్డి, గొంగల్ రెడ్డి రామిరెడ్డి, చిల్లేకాంపల్లి నాగేశ్వర్ రెడ్డి, ఆలమూరి మురళి, చిన్ని సునీల్ శ్రేష్టి, కె. శ్రీను కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# చూసి చూడనట్లు వదిలేస్తున్న ఆర్ అండ్ బి అధికారులు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల గవర్నమెంట్ కాలేజీ క్లబ్ మధ్యలో నిర్మించుచున్న డ్రైనేజీ కాలువ క్వాలిటీ లేని గోడలు నిర్మించడం వల్ల ఉన్నపలంగా రాత్రి పడిన వర్షానికి కృంగిపోయింది అని ఆలిండియా హ్యూమన్ రైట్స్ సెక్రెటరీ ఫణి రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి ఐరన్ రాడ్స్ వేయకుండా తన పని తను చేసుకొని పోతున్న కాంట్రాక్టర్, చూసి చూడనట్లు పోతున్న అధికారులు మరి ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న అధికారులు వాళ్ళ విధి నిర్వహణలో ఎటువంటి క్వాలిటీ కంట్రోల్ చూడకుండా ఆఫీసులోనే కూర్చొని ఫైల్ మీద సంతకం చేసే ఆర్ అండ్ బి అధికారులు అయిపోయారు. మరి సంబంధిత అధికారులు ఏ విధంగా స్పందిస్తారో. అంబేద్కర్ దగ్గర నుంచి డ్రైనేజీ కాలువ నిర్మించారు కొంత దూరము వరకు మరి అది కూడా ఏ విధమైన క్వాలిటీ ఉంటుందోనని ప్రజలు భయాందోళనతో ఉన్నారు .కనీసం కింద కానీ సైడ్ వాల్ కానీ ఎటువంటి ఐరన్ రాడ్ వేయకుండా నిర్మించడం ఎంతవరకు సమంజసం పది రోజులకే ఈ విధంగా గోడ పడిపోవడం. మరి కాంట్రాక్టర్కు అనుభవం లేదా అధికారులకు అనుభవము లేదా ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి అధికారులు కాంట్రాక్టర్ పైన తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ కోరుతున్నారు .

# నిమ్మ తోట నీట మునిగిందని రైతు ఆవేదనా

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో నిమ్మతోటకు వర్షపు నీరు ప్రవహించి పంటకు నష్టం కలిగించని బొజ్జ గురప్ప, పోరుమామిళ్ల మండలం పరిధిలోని సర్వే నంబరు 205 లో నిమ్మ తోటను సాగు చేస్తున్నారు. ఈ నిమ్మ తోటను గత ఐదు సంవత్సరాలుగా శ్రమించి, ఎంతో కష్టం చేసి సాగుచేస్తూ వస్తున్నాను. నా కుటుంబం మొత్తం ఈ తోట మీదనే ఆధారపడి జీవనం కొనసాగిస్తోంది. కానీ,గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, రెడ్డి కొట్టాల చెరువుకు వెళ్లే కాలువ తూములు ఎత్తకపోవడంతో, ఆ నీరు సరిగా ప్రవహించకుండా, తిరిగి నా తోట వైపు ప్రవహించి తోట అంతా నీటితో నిండిపోయింది. ఫలితంగా నిమ్మ చెట్లు వేర్ల వరకు నీటిలో మునిగి, పంట నాశనమయ్యే పరిస్థితి ఏర్పడిందిదని రైతు ఆవేదన చెందారు.

# మైదుకూరులో ఘనంగా హేమంత్-ఉషా వివాహం



ప్రజాభూమి ఒంటిమిట్ట:

మైదుకూరు బద్రిపల్లెకు చెందిన పులి శ్రీనివాసులు గారి కుమార్తె సౌభాగ్యవతి ఉషా వివాహం, కొడతాల స్రవంత్ గౌడ్ గారి సోదరుడు హేమంత్ గౌడ్‌తో ఈనెల 23వ తేదీ రాత్రి ఘనంగా జరిగింది ఈ వేడుకకు రాజకీయ, సామాజిక రంగాల ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ముఖ్య అతిథిగా రాజంపేట నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ మేడా విజయ శేఖర్ రెడ్డి గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ రాష్ట్ర డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య గారు, కడప డిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ శ్రీ కొడతాల కాటమయ్య గారు, ఆయన కుమారుడు కొడతాల ప్రసాద్ గారు, ఒంటిమిట్ట మండలం ముఖ్య నాయకులు కూడా హాజరయ్యారు.

# మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ అడ్డుకుంటాం - కిలివేటి

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని వైయస్సార్సీపి కార్యాలయంలో సులూరుపేట మాజీ శాసనసభ్యులు కిలేవేటి సంజీవయ్య మాట్లాడుతూ, ఈనెల 28వ తేదీన ప్రజా ఉద్యోగం కార్యక్రమము జరుగుతుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సంబంధించి పార్టీ నాయకులు చేతుల మీదుగా పోస్టర్స్ ను ఆవిష్కరించారు. బడుగు బలహీన వర్గల ప్రజలు పెద్ద పెద్ద, చదువులు చదువుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఇష్టం లేకపోవడం వల్ల మెడికల్ కళాశాలలో ప్రైవేట కరుణ చేస్తున్నారు. గతంలో 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా పనిచేసినారు కానీ ఒక్క మెడికల్ కాలేజ్ కూడా తీసుకురావడానికి ప్రయత్నం చేయలేదు. ప్రభుత్వ పాఠశాలను కూడా పట్టించుకోలేదు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకొచ్చిన మెడికల్ కాలేజీ లను కట్టలేక తనకు సంబంధించిన వర్గాల వారికి ఈ మెడికల్ కాలేజీ లను అంటగట్టి వారి దగ్గర నుంచి పర్సెంటేజ్ రూపంలో డబ్బులు తీసుకోవాలని ఉద్దేశంతో జరుగుతుందని వారికి అంటగట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. మా ప్రభుత్వంలో ఆంగ్ల విద్యను ప్రభుత్వ పాఠశాలలో తీసుకొచ్చినప్పుడు వెనకబడిన వారికి ఆంగ్ల విద్య ఎందుకు అని హేళనగా మాట్లాడటం జరిగింది. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాల ప్రజలు మంచి చదువులు చదవాలని ఉద్దేశంతో వారికి పాఠశాలల్లో మంచి భవనాలను ఏర్పాటు చేయడం జరిగింది. కార్పొరేట్ పాఠశాలలలో డిజిటల్ బోర్డులు ద్వారా పిల్లలకు పాఠాలు బోధిస్తుంటారు, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో కూడా డిజిటల్ ప్యానెల్స్ సరఫరా చేసి వాటి ద్వారా పిల్లలకు పాఠాలు చెప్పడం వలన వారికి సులభతరంగా అర్థమయ్యే రీతిలో ఉంటుందని డిజిటల్ ప్యానెల్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, బడుగు బలహీన



వర్గాలకు సంబంధించిన వారు మంచి, మంచి చదువులు చదివి వారి కుటుంబాలను మంచి స్థితిలో ఉంచాలని ఉద్దేశంతో ఎన్నో సేవలు చేయడం జరిగిందని తెలియపరిచారు. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. రాజకీయంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ నీ అనగదొక్కాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా మా కు ప్రజలు అండ దండాలు మాకు ఉన్నాయని మమ్మల్ని కూటమి ప్రభుత్వం ఏమి చేయలేదని తెలిపారు. లేనిపోని హామీలను ఇచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని నెరవేర్చకుండా వాటిని పక్కన పెట్టి ప్రజలను మోసం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో, వైఎస్ఆర్సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# మైనర్ బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు

## - స్త్రీ - శిశు రక్షణకు కట్టుబడి పనిచేస్తుంది పోలీస్ శాఖ

## జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు



ప్రజాభూమిప్రతినిధి - తిరుపతినేరవిభాగం

తిరుపతి రూరల్ మలంగుంటలో నివాసం ఉన్నటువంటి మైనర్ బాలికపై అఘాయిత్యం జరిగిన ఘటనపై తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై వెంటనే నింది తుడిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మైనర్ బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం. మొదటి సారి ఇలాంటి నేరానికి పాల్పడిన వారిపైనా సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేస్తామన్నారు. రెండవసారి కూడా ఇలాంటి ఘోర నేరాలకు పాల్పడితే ప్రీవెంటివ్ డిటెన్షన్ (పిడి) ఆక్ట్ కింద కేసు నమోదు చేసి, కఠినమైన చర్యలు తీసుకుంటాం వారిని మీడియా ముందు ఉంచడం జరుగుతుందని,ఇలాంటి క్రూర నేరస్తులకు సమాజంలో స్థానం లేదు. పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని, నేరస్థులు చట్టం పట్ల భయపడేలా చర్యలు తీసుకుంటాం,తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రత, స్త్రీ–శిశు రక్షణకు కట్టుబడి ఉందని ఎస్పీ పునరుద్ఘాటించారు.

# చంద్రగిరి సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సురేష్ కుమార్..!



ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:

చంద్రగిరి నూతన సిఐ గా శుక్రవారం సురేష్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో చంద్రగిరి, రామచంద్రాపురం ఎస్ఐగా విధులు నిర్వహించి, రెడ్ శాండల్ టాస్క్ ఫోర్స్ లో సిఐగా పని చేశారు. ప్రస్తుతం చంద్రగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి సర్కిల్ పరిధిలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలను పరిరక్షిస్తూ మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారి పైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తనను సంప్రదించవచ్చని చెప్పారు. ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను కాపాడుతానన్నారు. చట్టవిరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహించే వారి సమాచారం తనుకు అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# ఐతే పల్లె లో సుల్తాన్ సాహెబ్ ఉరివేసుకొనిఆత్మహత్యాయత్నం..!



ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:

చంద్రగిరి మండల పరిధిలోని ఐతే పల్లి గ్రామంలో సుల్తాన్ సాహెబ్ ఉరి వేసుకుని ఆత్మహత్య ప్రయత్నం చేశారు. సుల్తాన్ సాహెబ్టైలర్గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య గ్రామంలోని తన అమ్మగారింటికి వెళ్లి తిరిగి వచ్చే సమయానికి భర్త ఉరివేసుకున్నట్టు గమనించింది. భార్య కేకలు వేయడంతో కేకలు విన్న ఇరుగుపొరుగువారు అక్కడికి చేరుకొని అతన్ని కిందకు దించి, వెంటనే 108కు సమాచారం అందించారు. 108 వాహనం ద్వారా సుల్తాన్ సాహెబ్ను తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఉరివేసుకోవడంతో గొంతు బాగం తీవ్రంగా నలిగిపోవడంతో పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం ఆయనను అబ్జర్వేషన్లలో ఉంచినట్లు వైద్యులు తెలిపారు. ఆత్మహత్యాయత్నానికి గలకారణాలుఇంకాతెలియరాలేదు. ఈఘటనపై కొత్తగా బాధ్యతలు స్వీకరించిన చంద్రగిరి సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అన్ని దానాలలో కెల్లా రక్తదానం గొప్పది

## చెందోడులో రక్తదాన శిబిరం



ప్రజాభూమి ప్రతినిధి - కోట

అన్ని దానాలలో కెల్లా రక్తదానం గొప్పదని ఎం.వి.రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ తెలిపారు. కోట మండలం చెందోడు గ్రామంలో శుక్రవారం విద్యా ప్రదాత స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు వారి సతీమణి ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం ఎం.వి.రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని చెందోడు గ్రామానికి చెందిన యువ నాయకులు వాకా.విజయ భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా ముప్పవరపు.వెంకటేశ్వరరావు ముప్పవరపు.ఆదిలక్ష్మి చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజల్వన చేశారు. నెల్లూరు నోవా బ్లడ్ బ్యాంక్ వారిచే రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించారు. నోవా బ్లడ్ బ్యాంక్ ప్రతినిధి బీనా మోల్డ్ కురియన్ నేతృత్వంలో రక్త దాతలను పరీక్షించి వారి నుంచి రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ లీలా మోహన్ కృష్ణ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారికి రక్తం ఎంతో అవసరమని తమ ఫౌండేషన్ ప్రారంభించి 18 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా మా తండ్రి తల్లి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. మా ఫౌండేషన్కు జాతీయ స్థాయిలో ప్రజాసేవ రత్న పురస్కారం అందుకున్నామని ఈ క్రమంలో మా ఫౌండేషన్ వెంకటేశ్వరరావు గారి ద్వారా ప్రభుత్వ పెన్షన్ దానితోనే 10,500 సేవా కార్యక్రమాలు నిర్వహించి పాత నెల్లూరు జిల్లా స్థాయిలో గుర్తింపు అందుకున్నామన్నారు. శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో కోట, వాకాడు, చిట్టమూరు, మండలాల నుంచి రక్త దాతలు సుమారు 40 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎం.వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు.లీలా మోహన్ కృష్ణ కు నోవా బ్లడ్ బ్యాంకు వారు శివాజీ చిత్రపటం మేమంటూను అందించి దృశ్యాలువాతో సత్కరించారు. ఈ శిబిరంలో రక్తదానం చేసిన రక్త దాతలకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ప్రతి రక్తదాతకు సర్టిఫికెట్లను అందజేసి బహుమతిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.రావు ఫౌండేషన్ చైర్మన్ తో పాటు కార్యదర్శి ఎం.విజయలక్ష్మి ఎం.ధరణి ఎం.వెంకటేశ్వర్లు గూడలి బూత్ కన్వీనర్ ధనయ్య, స్థానిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ చల్లా.పుట్టయ్య, మేకల హేమంత్ రక్తదాతలు పాల్గొన్నారు...

# ఫోక్సో కేసు నమోదు చేసిన ఎంఆర్ పల్లి పోలీసులు

## తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల మరింత శ్రద్ధ వహించాలి - అడిషనల్ ఎస్పీ రవి మనోహరచారి



ప్రజాభూమిప్రతినిధి - తిరుపతినేరవిభాగం

తిరుపతి రూరల్ మల్లంగుంటకు చెందిన మైనర్ బాలికపై అఘాయిత్యం జరిగిన ఘటనపై తిరుపతి జిల్లా ఎస్పి ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు ఎంఆర్ పల్లి పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసారు. మైనర్ బాలిక కుటుంబంతో పరిచయం ఉన్న ముద్దాయి కోలా దిలీప్ కుమార్, గత ఆరు నెలలుగా ప్రేమ పేరుతో బాలికను వేధించడం, వెంటపడటం, బెదిరించడం వంటి మానసిక వేధింపులు చేసేవాడు రాత్రి 9 గంటల సమయంలో బాలిక ఇంటి వద్దకు వెళ్లి, ఆమె చేతిని పట్టుకొని నిన్ను ప్రేమిస్తున్నాను, నన్ను ప్రేమించకపోతే నిన్ను, నీ కుటుంబాన్ని చంపేస్తాను"అని బెదిరించాడు. దీనికి బాలిక గట్టిగా అరవగా, ఆమె తల్లి మరియు అన్న ఇంటి నుండి బయటకు వచ్చి అడ్డుకోవడంతో వారినీ బెదిరించి, చుట్టుపక్కల వారు సమీపించగానే అక్కడి నుండి పారిపోయాడు. ఆ విషయమై బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్లో పలు సెక్షన్ల కింద , ఫోక్స చట్టం కింద కేసు నమోదు చేసారు. అడిషనల్ ఎస్పిరవి మనోహరాచారి, డి.ఎస్.పి బేతపూడి ప్రసాద్ రావు,ఎంఆర్ పల్లి సిఐటి చిన్న గోవిందులతో మీడియా సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులపై లైంగిక వేధింపులు జరిపే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ కనికరం చూపించము అని ఇలాంటి వ్యక్తులపై కఠినమైన ఫోక్సో చట్టం కింద చర్యలు తీసుకుంటామని,ఈ కేసుల్లో జీవిత ఖైదు వరకు శిక్షలు విధించబడవచ్చు అని అన్నారు. ఇలాంటి నేరస్తులపై రౌడీ షీట్లు తెరిచి, నిరంతర పర్యవేక్షణలో ఉంచుతాము అని చిన్నారుల రక్షణ విషయంలో పోలీసులు ఎటువంటి రాజీ పడరు, అని ఉద్ఘాటించారు.

# సామాన్య కార్యకర్తకు చైర్మన్ పట్టం...

- కూటమి ప్రభుత్వ నిర్ణయం సంచలనం సృష్టించింది
- శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్గా ఎంపికైన కొట్టే సాయి ప్రసాద్
- రేపు ప్రమాణస్వీకారం పురస్కరించుకుని
- ప్రజాభూమిలో ప్రత్యేక కథనం పెరిమిడి రఘు ఆర్సీ ఇన్చార్జి శ్రీకాళహస్తి నియోజకవర్గం







ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

ప్రజల్లోనుండి ఎదిగి, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి, అందరితో సత్సంబంధాలు కొనసాగిస్తూ పనిచేసే సాధారణ కార్యకర్తకు ఇప్పుడు పెద్ద గౌరవం లభించింది. శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన కొట్టే సాయి ప్రసాద్ను జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్గా నియమించారు. సామాన్య కార్యకర్తను చైర్మన్ పదవికి ఎంపిక చేయడం కూటమి ప్రభుత్వ ప్రజా దృష్టిని, నిబద్ధతను ప్రతిబింబించే నిర్ణయంగా రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**పార్టీ కోసం కష్టపడి గుర్తింపు తెచ్చుకున్న సాయి ప్రసాద్**

జనసేన పార్టీ ఆవిర్భవించిన రోజునుంచే సాయి ప్రసాద్ ఉద్యమాల ముందువరుసలో ఉంటూ, ప్రజా సమస్యలపై స్పందిస్తూ, పార్టీ పట్ల విశ్వాసంతో పనిచేస్తున్నారు.

నాయకత్వం ఇచ్చిన ప్రతి బాధ్యతను నిబద్ధతతో పూర్తి చేయడంలో ఆయన చూపిన కృషి పార్టీ శ్రేణుల మనసులను గెలుచుకుంది. ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చూపే వ్యక్తిగా ఆయన పేరు పట్టణవ్యాప్తంగా వినిపిస్తోంది.

**కూటమి ప్రభుత్వం చూపిన విశ్వాన**

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సాయి ప్రసాద్పై చూపిన విశ్వాసం కేవలం ఒక వ్యక్తిగత గుర్తింపే కాదు పార్టీకి సేవ చేసిన ప్రతి కార్యకర్తకు గౌరవం లభిస్తుందనే సందేశం. టిడిపి ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఈ నియామకంతో పార్టీకి కష్టపడ్డవారికి పదవులు దక్కుతాయి అన్న నమ్మకాన్ని మరింత బలపరిచింది. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం సామాన్య కార్యకర్తలకే కీలక స్థానాలు ఇవ్వడం ప్రజల్లో విశేష స్పందనకు దారితీస్తోంది.

**అందరితో సత్సంబంధాలు అందరి మనసు గెలుచుకున్న నాయకుడు**

సాయి ప్రసాద్ ఎవరినీ దూరం చేయని వ్యక్తి. పార్టీ కార్యకర్తలతోనే కాదు, ఇతర రాజకీయ పార్టీల నాయకులతో కూడా సత్సంబంధాలు కొనసాగించడం ఆయన ప్రత్యేకత.అందుకే ఆయన నియామకం వార్త వినగానే అన్ని వర్గాల ప్రజల నుంచీ అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

**ఇది గౌరవమే కాదు...బాధ్యత కూడా:**చైర్మన్ బాధ్యతలు ఆదివారం స్వీకరించనున్న సాయి ప్రసాద్ మాట్లాడుతూ పవన్కళ్యాణ్ ఉంచిన విశ్వాసానికి తగిన విధంగా పనిచేస్తాను. దేవస్థానం అభివృద్ధి, భక్తుల సౌకర్యం నా ప్రాధాన్యం. ఈ నియామకం నా జీవితంలో కొత్త దశ ప్రారంభం అని అన్నారు.

**పట్టణంలో సంబరాలు పార్టీ శ్రేణుల్లో ఆనందం :**నియామకం ప్రకటించగానే శ్రీకాళహస్తి పట్టణంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మిఠాయిలు పంచి, బాణసంచా పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. సామాన్య కార్యకర్తకు గౌరవం ఇచ్చిన ప్రభుత్వం ధన్యవాదాలు అర్పిస్తుంది అని స్థానికులు పేర్కొన్నారు.

**ప్రజా సేవకు గుర్తింపు కార్యకర్తలకో స్ఫూర్తి**

ప్రజా సేవకు ప్రాధాన్యం ఇచ్చే సాయి ప్రసాద్ నియామకం ప్రతి కార్యకర్తకు స్ఫూర్తిగా నిలుస్తోంది. పార్టీ కోసం కష్టపడితే ఎప్పుడో ఒకరోజు గుర్తింపు వస్తుందనే నమ్మకానికి ఇది నిదర్శనం అని పార్టీ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. సామాన్య కార్యకర్తను గౌరవించిన కూటమి ప్రభుత్వం... సేవకు గుర్తింపు ఇచ్చిన పవన్ కళ్యాణ్... ఇవి కలిపి శ్రీకాళహస్తిలో కొత్త రాజకీయ చరిత్రకు నాంది పలికాయి.

# చిట్టమూరు డిప్యూటీ ఎంపీడీవో కాశీ నాయక్ బాధ్యతలు స్వీకరణ



ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

ఇటీవల జరిగిన పదోన్నతులలో భాగంగా ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం హెచ్. నిడమానూరు గ్రామ పంచాయతీ లో పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన సిహెచ్ కాశి నాయక్ ప్రమోషన్లో భాగంగా బదిలీ పై చిట్టమూరు మండలం నూతన డిప్యూటీ ఎంపీడీవో గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన రాకను ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు స్వాగతిస్తూ ఆయనను శాలువా వేసి పూల బోకే తో ఘనంగా సన్మానించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తో సమావేశం నిర్వహించి మాట్లాడారు. మీకందరికీ కూడా నేను సుపరిచితుడేనని అన్నారు. విధులలో పారదర్శకంగా పనిచేయాలన్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో పారిశుద్ధ్య పనులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి అంటువ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకై బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ చేయిస్తూ చర్యలు చేపట్టాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మనమందరం విధులలో అలసత్వం వహించకుండా సమయానికి కార్యాలయాలకు వెళ్లేలా చూసుకోవాలన్నారు. పలువురు సర్పంచులు డిప్యూటీ ఎంపీడీవోకు పుష్పగుచ్ఛం అందజేశారు.

# గిరిజనులకు మోక్షం ఎప్పుడు - సిపిఎం

## -ఒకే ఇంట్లో మూడు, నాలుగు కుటుంబాలతో జీవనం సాగిస్తున్న గిరిజనులు



ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేదు:

సత్యవేడు మండలం నరసరాజు అగ్రహారం గ్రామ గిరిజన కాలనీలో గిరిజనులు ఒకే ఇంట్లో మూడు, నాలుగు కుటుంబాలు జీవిస్తు, దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారు అని సిపిఎం కార్యదర్శి మెలుగు రమేష్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం నరసరాజు అగ్రహారం గ్రామ గిరిజన కాలనీలను సందర్శించి వారి కష్టాలను రమేష్ తెలుసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నరసరాజు అగ్రహారం గ్రామ గిరిజనులకు రేషన్ కార్డు పొందలేక, కనీసం ఆధార్ కార్డు కూడా సవరణలు చేసుకొనలేక అక్కడ గిరిజనులు ఇంకా అనాగరికంగా జీవిస్తున్నారన్నారు. గిరిజనుల దుస్థితి ఎవరికి రాకూడదని వారిని పట్టించుకునే నాధుడు ఎవరు లేరని మండిపడ్డారు. గిరిజనులతో మాట్లాడితే ఒక్కో ఇంటిలో మూడు, నాలుగు కుటుంబాలు, ఇండ్లు లేక ఒకే ఇంటిలో జీవిస్తున్నారు వారికి ఎలాంటి సౌకర్యాలు ప్రభుత్వం కల్పించలేదన్నారు. ఇకనైనా ప్రభుత్వం కల్పించుకొని వారికి ఆధార్ సవరణ, రేషన్ కార్డు, ఇంటి స్థలాలు పంపిణీ విషయంలో జోక్యంచేసుకుని వారికి కావలసిన కనీస వసతులు కల్పించాలన్నారు.

# రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు

- జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి
- మత్స్యకారులు రాబోయే మూడు రోజులపాటు సముద్రంలోకి వెళ్ళరాదు
- తిరుపతి కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ 0877-2236007 ను సంప్రదించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్: రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ తాజా వాతావరణ నివేదిక ప్రకారం, బంగాళా ఖాతంలోని ఆగ్నేయ ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం రానున్న 24 గంటల్లో మరింత బలపడి స్పష్టమైన అల్పపీడనంగా మారే అవకాశం ఉందని, దీని ప్రభావంతో రానున్న ఐదు రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా, ముఖ్యంగా దక్షిణ తీర ఆంధ్రప్రదేశ్, రాయలసీమ జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్షాల ప్రభావం తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, వైఎస్సార్ కడప, నంద్యాల, కర్నూలు, గుంటూరు, బాపట్ల, కొణసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. వర్షాల సమయంలో నీట మునిగిన ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు మరియు చెరువులు, జలాశయాల వద్ద ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రానున్న అక్టోబర్ 27 నుండి 29 వరకు కొన్నిచోట్ల భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రజలు అత్యవసరమైనపుడు తప్ప బయటకు వెళ్లవద్దని, వర్షాల సమయంలో పిల్లలను నీటి ప్రవాహాల దగ్గర ఆడనివ్వరాదని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే సముద్ర తీర ప్రాంతాల్లో గాలి వేగం గంటకు 35–45 కిలోమీటర్ల వరకు, గాలివానల సమయంలో 55 కిలోమీటర్ల వరకు వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కారణంగా మత్స్యకారులు రాబోయే మూడు రోజులపాటు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించారు. వర్షాల ప్రభావంతో రోడ్లు, విద్యుత్, తాగునీటి సరఫరా మరియు రవాణా వ్యవస్థల్లో అంతరాయాలు కలగవచ్చని, అందుకుగాను అన్ని శాఖాధికారులు అప్రమత్తంగా ఉండాలని, 24 గంటలు అందు బాటులో ఉండాలని ఆదేశించారు. ప్రజలు ఎలాంటి ప్రమాద పరిస్థితులు గమనించినా తిరుపతి కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ 0877-2236007 ను సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లా ప్రజలందరూ వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తమ ప్రాంత అధికారులను సంప్రదించాలనీ, అవసరమైతే తప్ప అనవసర ప్రయాణాలు మానుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విపత్తు సమయంలో తగిన విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి గంటకు నివేదికలు సమర్పించాలని, అప్రమత్తత చర్యలలో ఎటువంటి ఆలస్యం లేకుండా ప్రజల రక్షణ, ఆహారం, నీరు మరియు ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని, ఈ నియమాలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దీనితో పాటు రానున్న ఐదు రోజుల పాటు వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉన్నందున, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# రహదారి ప్రమాదాలపై సమీక్ష

**– జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్**



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్: మోటార్ వాహనాల తనిఖీ అధికారులతో తిరుపతి రవాణా శాఖ అధికారి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులపై 565 కేసులు నమోదు చేసి రూపాయలు 42, 95,331 అపరాధ రుసుము, పన్నుల రూపంలో వసూలు చేయడం జరిగిందన్నారు. పన్ను చెల్లించని వాహనాలపై పర్మిట్ లేకుండా, సరుకు రవాణా చేస్తున్న వాహనాలపై ఎక్కువ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదంపై సమీక్ష నిర్వహించామన్నారు. అధికారుల్ని ఈ సందర్భంగా నిర్దేశిస్తూ వాహన తనిఖీల్లో భాగంగా మరింత జాగ్రత్తగా అగ్నిమాపక నియంత్రణ పరికరము, అత్యవసర ద్వారము మోటార్ వాహనాల నియమ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయో లేదో తనిఖీ నిర్వహించాలన్నారు. ప్రయాణికులు వేగంగా వాహనం నడుస్తున్న డ్రైవర్ల పట్ల, మద్యం సేవించి వాహనం నడుపుతున్న డ్రైవర్ల వ్యవహార శైలిపై అప్రమత్తంగా ఉండాలని, అలాంటి వారిపై తక్షణమే రవాణా శాఖ అధికారులకు, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మోటార్ వాహన తనిఖీ అధికారులు వనం వెంకట సుబ్రహ్మణ్యం, దామోదర్ నాయుడు, మోహన్ కుమార్ ఆంజనేయ ప్రసాద్, వెంకటరమణ నాయక్, స్వర్ణలత పాల్గొన్నారు.

## ఏడేళ్ల పాటు అరణియార్ గేట్లు ఎత్తే భాగ్యం అదృష్టంగా భావిస్తున్నా

- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భావోద్వేగం
- స్పిల్ వే గేట్లకు, గంగమ్మ తల్లికి ఎమ్మెల్యే పూజలు
- అరణియార్ రెండు గేట్లు పైకెత్తి అధిక నీరు విడుదల







ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :
గత ఏడేళ్లగా అరణియార్ పూర్తిస్థాయిలో నుండి అధిక వరద నీటిని గేట్ల ద్వారా విడుదల చేసే భాగ్యం కలగడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భావోద్వేగం తో అన్నారు. భారీ వర్షాలకు ప్రాజెక్టు నీటి మట్టం 28.5 అడుగులకు చేరుకోవడం, జలాశయం పై నుండి సుమారు 600 క్యూసెక్కుల వరద నీరు వస్తున్న నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గేట్లు వద్దకు చేరుకున్నారు. అరణియార్ అధునాతన స్పిల్ వే గేట్లకు, గంగా దేవికి ఎమ్మెల్యే ఆదిమూలం వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రెండు గేట్లు పైకెత్తి అధిక నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే గా ఉన్న ఏడేళ్ల పాటు ప్రతి సంవత్సరం వర్షాలు సంవృద్ధిగా కురవడం, ప్రతి ఏటా అన్నీ చెరువులతో పాటు పెద్ద ప్రాజెక్టులైనా ఆరణియార్, కాలంగి పూర్తి స్థాయిలో నిండి గేట్లు ఎత్తడం సంతోషంగా ఉందన్నారు. అలాగే ఆరణియార్ ప్రాజెక్టు ను నమ్ముకొని సుమారు పదివేల ఎకరాల ఆయకట్ట రైతులు, రెండు వేల మంది మత్స్య కార్మికులు జీవనం సాగిస్తున్నారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. వీటితోపాటు నింద్ర, విజయపురం మండలాలకు ఈ జలాశయం నుండి పైలెట్ ప్రాజెక్టు ద్వారా త్రాగునీరు సరఫరా అవుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు... ఈ ప్రాజెక్టు అభివృద్ధికి జైకా నిధులు రూ. 35 కోట్లు మంజూరు చేసి ఆధునికీకరణ పనులు ప్రారంభించామని, సుమారు రూ. 2.5 కోట్లు తుడా నిధులతో వ్యూ టవర్, చిల్డ్రన్స్ పార్క్, బోటింగ్ వంటి అతను సదుపాయాలతో పర్యాటక అభివృద్ధి పనులు చేపడు తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. ఈ జలాశయాన్ని వినియోగించుకొని అన్నదాతలు, మత్స్య కార్మికులు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, ఆరణియార్ ఆయకట్ట చైర్మన్ రవి రెడ్డి, ఇరిగేషన్ డిఈ శ్రీనివాసులు, ఏఈఈ ధరణి కుమార్, ఎంపీడీఓ మహమ్మద్ రఫీ, ఎంఈఓలు హేమమాలిని, యుగంధర్ రాజు, విద్యుత్ శాఖ ఏఈ సుబ్రమణ్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు పద్దు రాజు, వాసు రెడ్డి, భక్తా రెడ్డీ, సుమాంజలి, వెంకట రత్నం నాయుడు, నాగలాపురం మండలం నాయకులు రాజమాణిక్యం, మురళి, ఎస్.ఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు డిపో మేనేజర్ మొండి వైఖరి పై ఎన్.ఎమ్.యు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన

### కార్మికులను మానసిక ఒత్తిడికి గురించేస్తున్న ఏ.డి.సి

### ఏ.డి.సి కుల వివక్ష చూపిస్తున్నాడు అంటున్న డ్రైవర్ మునస్వామి

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండల పరిధిలోని బస్సు డిపో మేనేజర్ మొండివైఖరి పై నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు నిరసనకు దిగారు గత రెండు రోజుల నుంచి చేస్తున్న శుక్రవారం నాడు డిపోలో ప్లే కార్డులతో నినాదాలు చేసారు. ఈ నిరసన పై మేనేజర్ ఎటువంటి స్పందన లేదని వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ నిరసనకు ముఖ్య కారణం నూతన చార్ట్ డ్యూటీలు వెయ్యాలని మహిళా ఉద్యోగులకు నెలకు మూడు సెలవులు ఇవ్వాలని గవర్నమెంట్ సిప్ పూర్తి జీతం ఇవ్వాలని గ్యారేజ్లో గుంటలు పూడ్చాలని ఎక్స్ప్రెస్ 15, 20, బస్సులను యధావిధిగా తిప్పాలని వాటిని తిప్పకపోవడం వల్ల డిపోకు నెలకు 6 లక్షల రూపాయల నష్టం వస్తుందని దాన్ని వెంటనే పూర్తి చేయాలని ప్రస్తుతం ఉన్న డిపో మేనేజర్ గతంలో వెంకటగిరి డిపో నందు పని చేశారని అక్కడ కుల వివక్షత చూపి ఒక కార్మిక సోదరులు ఆత్మహత్య చేసుకునే విధంగా చేశారని ఇంతటి మొండి వైఖరున్న మేనేజర్ ఉన్నంత కాలం డిపో ఆదాయం పెరగదని కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ నిరసన పై మేనేజర్ స్పందించకుంటే ఉద్యమం మరింత కఠినంగా ఉంటుందని వాళ్ళు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎన్.ఎం.యు కార్మికులు పాల్గొన్నారు...




## వాకాడు 1 సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు
తిరుపతి జిల్లా వాకాడు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎం సాయి ప్రసాద్ శుక్రవారం నాడు వాకాడు 1 సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సచివాలయంలో ఉన్న పలు రికార్డులు పరిశీలించారు. పరిశీలనానంతరం సంబంధిత సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం యొక్క ఉద్దేశం ఏమనగా భారీ వర్షాల నేపథ్యంలో మురుగు నీరు నిలవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు ఫాగింగ్ యంత్రాలతో ఫాగింగ్ చేయాలని బ్లీచింగ్ పౌడర్ ను నిల్వ నీటిపై చల్లాలని గ్రామంలో ఎటువంటి అస్వస్థత గురయ్యే పరిస్థితులు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అదే విధంగా ప్రస్తుతం ఉండేటటువంటి సర్వేలు కౌశలం వర్క్ ఫ్రొం హోమ్ సర్వే గురించి సిటిజన్ ఈకేవైసీ గురించి బయోమెట్రిక్ అప్డేషన్ పై జరుగుతున్న సర్వే వివరాలను తెలుసుకున్నారు. సకాలంలో వాటిని పూర్తి చేసి జిల్లా పరిధిలోని మన మండలాన్ని ప్రథమ స్థానంలో ఉంచాల్సిందిగా పంచాయతీ కార్యదర్శి ప్రవల్లికని ఆదేశించారు. సచివాలయ సిబ్బందిని ఉద్దేశించి విధుల పట్ల ఎటువంటి అలక్ష్యం వహించకుండా క్రమం తప్పకుండా హాజరు పట్టిక నందు నమోదు చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవల్లిక, వాకాడు సర్పంచ్ బండి.వెంకటరత్నమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు...

## శ్రీ సర్వమంగళా దేవికి బంగారు మాంగల్యం వితరణ



నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి: నాగలాపురం
నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ సర్వమంగళ సమేత శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానం నందు శ్రీ సర్వమంగళా దేవి అమ్మవారికి హైదరాబాద్ వాస్తవ్యులు డాక్టర్ సెంథిల్ కుమార్ కుటుంబ సమేతంగా శుక్రవారం ఉదయం ఆలయాన్ని సందర్శించారు. డాక్టర్ సెంథిల్ కుమార్ దంపతులు ఆలయ చైర్మన్ డి.పద్మనాభరాజుకు రు.1,16,000/–లు విలువ గల బంగారు మాంగల్యాన్ని సభ్యుల ఎదుట విరాళంగా అందించారు. దాత దంపతులకు ఆలయ చైర్మన్, పాలక మండలి సభ్యులు స్వామివారి దర్శనం ఏర్పాటు చేసారు. దర్శనానంతరం సెంథిల్ కుమార్ దంపతులను ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు హంస రుద్రయ్య, కవిత చంద్రశేఖర్, నెల్సన్ మండేలా, ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేశన్ పాల్గొన్నారు.

## బయోమెట్రిక్ అప్డేషన్



ప్రజాభూమి ప్రతినిధి – కోట
తిరుపతి జిల్లా కోట మండలం నందు అన్ని పాఠశాలల యందు సుమారు 2,075 మంది విద్యార్థులు బయోమెట్రిక్ అప్డేషన్ చేయించుకోలేదు. కావున భవిష్యత్తులో వారి ఆధార్ నకు బయోమెట్రిక్ అప్డేషన్ లేని కారణంగా ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం వారు మొదటి విడతగా ఈ దినము నుండి 30వ తేదీ వరకు పాఠశాలల యందు ఆధార్ కేంద్రాలు నిర్వహించి విద్యార్థుల బయోమెట్రిక్ క్యాప్చరింగ్ చేయవలెనని ఆదేశించి ఉన్నారు. ఇందులో భాగంగా ఈ రోజు బాలభారతి విద్యాలయం నందు డిజిటల్ అసిస్టెంట్ కోట, షీలా మరియు చైతన్య విద్యాలయం నందు డిజిటల్ అసిస్టెంట్ కొత్తపట్నం, రవి వారిచే ఆధార్ క్యాంపు నిర్వహించి విద్యార్థులకుబయోమెట్రిక్ అప్డేషన్ చేయించడం జరుగుతున్నది. అన్ని పాఠశాలల యందు ఆధార్ క్యాంపులు నిర్వహించి విద్యార్థుల బయోమెట్రిక్అప్డేషన్ చేయించబడును. ఆధార్ కేంద్రాలను ఎంపీడీవో పర్యవేక్షించడం జరిగినది...

## చెవి రెడ్డి బెయిల్ రద్దు



ప్రజా భూమి ప్రతినిధి – తిరుచానూరు : విజయవాడలోని ఏ సి బి ప్రత్యేక కోర్టులో శుక్రవారం చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, సంబంధిత అభ్యర్థుల బెయిల్ పిటిషన్లపై జరిగిన విచారణలో సంచల నాత్మక తీర్పు వెలువడింది. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం, కోర్టు అన్ని బెయిల్ పిటిషన్లను తిరస్కరించింది. ఏ సి బి అధికారులు సమర్పించిన ఆధారాలు, సాక్ష్యాలు, ఇంకా కొనసాగుతున్న దర్యాప్తును పరిగణనలోకి తీసుకుని, ప్రస్తుత దశలో బెయిల్ మంజూరు చేయడం సముచితం కాదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. దాంతో, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సహా ఇతర అభ్యర్థుల రిమాండ్ గడువును నవంబర్ 7 వరకు పొడిగిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## శ్రీ లక్ష్మమ్మ కాలనీ గిరిజనులకు అండగా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్

### చాపల అమ్మేందుకు శాశ్వత పరిష్కారం



ప్రజాభూమి ప్రతినిధి – కోట
తిరుపతి జిల్లా గూడూరు శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ చొరవతో శ్రీలక్ష్మమ్మ కాలనీ గిరిజనుల జీవనం భృతికి బాసటగా షెడ్లు ఏర్పాటు చేశారు. ఎండకు వానలకు తీవ్ర ఇబ్బందులు పడుతూ చేపలు అమ్ముతున్నారు వారి బాధలు చూడలేక మరో మారు తన దాతృత్వాన్ని చాటుకుంటున్న మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్. గిరిజనులకు అండగా శాశ్వత పరిష్కారాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కి మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ కి శ్రీలక్ష్మమ్మ కాలనీ గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు ఏ.ఎం.సి డైరెక్టర్ సిద్ధప్ప రెడ్డి పోలమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు అక్బర్ బాషా, కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు...

## ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం భయాందోళనలో స్థానికులు

### వర్షాకాలం దృష్ట్యా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియక భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు

### పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి – కోట
తిరుపతి జిల్లా కోట మండలం కోట దళితవాడలోని ప్రాథమిక పాఠశాల పక్కన వీధిలో ఓ ఇంటి వద్ద ఎన్నో ఏళ్ల నాటి విద్యుత్ స్తంభం ఇంటి మీదకి పక్కకు ఒరిగి బీట్లు వాలి ప్రమాదకరంగా మారింది. ప్రస్తుతం వర్షా కాలం దృష్ట్యా కురుస్తున్న భారీ వర్షాలకు వీస్తున్న ఈదురు గాలులకు ఆ విద్యుత్ స్తంభం ఎక్కడ విరిగి పడుతుందో అని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఈ విషయం పై స్థానిక విద్యుత్ అధికారులకు పలు మార్లు తెలియజేసిన స్పందించడం లేదని స్థానిక ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభంను మార్చాలని వారు కోరుతున్నారు...

## తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్ల సమావేశం

### వర్షాకాలం కార్డు దారులకు డీలర్లు అందుబాటులో ఉండాలి



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు
తిరుపతి జిల్లా వాకాడు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో నందు తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ..రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని తూర్పు తీర ప్రాంతాలకు పి.డి.ఎస్ బియ్యం సరఫరాను వెంటనే పూర్తి చేసుకోవాలని వర్షాకాల సమయంలో ప్రతి ఒక్కరికి బియ్యం అందజేయాలని దాని పై అప్రమత్తంగా ఉండాలని రేషన్ కార్డు పై ఎటువంటి సమస్యలు ఉన్న వాటి పరిష్కారానికి అర్జీలు సమర్పించాలని నూతనంగా వచ్చిన స్మార్ట్ కార్డులలో ఎటువంటి లోపాలున్న సరిచేసుకోవాలని రేషన్ డీలర్లకు ఏమైనా సమస్యలు ఉంటే వాటి పై అర్జీలు సమర్పించి వాటిని వెంటనే సరి చేసుకోవాలని ఆయన తెలిపారు. పి.డి.ఎస్ బియ్యం పంపిణీ విధానం పై అవకతవకలు జరగకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్.డి.టి అజ్మతుల్లా ఖాన్, డీలర్లు పాల్గొన్నారు...

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 10
శనివారం 25, అక్టోబర్ 2025

# నాపై ఎటువంటి కేసులు లేవు... కడిగిన ముత్యంలా ఉన్నాను

## -సురుటుపల్లి ఆలయ చైర్మన్ పద్మనాభరాజు

నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి : నాగలాపురం



మచ్చలేని నాయకుడిగా, ప్రజా సేవకుడిగా ఉన్న తనపై ఎటువంటి కేసులు లేవని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఇదంతా కొందరు పని కట్టుకొని సృష్టించారని సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వరస్వామి ఆలయ చైర్మన్ పద్మనాభరాజు శుక్రవారం స్పష్టం చేశారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తాను పదవి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత కొందరు కేసులు ఉన్నట్టు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కోర్టు మెట్లు ఎక్కడం కూడా ఇందులో భాగమేనన్నారు. తనపై ఇప్పటివరకు ఎటువంటి కేసులు లేవని ఆయన కొట్టి పారేశారు. పైగా సంబంధం లేని కేసులు వేసి తనపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఎవరెన్ని ఆరోపణలు చేసినా కడిగిన ముత్యంలా ప్రజల ముందుకు వస్తానన్నారు. పిచ్చాటూరు ఎంపీపీగా తన సతీమణి హయాంలో మండలాభివృద్ధికి ఎంతో కృషి చేశామన్నారు. దీన్ని గుర్తించడం వల్లే ఉత్తమ ఎంపీపీగా తన సతీమణి ఢిల్లీలో అవార్డు కూడా అందుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.పిచ్చాటూరులో గత మూడు దశాబ్దాలుగా టిడిపి పార్టీకి సేవలు చేస్తూ వెన్నంటే ఉండిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ప్రస్తుతం సురుటపల్లి ధర్మకర్తల మండలి నియామకంలో పోటీ తీవ్రంగా ఉన్నా మరగదాంబికా వాల్మీకేశ్వరస్వామికి సేవలు చేసే భాగ్యం తనను వరించడం పూర్వజన్మ సుకృతమని చైర్మన్ పద్మనాభ రాజు అన్నారు. ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడంతో పాటు, స్వామి వారి దర్శనంలో భక్తులకు పెద్దపీట వేయడానికి తొలి ప్రాధాన్యత ఇస్తానన్నారు. అలాగే భక్తుల మధ్య త్వరలోనే జరగనున్న ప్రమాణ స్వీకారం సందర్భంగా కొత్తగా సిద్ధం చేసిన రథం తిప్పడానికి మాడ వీధుల్లో సిమెంట్ రోడ్లు నిర్మించడానికి నియోజవర్గ టిడిపి కార్యక్రమాల సమన్వయకర్త శంకర్ రెడ్డి ముందుకు వచ్చారన్నారు. దీంతోపాటు ఎప్పటినుంచో వివిధ కారణాలతో వెనుకబడిన కోనేరు నిర్మాణాన్ని పూర్తి చేయించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆలయంలో భక్తులకు మరింత మెరుగైన రీతిలో సౌకర్యాలు కల్పించడానికి తగు ప్రణాళికలను సిద్ధం చేస్తామన్నారు. టిడిపి ప్రోగ్రామ్ సమన్వయకర్త శంకర్ రెడ్డి సహకారంతో ఆలయాన్ని అభివృద్ధిపథంలో తీసుకుపోవడానికి ధర్మకర్తల మండలి సర్వదా సిద్ధంగా ఉన్నట్టు ఆయన స్పష్టం చేశారు. ఆలయ పవిత్రను దెబ్బతీసే విధంగా ఎవరైనా సరే దుష్ప్రచారానికి తెర తీస్తే మాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. సాంప్రదాయ బద్ధంగా ఆలయంలో నిర్వహించాల్సిన పూజా కార్యక్రమాలు అన్ని సక్రమంగా నిర్వహిస్తామన్నారు. ఇందుకు ధర్మకర్తల మండల సభ్యులు,ఆలయ సిబ్బంది,భక్తులు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పాలకమండలి సభ్యులు హంసరుద్రయ్య కవిత చంద్రశేఖర్, నెల్సన్ మండేలా, ఆలయ ప్రధానార్చకులు కార్తికేశన్ తదితరులు ఉన్నారు.

## గ్రామస్తుల ఫోన్ కాల్ కి వెంటనే స్పందించిన లైన్ మాన్ ముస్తాక్

ప్రజాభూమి ప్రతినిధి- చిట్టమూరు



చిట్టమూరు మండలం వేముగుంటపాలెం గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ సమస్య వల్ల గ్రామానికి వెళ్లే త్రాగు నీరు మోటార్ పని చేయక గ్రామ ప్రజలు త్రాగునీటి కోసం ఎంత ఇబ్బంది పడ్డారు ఆ సమయంలో గ్రామస్తులు లైన్ మాన్ కి ఫోన్ చేసి అడగగా లైన్ మాన్ ముస్తాక్ వాళ్ళ బాధను అర్థం చేసుకొని వెంటనే స్పందించి వాన సైతం లెక్కచేయకుండా వెంటనే వచ్చి ట్రాన్స్ఫార్మర్ ను బిగించి గ్రామానికి వెళ్లే మోటర్ ను వేసి త్రాగునీరుని సరిపడా చేశారు. నీళ్లు గ్రామానికి వెళ్లడంతో ఆ గ్రామస్తులు ఆనందంతో లైన్మెన్ ముస్తాక్ కు అభినందనలు తెలియజేశారు.

## సిమెంట్ దుకాణ ప్రారంభోత్సవంలో పాల్గొన్న వినోద్ రెడ్డి

### వినోద్ రెడ్డిని ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే పాశం

ప్రజాభూమి ప్రతినిధి - కోట



తిరుపతి జిల్లా గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సతీమణి సంధ్యారాణి గూడూరు బై పాస్ రోడ్డు సమీపంలో యమహా షో రూమ్ ప్రక్కనే నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్.సిమెంట్ మరియు స్టీల్ దుకాణ ప్రారంభోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. వివిధ ప్రాంతాలకు చెందిన రాజకీయ నాయకులు, అతిరథ మహారధులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరయ్యారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కోట మాజీ ఎంపీపీ, టీడీపీ నాయకులు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే సునీల్ కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించి సాదరంగా ఆహ్వానించారు. వ్యాపార రంగంలో దిన దినాభివృద్ధి చెందాలని వినోద్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తితో వినోద్ కుమార్ రెడ్డి కొంతసేపు ముచ్చటించారు...

## బ్యాంక్ ద్వారాడ్వాక్రా మహిళలకు 2 కోట్లు రూపాయలు జీవనోపాధి: పాకాల ఏపిఎం రామ్మోహన్..!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి.



చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని, పాకాల మండలం మహిళా సమాఖ్య ఆవరణంలో ఏపిఎం రామ్మోహన్ సమక్షంలో శుక్రవారంయూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ ద్వారా అమూలుజరిగే కార్యక్రమాలు ఆర్థిక అక్షరాస్యత,బీమా, నిలిచిపోయిన బ్యాంకు ఖాతాలు గురించి, మరియు 14 రకాల ఖాతాలు నిర్వహించే ప్రభుత్వం కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. బ్యాంక్ ద్వారా డ్వాక్రా సంఘం లోని మహిళలకు రెండు కోట్ల రూపాయలు జీవనోపాధి కల్పించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ పి.డి శోభన్ బాబు,ఏ.పీ.డి ప్రభావతి,డి.పి.ఎం వనజాక్షి,ఏ.పి.ఎం ఎల్.హెచ్ ద్రాక్షాయిని,యూనియన్ బ్యాంక్ డైరక్టర్ జోనల్ మేనేజర్, ఎల్.డి.ఎం,డిప్యూటీ డైరెక్టర్,యూనియన్ బ్యాంక్ మేనేజర్,ఏపిఎం రామ్మోహన్,సీసీలు,సంఘమిత్రలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమిప్రతినిధి:యర్రావారిపాలెం.



శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి వారిని దర్శనానికి విచ్చేసిన ఎంఎల్ఏ పులివర్తినాని కి ఆలయ పాలకమండలి సభ్యులు, అర్చకలు పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆలయ ఆవరణలో జరుగుతున్న ఆలయ పునర్నిర్మాణం పనులను పరిశీలించారు. ఆయన మాట్లడుతూ ఆలయ నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ పడకుండా పనులను చేయాలని 2026 నూతన సంవత్సరం జనవరి కల్లా మొదటి దశ పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, మండల అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శ్రీసుబ్రమణ్యస్వామివారి హెూమం ప్రారంభం

ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి(తిరుమల)



తిరుపతిలోని శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలో శుక్రవారం శ్రీసుబ్రమణ్యస్వామివారి హెూమం ప్రారంభమైంది. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో నెల రోజుల పాటు ఏకాంతంగా హెూమ మహెూత్సవాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ రోజు నుండి 26వ తేదీ వరకు మూడు రోజుల పాటు సుబ్రమణ్యస్వామి వారి హెూమం జరుగనుంది. ఇందులో భాగంగా యాగశాలలో శుక్రవారం ఉదయం పూజ, హెూమం, లఘుపూర్ణాహుతి, నివేదన, హారతి నిర్వహించారు. సాయంత్రం హెూమం, సహస్రనామార్చన, విశేష దీపారాధన నిర్వహించనున్నారు. కాగా ఈ నెల 27వ తేదీ శ్రీ దక్షిణ మూర్తి స్వామి వారి హెూమం జరుగనుంది. అనంతరం సాయంత్రం 5.30 గంటలకు శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్య స్వామివారి దివ్యకల్యాణ మహెూత్సవం జరుగనుంది. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ చంద్రశేఖర్ ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**● డీపీవో సిబ్బంది విధులను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వర్తించాలి. ● డీపీవో కు సంబంధించిన ఫైల్స్ పెండింగ్ లేకుండ సకాలంలో పూర్తి చెయ్యాలి : జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి**

ప్రజాభూమి ప్రతినిధి - చిత్తూరు:





చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పరిపాలన విభాగంలోని ఏ, బి, పి సెక్షన్లు, డీపీవో స్టోర్, మెసేజ్ సిస్టం రూమ్, సర్వీస్ బుక్ రూమ్, రికార్డు రూమ్, కోర్ట్ మానిటరింగ్ వింగ్, సైబర్ సెల్, ఐ.టి.కోర్ టీం, ఎస్ బి ఎక్స్ ఆఫీస్ లను పరిశీలించారు. ఒక్కొక్క విభాగం యొక్క పనితీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని రికార్డ్స్ ను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భముగా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ డీపీవో సిబ్బంది విధులను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ఆయా విభాగాలలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్ యొక్క విధుల గురించి ఆరా తీయడం జరిగినదన్నారు. డీపీవో సిబ్బంది వారి సెక్షన్లలో విధులు సమర్థవంతంగా నిర్వహించేందుకు తగిన సూచనలు చేశామన్నారు. ఆయా సెక్షన్ల సిబ్బంది పనితీరును సూపరింటెంట్ లు తరచుగా తనిఖీ చెయ్యాలని, అన్ని ఫైల్స్ పెండింగ్ లేకుండ సకాలంలో పూర్తి చెయ్యాలని, రికార్డ్స్ ను క్రమపద్ధతిలో ఉంచుకోవాలన్నారు. ఎస్ సి ఆర్ బి, ఎన్ సి ఆర్ బి , హ్యూమన్ రైట్స్, ఎస్సీ, ఎస్టీ, మహిళా కమీషన్, ఇతర కమిషన్ల నుండి వచ్చిన పిర్యాదులను స్వీకరించి రిప్లైలు నిర్ణీత సమయంలో పంపించాలన్నారు. సిబ్బంది వారి వారి విధులలో అందరూ సమయపాలన పాటించాలన్నారు. విధులను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహించినా, ఫైల్స్ త్వరగా పరిష్కరించకుండా పెండింగ్లో ఉంచినా శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్, ఇంచార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్.రాజశేఖర్ రాజు, కార్యాలయ ఏ.ఓ నాగభూషనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల మనోభావాలను దెబ్బతీసిన ఫారెస్ట్ అధికారులు

**అమ్మవారి ఆలయం కూల్చివేతపై తీవ్ర ఆవేదన - వెంటనే పునర్నిర్మించాలని డిమాండ్**

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి రూరల్ :



చంద్రగిరి నియోజకవర్గం మంగళం బీటీఆర్ కాలనీ ఐదో లైన్ సీ సెక్షన్ వద్ద ఉన్న అమ్మవారి ఆలయాన్ని ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా, భక్తులకు సమాచారమూ ఇవ్వకుండా ఫారెస్ట్ అధికారులు అకస్మాత్తుగా కూల్చివేయడం భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసింది.. ఈ చర్యను కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పొన్న రవికుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆలయం అనేది భక్తుల ఆత్మస్థైర్యానికి, విశ్వాసానికి ప్రతీక. ప్రభుత్వం లేదా అధికారులు ఈ తరహా చర్యలు చేపట్టే ముందు భక్తుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలి. భగవంతుడి ఆలయాన్ని ఇలాగే అకస్మాత్తుగా కూల్చివేయడం అత్యంత బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక భక్తులు, కాలనీ ప్రజలు కూడా ఈ ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి అదే ప్రదేశంలో అమ్మవారి ఆలయాన్ని పునర్నిర్మించాలి, అలాగే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలి అని పొన్న రవికుమార్ డిమాండ్ చేశారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడటం ప్రతి ప్రభుత్వ బాధ్యత. మానవ హక్కుల కంటే పవిత్రమైనది భక్తుల మనసులోని దేవుడి స్థానం. అమ్మవారి ఆలయం తిరిగి నిర్మించకపోతే భక్తుల ఆవేదన మరింత పెరుగుతుంది అని ఆయన హెచ్చరించారు

# బంగారు తిరుచ్చిపై ఊరేగిన శ్రీ పద్మావతి అమ్మవారు

**- భక్తుల నడుమ వైభవంగా తిరువీధుల విహారం**

ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు :



తిరుచానూరులో వైభవంగా బంగారు తిరుచ్చి సేవ జరిగింది. శ్రీ పద్మావతి అమ్మవారు శుక్రవారం సాయంత్రం స్వర్ణ రథంపై భక్తులకు దర్శనమిచ్చారు. సువర్ణ కాంతులతో మెరిసే రథంపై అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు తరలి వచ్చి కర్పూరనీరాజనాలు సమర్పించారు. ఉదయం సుప్రభాతం అనంతరం నిత్యకైంకర్యాలు, మధ్యాహ్నం ఉద్యానవనంలో ఉత్సవమూర్తికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం సాయంత్రం అమ్మవారిని శోభాయమానంగా అలంకరించి బంగారు తిరుచ్చిపై తిరువీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరేంద్రనాథ్, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, సూపరింటెండెంట్ రమేష్, ఇన్స్పెక్టర్లు ప్రసాద్, సుభాస్కర్ నాయుడు, చలపతి, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలలో జలకళ సంతరించుకున్న జలాశయాలు

ప్రజాభూమిప్రతినిధి - తిరుమల



తిరుమలలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఐదు ప్రధాన జలాశయాలు జలకళను సంతరించుకున్నాయి. తిరుమలలో పాపవినాశనం, ఆకాశగంగ, గోగర్భం, కుమారధార, పసుపుధార జలాశయాలు ప్రధాన నీటి వనరులుగా ఉన్నాయి. వరదనీటి ప్రవాహంతో మొత్తం ఐదు జలాశయాల్లోకి నీరు చేరుకుంటోంది. గోగర్భం డ్యామ్ పూర్తిగా నిండిపోవడంతో ఒక గేటును తెరిచి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుత నీటి నిల్వలు తిరుమలకు 215 రోజుల తాగునీటి అవసరాలకు సరిపోతాయి. శుక్రవారం ఉదయం 8 గంటల సమయానికి జలాశయాల నీటిమట్టం వివరాలు ఇలా ఉన్నాయి. పాపవినాశనం డ్యామ్ 696.05 మీ, ఎఫ్ఆర్ఎల్ 697.14 మీ, నిల్వ సామర్థ్యం 5240.00 లక్షల గ్యాలన్లు, ప్రస్తుత నిల్వ 4890.65 లక్షల గ్యాలన్లు. గోగర్భం డ్యామ్ 2893.80 అడుగులు ఎఫ్ఆర్ఎల్ 2894.00 అడుగులు, నిల్వ సామర్థ్యం 2833.00 లక్షల గ్యాలన్లు, ప్రస్తుత నిల్వ 2804.89 లక్షల గ్యాలన్లు. ఆకాశగంగ డ్యామ్ 863.10 మీ, ఎఫ్ఆర్ఎల్ 865.00 మీ, నిల్వ సామర్థ్యం 685.00 లక్షల గ్యాలన్లు, ప్రస్తుత నిల్వ 537.00 లక్షల గ్యాలన్లు. కుమారధార డ్యామ్ 896.15 మీ, ఎఫ్అర్ఎల్ 898.24మీ, నిల్వ సామర్థ్యం 4258.98 లక్షల గ్యాలన్లు, ప్రస్తుత నిల్వ 3739.05 లక్షల గ్యాలన్లు. పసుపుధార డ్యామ్ 893.20 మీ, ఎఫ్ఆర్ఎల్ 898.24 మీ, నిల్వ సామర్థ్యం 1287.51 లక్షల గ్యాలన్లు, ప్రస్తుత నిల్వ 548.16 లక్షల గ్యాలన్లు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

## - శ్రీకాళహస్తీశ్వర ఆలయం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రారంభం



ప్రజాభూమిప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్
శ్రీకాళహస్తి పట్టణంలోని ఒకటవ వార్డు వీయంపల్లిలో శుక్రవారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైయస్సార్‌సీపీ నాయకులు మాజీ శ్రీకాళహస్తీశ్వర ఆలయం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రారంభించారు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, శ్రీకాళహస్తి సమన్వయకర్త బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో ఈ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం వల్లే పేద విద్యార్థులు డాక్టర్, ఇంజనీర్, ప్రొఫెసర్ అయ్యే స్థాయికి ఎదిగారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఒక రూపాయితోనే ఎంబీబీఎస్ చదవగలిగే అవకాశం ఉండేది. కానీ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీసుకుంటున్న ప్రైవేటీకరణ విధానం వల్ల ఇప్పుడు ఒక్క సీటు కోసం ఐదు నుంచి ఆరు కోట్లు అవసరమవుతోంది. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఇది అందని కలగా మారుతోంది అని పేర్కొన్నారు అలాగే, ప్రభుత్వమే వేల ఎకరాలు, భవనాలు, నిధులు ఇచ్చి మెడికల్ కాలేజీలు నిర్మించింది. ఇప్పుడు కేవలం నాలుగవ వంతు పెట్టుబడితో ప్రైవేటు వ్యక్తులు వాటిని స్వాధీనం చేసుకోవడం అన్యాయం. ఆ పెట్టుబడిని ప్రభుత్వమే పెట్టి, నిరుపేదలు, దళితులు, మైనారిటీలు, మధ్యతరగతి విద్యార్థులకు ఉచితంగా సీట్లు ఇస్తే, ప్రతి ఒక్కరూ వైద్యులు కావచ్చు. ఉచిత విద్య పొందిన వైద్యుడు ఉచిత సేవ చేయాలనే ఆలోచనతో ముందుకు వస్తాడు అని వివరించారు. జగన్ మోహన్ రెడ్డి కాలంలో 17 మెడికల్ కాలేజీలకు శంకుస్థాపన జరిగినప్పుడు మధ్యలో ప్రభుత్వం మారడంతో ఆ పనులు ఆగిపోయాయి. ప్రైవేటీకరణ కొనసాగితే రాష్ట్రంలో ప్రభుత్వ కళాశాలలు పూర్తిగా మాయమవుతాయి. ఈ అన్యాయ నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాలతో రాష్ట్ర గవర్నర్కి మన ఆవేదన తెలియజేస్తాం. నిరంకుశ నిర్ణయాలు తీసుకుంటున్న చంద్రబాబు నాయుడికి జ్ఞానోదయం కలగాలని ఆకాంక్షిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు నాయకులు పసల రమణయ్య, పసల సురేష్, పసల రామచంద్రయ్య, పసల కమలాకర్, సి.ఆర్.టి. ప్రసాద్, పసల ఈశ్వరయ్య, పసల కృష్ణయ్య, షేక్ సిరాజ్ భాష, పటాన్ ఫరీద్, సూరా సురేష్, ఉత్తరాది శరవణ కుమార్, ముని కృష్ణారెడ్డి, పులి రామచంద్ర, కమి వెంకటేశ్వర్లు, కొత్తపాటి శ్రీనివాసులు రెడ్డి, ఆవుల శ్రీనివాసులు, కాగితాల వెంకటాచలం, పసల నాగరాజు, కూలి నవీన్, నక్క రమణయ్య, నక్క శేఖర్, నక్క మనోహర్, నక్క గోపి, పసల మోహన్ కృష్ణ, పసల సోము, పసల పవన్, కూలి భాను, కూలి గంగయ్య, అర్ధమాల లోకేష్, పసల యుగంధర్, కయ్యూరి కోదండం, కొబాకు శంకర్, నాగరాజు వర్మ, పసల తిరుపాలు, పైపురి మహేష్, పసల లష్మీ కృష్ణ, పసల దేవేంద్ర సాగర్, పసల శివ, పసల సుజిత్, పసల గోవర్ధన్, కూలి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఐతే పల్లి నుండి కొట్టాల కు వెళ్లే రహదారిపై రాకపోకలు తాత్కాలికంగా నిలిపివేత..!



ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:
చంద్రగిరి మండలం పరిధిలోని ఐతే పల్లి నుండి కొట్టాలకు వెళ్లే మార్గమధ్యంలో పుల్లిత్తి వారి పల్లి గ్రామం వద్ద ఉన్న స్వర్ణముఖి నది ఉధృతంగా ప్రవహించడంతో, రహదారిపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు మరియు పోలీసులు జాగ్రత్త చర్యల్లో భాగంగా రహదారి మార్గంలోని రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు.



# శ్రీసిటీలో 'నిట్టన్ ఇండియా' అదనపు ఉత్పత్తి కేంద్రం ప్రారంభం






ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:
శ్రీసిటీలోని జపాన్‌కు చెందిన నిట్టన్ వాల్వ్ కంపెనీ లిమిటెడ్ అనుబంధ సంస్థ నిట్టన్ ఇండియా టెక్ పరిశ్రమ అదనపు ఉత్పత్తి కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. హ్యుందాయ్, హోండా, టయోటా, అశోక్ లేలాండ్, రాయల్ ఎన్ఫీల్డ్, యమహా, హెచ్ ఎం ఎస్ ఐ వంటి ప్రముఖ ఆటోమొబైల్ సంస్థలకు వాల్వ్‌లు సరఫరా చేస్తున్న నిట్టన్ ఇండియా, ఈ విస్తరణతో వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని 12 మిలియన్ నుండి 24 మిలియన్ ఇంజిన్ వాల్వ్‌లకు పెంచింది. ఈ సందర్భంగా నిట్టన్ ఇండియా టెక్ మేనేజింగ్ డైరెక్టర్ యంగ్ ఓ కో మాట్లాడుతూ, నిట్టన్ కంపెనీలో 2018 అక్టోబర్ లో ప్రారంభమైన తన ప్రయాణాన్ని, లక్ష్యాన్ని గుర్తు చేసుకుంటూ, సంస్థ అభివృద్ధిలో ఇదొక మైలురాయి అని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత విస్తరించే దిశగా ముందుకు సాగుతాం అన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన హ్యుందాయ్ మోటార్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ సుందర్ మాట్లాడుతూ, నిట్టాన్ బృందానికి అభినందనలు తెలిపారు. నిట్టన్ నాణ్యమైన ఉత్పత్తులు తమ సంస్థ హ్యుందాయ్ విజయంలోనూ కీలక భాగస్వామిగా మారిందని కితాబిచ్చారు. ఈ విస్తరణ భారతదేశంలో తమ సంస్థ ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తుందని జపాన్ నిట్టన్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ లీ తై హ్వాన్ పేర్కొన్నారు. తమ బృందం కృషి, మార్కెట్‌లో పెరుగుతున్న డిమాండ్‌కు ఇది నిదర్శనం అన్నారు. నిట్టన్ టీమ్‌ను అభినందించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా. రవీంద్ర సన్నారెడ్డి, 2014లో శ్రీ సిటీలో ఏర్పాటైన నిట్టన్ కంపెనీ, నాణ్యత ప్రమాణాలకు పెద్దపీట వేస్తూ బలమైన ముద్రను చాటుకుందని తన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విస్తరణ ప్రపంచ స్థాయిలో కంపెనీ ప్రతిష్ఠను మరింత పెంచుతుందన్నారు. వేడుకగా సాగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిట్టన్ గ్రూప్ ప్రముఖులు టెరుఆకి ఆండో, యుమికో షిండో, చో సియంగ్ హ్యున్, రో యూన్ హెూ తదితరులు పాల్గొన్నారు. కాగా, నూతన ప్లాంట్ సుమారు 7 ఎకరాల్లో 7,350 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. సంస్థ మొత్తం పెట్టుబడి ?257 కోట్లకు పెరిగింది. ఉద్యోగుల సంఖ్య 270 నుంచి 370కి పెరిగి, స్థానిక ఉపాధి అవకాశాలను పెంపొందించింది.

# స్వర్ణముఖి నదిలో విషాదం

- ఏడుగురు విద్యార్థుల్లో నలుగురు ప్రవాహంలో కొట్టుకుపోయి గల్లంతు
- రక్షక బృందాల గాలింపు కొనసాగుతోంది



ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు :
తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వేదాంతపురం అగ్రహారం వద్ద శుక్రవారం సాయంత్రం హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. సాయంత్రం సమయం కావడంతో స్నానార్థం స్వర్ణముఖి నదికి వచ్చిన ఏడుగురు విద్యార్థులు నదిలోకి దిగారు. ప్రకాశ్, చిన్న, తేజ, బాలు, విష్ణు, మునిరత్నం, కృష్ణ అనే విద్యార్థులు కలిసి స్నానం చేస్తుండగా, అకస్మాత్తుగా నది ప్రవాహం ఉధృతమై వారిలో నలుగురు ప్రకాశ్, చిన్న, తేజ, బాలు ప్రవాహానికి కొట్టుకుపోయారు. అయితే మిగిలిన ముగ్గురు విద్యార్థులు స్థానికుల సహాయంతో బయటపడగలిగారు. వారు వెంటనే తిరుచానూరు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న సీఐ సునీల్ కుమార్ బృందంతో కలిసి ఘటనాస్థలికి చేరుకుని గల్లంతైన విద్యార్థుల కోసం గాలింపు ప్రారంభించారు. రాత్రివేళల్లో ఒక విద్యార్థి మృతదేహం బయటపడగా, మిగిలిన మరో ముగ్గురి కోసం రక్షక బృందాలు లోతైన నదిలో గాలింపును కొనసాగిస్తున్నాయి. ఈ ఘటనతో ప్రాంతమంతా విషాద మయమైంది. విద్యార్థుల తల్లిదండ్రులు, బంధువులు ఆవేదనతో కన్నీరుమున్నీరవుతున్నారు.

# దేవాలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా : విశాలాక్షి

- శ్రీకాళహస్తి దేవస్థానం ధర్మకర్తలి సభ్యులుగా కోలా విశాలాక్షి ప్రమాణ స్వీకారం
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ సతీమణి





సూర్య ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :
దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యురాలిగా కోలా విశాలాక్షి ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ ప్రాంగణంలోని శ్రీ గురు దక్షిణామూర్తి స్వామివారి సన్నిధిలో, ఆలయం కార్యనిర్వాహణాధికారి టి. బాపిరెడ్డి సమక్షంలో, శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రమాణ స్వీకారం అనంతరం కోలా విశాలాక్షి మాట్లాడుతూ దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వాయు లింగేశ్వర స్వామి వారి సేవ చేసే అవకాశం రావడం నాకు గౌరవంగా భావిస్తున్నాను. ఆలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను అన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, రాష్ట్ర సంఘటనా మంత్రి నూకల మధుకర్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా తనతో పాటు ధర్మకర్తల మండలిలో నియమితులైన ఇతర సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ, ఎన్డీఏ కూటమి నాయకులు, కోలా ఆనంద్ అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్ ను సన్మానించిన జనసేన నాయకుడు తపసి మురళి రెడ్డి..!



ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:
చంద్రగిరి నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు తపసి మురళి రెడ్డి ,జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను తిరుపతి పద్మావతి గెస్ట్ హౌస్ నందు కలిసి దుస్సాలవతో సన్మానించారు. వీరితో పాటు తిరపతి రూరల్ మండల అధ్యక్షులు జనసేన నియోజకవర్గ నాయకులు వెంకట్ రాయల్, తొండవాడ గ్రామం జనసేన పార్టీ కమిటీ అధ్యక్షులు నాగేంద్రబాబు, జనసేన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.



# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ - 28న చేపట్టనున్న ప్రజా ఉద్యమం



ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్
మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో 28న చేపట్టనున్న ప్రజా ఉద్యమం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించిన గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి ఎమ్మెల్సీ మెరిగ మురళీధర్. ఎమ్మెల్సీ మేరీగా మురళీధర్ మాట్లాడుతూ..ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు చంద్రబాబు నాయుడు అప్పనంగా కట్టబెట్టడాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఇప్పటికే సచివాలయ వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. కోవిడ్ సమయంలోనే కాకుండా గత ఐదేళ్లలో సచివాలయ వ్యవస్థ ఎలాంటి సేవలందించిందో ప్రజలందరికీ తెలుసు అన్నారు.గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాడు, నేడు కార్యక్రమం ద్వారా 44 వేల ప్రభుత్వ పాఠశాలలను ఆధునికరించి వసతులు కల్పించే దిశగా అడుగులు వేస్తే ఈ రోజు కూటమి ప్రభుత్వం వాటన్నిటిని నిలిపివేసి ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో మద్యం షాపులను పారదర్శకంగా ప్రభుత్వమే నిర్వహిస్తుంటే ఈ రోజు ప్రభుత్వం మద్యం షాపులన్నిటిని టిడిపి నేతలకు కట్టబెట్టి పరిమిట్ రూములు ఏర్పాటు చేసి విచ్చల విడిగా మద్యం అమ్మకాలు సాగిస్తుందన్నారు. ఈ రోజు కూటమి ప్రభుత్వం పోర్టులను రోడ్లు ఇలా అన్నింటినీ ప్రైవేటు పరం చేయడమే లక్ష్యంగా పాలన సాగిస్తుందన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పగిస్తున్నామని చెబుతూ.. వారికి సంబంధించిన మంత్రులు, ఎమ్మెల్యేలకు కారు చౌకగా అమ్మేస్తున్నారని మండిపడ్డారు. ఈ రోజు ఒక మెడికల్ కళాశాల తీసుకురావాలంటే సుమారు 500 నుంచి 800 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే పరిస్థితి మెడికల్ కళాశాల తీసుకురావడం ఒక వ్యవస్థ అని పేర్కొన్నారు. ఈ రోజు అలాంటి వ్యవస్థలను కారు చౌకగా ఎకరా వంద రూపాయలకు చంద్రబాబు నాయుడుకి సంబంధించిన వ్యక్తులకు ఎమ్మెల్యేలకు కట్టబెడుతున్న తీరును ప్రజలందరూ చూసి అసహ్యించుకుంటున్నారని అన్నారు. ఏ ప్రభుత్వమైన ఐదేళ్ల కాలంలో ఒక మెడికల్ కళాశాలను తీసుకురావడం అంటే విప్లవాత్మకమైన మార్పని అలాంటిది 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పని చేశానని చెబుతున్న చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రానికి ఇప్పటి వరకు ఒక్క మెడికల్ కళాశాలను కూడా తీసుకురాలేకపోయారని అన్నారు.స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన ప్రారంభమయ్యే వరకు ఈ రాష్ట్రంలో కేవలం 11 మెడికల్ కళాశాలలు మాత్రమే ఉంటే జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత ఏకంగా 17 నూతన మెడికల్ కళాశాలలను రాష్ట్రనికి తీసుకురావడం జరిగింది అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి వాటన్నిటికీ సంబంధించిన అనుమతులను జీఓలను జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చారని తెలిపారు. దశల వారీగా మెడికల్ కళాశాలలను పూర్తిచేయాలని సంకల్పంతో 8,600 కోట్ల రూపాయల నిధులు సమీకరించి ప్రణాళిక బద్ధంగా వాటిని పూర్తి చేయాలని నిర్ణయించారని తెలిపారు. 2023 ఏడాది కల్లా అయిదు మెడికల్ కళాశాలలు పూర్తి చేయాలి అలాగే 2026కు ఏడు కళాశాలలు ప్రారంభించాలి. ఏదైతే నాడు నేడు లో 43 వేల ప్రభుత్వ పాఠశాలలను షెడ్యూల్స్ వేసుకొని ఏ విధంగా అభివృద్ధి చేశారో అదే విధంగా మెడికల్ కళాశాలలను పూర్తి చేయాలనే లక్ష్యంతో జగన్మోహన్ రెడ్డి పని చేశారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి గారు 2023 ఏడాదికీ ఐదు మెడికల్ కళాశాలను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేశారని అన్నారు. 2025కి మరో ఐదు కళాశాలలు పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తూ 2024లో ఒక మెడికల్ కళాశాలను పూర్తిచేయడం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మిగిలిన 10 మెడికల్ కళాశాలలను పూర్తి చేయాల్సిన బాధ్యత ఉన్న చంద్రబాబు నాయుడు వాటిని నేను పూర్తి చేయలేను. ఈ 10 మెడికల్ కాలేజీలు పూర్తి చేయాలంటే నాకు 25 ఏళ్లు సమయం పడుతుందని చెప్పి చంద్రబాబు నాయుడు వాటన్నింటినీ ప్రైవేటుకు అమ్మేస్తున్నానని నిస్సిగ్గుగా మాట్లాడిన తీరును ప్రజలందరూ అసహ్యించుకున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలకు చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పలేకపోతున్నారని అన్నారు. 10 మెడికల్ కళాశాలలు పూర్తి చేయాలంటే 4,800 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చవుతుందని 3 లక్షల కోట్ల మన రాష్ట్ర బడ్జెట్ లో 4,800 కోట్లను ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి ఖర్చు చేయలేదా ప్రజలకు చెప్పాలన్నారు. లక్ష కోట్ల రూపాయలు వెచ్చించి అమరావతిని నిర్మిస్తామని చెబుతున్న చంద్రబాబునాయుడు. వైద్య విద్యకు సంబంధించి. పేదల ప్రజల ఆరోగ్యానికి సంబంధించి 4,800 కోట్ల రూపాయలను దశల వారీగా ఖర్చు చేయలేరా చెప్పాలన్నారు. నియోజకవర్గానికి 60 వేల సంతకాలను సేకరిం చాలని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశిస్తే తాము నియోజకవర్గానికి లక్ష సంతకాలు చేపట్టే దిశగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తద్వారా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్తుంటే ప్రజల నుంచి అపూర్వమైన స్పందన వస్తుందని అన్నారు. ఎక్కడకు వెళ్లిన ప్రజలు చంద్రబాబు నాయుడు అనాలోచిత నిర్ణయాలను తీవ్రంగా వ్యతిరేకిస్తు సంతకాలు చేస్తున్న తీరును చూస్తుంటే ఇవి కోటి సంతకాలు కాదు రెండు కోట్ల సంతకాలైన ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదన్నారు. కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్య మ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 28వ తేదీ ప్రతి నియోజకవర్గంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టి సమీపంలోని తాసిల్దారు, ఆర్డిఓ, డి ఆర్ఓ కార్యాలయంలో అధికారులకు మెమోరాండం అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఖండిస్తూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఇప్పటి వరకు చేసిన కార్యక్రమాలన్నీ విజయవంతంగా నిర్వహించామని ఈ కార్యక్రమాన్ని కూడా దిగ్విజయంగా నిర్వహించి ప్రభుత్వం మెడలు వంచుచుతామన్నారు. ఈ కార్యక్రమంలో చెవురు విజయ్ మోహన్ రెడ్డి, కోడూరు మీరా రెడ్డి, మెట్ట రాధాకృష్ణ రెడ్డి, నాసిన నాగులు, ఓడూరు బాలకృష్ణ రెడ్డి, యళ్ల.శ్రీనివాసులు రెడ్డి, గూడూరు నియోజకవర్గ అంగన్వాడీ అధ్యక్షులు జమల్లా.సుకన్య, టౌన్ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, కోట మండల కన్వీనర్ పలగాటి సంపత్ రెడ్డి, చిట్టమూరు మండల కన్వీనర్ సనా రెడ్డి.శ్రీనివాసులు రెడ్డి, రాజీవ్ రామ్ రెడ్డి, శశి రెడ్డి, వాకాడు మండల కన్వీనర్ సుధాకర్ నాయుడు, అట్లా శ్రీనివాసులు రెడ్డి, రూరల్ మండల అధ్యక్షులు మల్లు.విజయ కుమార్ రెడ్డి, రూరల్ మండల నాయకులు మహేంద్ర రెడ్డి, జనార్ధన్ రెడ్డి, గూడూరు నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు మండల రాజేష్, గూడూరు నియోజకవర్గ మేధావి వర్గం అధ్యక్షులు నందవరం సుబ్బారావు, గూడూరు నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు జలీల్, గూడూరు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు లోకేష్ రెడ్డి, లోక కళ్యాణ్ రెడ్డి, సర్వేపల్లి శీనయ్య, మురళి, రఫీగారు, సుభాన్, పూర్ణ చంద్ర, అల్తాఫ్, శైలేష్, సురేష్ రెడ్డి, జహీర్ బాషా, చింతల శ్రీనివాసులు, శ్రీనాథ్, గోకుల్ కృష్ణ, బుజ్జ మాధవ్, రవీంద్ర, జయరామయ్య, తదితరులు అనుబంధ సంస్థల నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

## అధైర్య పడొద్దు- అన్నదాతకు అండగా ఉంటాం

**ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం.**
**నేలనంటిన పంట పొలాలను పరిశీలించిన మంత్రి సుభాష్.**
**సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు.**



రామచంద్రపురం,ప్రజాభూమి ప్రతినిధి.

రాష్ట్రంలోని అన్నదాతలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందు ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం



అసెంబ్లీ నియోజకవర్గంలో వర్షాలు కారణంగా పలు మండలాల్లో పంటలు, నీట మునిగి నేలమట్టమయ్యాయి. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పంట పొలాలను మంత్రి సుభాష్ కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. అక్కడ రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అధైర్య పడవద్దు కూటమి ప్రభుత్వం మీకు అన్నివేళలా అండగా ఉంటుందంటూ భరోసా ఇచ్చారు. ఎంతమంది రైతులు క్రాఫ్ ఇన్సూరెన్స్ చేయించుకున్నారో తెలుసుకొని ఒక నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రామచంద్రపురం, కె. గంగవరం, కాజులూరు మండలాల్లో మొత్తం 36,511 ఎకరాల్లో ఖరీఫ్ పంటలు సాగులో ఉన్నాయని, అందులో సుమారు 2,056 ఎకరాల్లో పంటలు పడిపోయినట్లు గుర్తించామన్నారు. ప్రస్తుతం పంటలు గింజ గట్టిపడే దశ నుండి పాలు నిండే దశ వరకు ఉన్నాయన్నారు. అకాల వర్షాల కారణంగా రైతాంగం ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఈ సీజన్లో పంట అంచనా దిగుబడి సుమారు 1.49 లక్ష మెట్రిక్ టన్నులుగా ఉందన్నారు.
వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో పంటల పరిశీలనలు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తూ, నష్టపోయిన రైతులకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. అలాగే68 పీపీసీలు ద్వారా ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు ఈ అక్టోబర్ 27 నుండి నవంబర్ 10 వరకు ప్రారంభమయ్యే అవకాశం ఉందని మంత్రిమంత్రి సుభాష్ వెల్లడించారు. అన్నదాతలు కలత చెందవద్దని, రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. మంత్రి సుభాష్ వెంట కూటమి పార్టీ నాయకులు, అధికారులు ఉన్నారు.

## పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలి....

**ప్రకాష్ నగర్ సానిటరీ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించిన కమిషనర్**
**రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాజమండ్రి నగరాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత మెరుగ్గా చేపట్టాలని కమిషనర్ రాహుల్ మీనా ఆదేశించారు. శుక్రవారం తెల్లవారుజామున 8వ వార్డు ప్రకాష్ నగర్ పరిసర ప్రాంతాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక శానిటరీ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు, రిజిష్టర్లను పరిశీలించారు. ప్రతిరోజూ ఎంతమంది పారిశుద్ధ్య కార్మికులు విధులకు వస్తున్నది ఆరా తీశారు. ఉదయం 7 గంటలకు కల్లా డోర్ టూ డోర్ చెత్త సేకరణ మొదలు కావాలని ఆదేశించారు. ప్రతి వాహనానికి రూట్ మ్యాట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. అలాగే పలు వీధులలో శానిటేషన్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్వహణ విధానాన్ని పరిశీలించి సిబ్బందికి పలు ఆదేశాలిచ్చారు. వర్షాల నేపథ్యంలో సైడ్ కాలువల్లో ఎక్కడా నీరు నిలిచిపోకుండా ఎప్పటికప్పుడు పూడికను తొలగించాలన్నారు. రోడ్లపైన వ్యర్థాలు ఉండటానికి వీల్లేదని ఊడ్చిన చెత్తను ఎప్పటికప్పుడు ఎత్తివేయాలన్నారు. ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని. ఇందు కోసం స్థల యజమానులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అలాగే ఖాళీ స్థలం చుట్టూ గ్రీన్ మ్యాట్ ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా స్థానికులు చెత్త వేయకుండా పరిరక్షించ వచ్చన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా తెలిపారు . ఆయన వెంట నగర ఆరోగ్యశాఖాధికారి వినూత్న, ఇతర అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నారు.

## నేడు చిన్న ఏలూరు లో అయ్యప్ప స్వామి లక్ష బిళ్వార్చన కార్యక్రమందాడిశెట్టి అనంత బాబ్జి

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండలం చిన్న ఏలూరు గ్రామంలో అక్టోబర్ 25 తేది శనివారం రాత్రి లక్ష్మీ గణపతి ఆలయం వద్ద ప్రముఖ వేద పండితులు ప్రదీప్ శర్మ,సత్తిబాబు పంతులు ఆధ్వర్యంలో వేలు గురుస్వామి,చంటి గురుస్వామిల పర్యవేక్షణలోచిన్న ఏలూరు గురు స్వాములు గళ్ళా పెద్ద,పేరిచర్ల గౌరి,కరుసూదుల మణికంఠల సౌజన్యంతో అయ్యప్ప స్వామి లక్ష బిళ్వార్చన కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. అయ్యప్ప స్వాములతో పాటు మాలాధారణ చేసిన భక్తులందరూ పాల్గొని జయప్రదం చేయాలని దాడిశెట్టి అనంత బాబ్జి స్వామి మీడియాకి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా దాడిశెట్టి అనంత బాబ్జి స్వామి మీడియాతో మాట్లాడుతూ చిన్న ఏలూరు గ్రామ ప్రజలు అయ్యప్ప స్వాముల సహాయ సహకారాలతో ప్రత్యేక ఆకర్షణగా కేరళ వాయిద్యాలతో పాటు కళశ పూజ,పేట తుళ్ళు,పడిపూజ,అఖండ హారతి కార్యక్రమాలు జరగనున్నాయని తెలిపారు. పూజ అనంతరం స్వాములకు వడి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాములు బత్తుల గంగాధర్,దాడిశెట్టి గంగాధర్ పాల్గొన్నారు.

## లారెన్స్ ల్యాబ్ సౌజన్యంతో ఆధునిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు నిర్మించిన షెడ్ ప్రారంభం..

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ**

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన టెన్సైల్ మెంబ్రేన్ విశ్రాంతి షెడ్‌ను ఈరోజు ఎమ్మెల్యే సత్యప్రభ శుక్రవారం ప్రారంభించారు. సుమారు రూ. 2 కోట్లు 50 లక్షల వ్యయంతో లారస్ ల్యాబ్స్ సౌజన్యంతో ఈ ఆధునిక సదుపాయాన్ని ఆలయ పడమట గోపురం



వద్ద ఏర్పాటు చేశారు. ఈ విశ్రాంతి షెడ్‌లో భక్తుల సౌకర్యం కోసం దర్శన టికెట్ కౌంటర్లు, వ్రత బుకింగ్ కౌంటర్లు, అలాగే ప్రసాద విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే సత్యప్రభ స్వయంగా ఈ కౌంటర్లను ప్రారంభించి, భక్తుల సేవకు అందుబాటులో తీసుకు వచ్చారు. అనంతరం ఎమ్మెల్యే నిత్యాన్నదాన శాలను సందర్శించి ,అక్కడ భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదం నాణ్యతను పరిశీలించారు. కొంతసేపు స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించి, ఆహార నాణ్యతపై వారితో మాట్లాడారు. భోజనం రుచి, పరిశుభ్రత, సేవ పట్ల భక్తులు సంతృప్తిని వ్యక్తం చేయడంతో ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. తదుపరి ఎమ్మెల్యే దేవస్థాన సిబ్బందికి భక్తుల సౌకర్యాలపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే స్థానిక టీడీపీ నాయకులతో కలిసి కొండపై స్తానిక నాయకుడు పసుపులేటి చక్రి ఏర్పాటు చేసిన జ్యూస్ షాపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, లారస్ ల్యాబ్స్ ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సెక్యూరిటీ గార్డ్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలి

**– మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ సెక్యూరిటీ వర్కర్స్ యూనియన్ 8 మహాసభలో..**
**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ గార్డ్స్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి లో శుక్రవారం మధ్యాహ్నం స్థానిక యూనియన్ కార్యాలయం వద్ద 8 వ మహాసభ కామ్రేడ్ రామయ్య అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర



కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ కాంట్రాక్టర్ సెక్యూరిటీ గార్డ్స్ కు జీవో ప్రకారంగా జీతాలు మంజూరు చేయడం లేదని, శ్రమకు తగిన వేతనం రావడం లేదని శ్రమ దోపిడీకు గురి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 138 ప్రకారంగా ఈపీఎఫ్ ఈఎస్ఐ తో కలిపి వేతనంగా 18600 రూపాయలు మంజూరు చేయవలసి ఉండగా కేవలం 12 వేల ఒక వంద రూపాయలు మాత్రమే మంజూరు చేస్తున్నారని తెలిపారు . అదనపు డ్యూటీల బకాయి వేతనాలు, ఈపీఎఫ్ ఈఎస్ఐ తో కలిపి వెంటనే చెల్లించాలని, సెక్యూరిటీ గార్డ్స్ కు వారాంతపు సెలవుతోపాటు సంవత్సరానికి 21 పండగ సెలవులు అమలు చేయాలని, సెక్యూరిటీ గార్డ్స్ ను ఆప్కాస్ లో విలీనం చేయాలని డిమాండ్ చేశారుఅలాగే సెక్యూరిటీ గార్డ్స్ కు తుమ్మిన, దగ్గిన ఉపాధి నిలిపి వేస్తున్నారని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన వ్యాఖ్యానించారు. యూనిఫారం రెండు జతలు అందజేసి కుట్టు కూలి మంజూరు చేయాలనన్నారు . పిఎఫ్ ఈఎస్ఐ ఖాతాలో జమైనది ఎప్పటికప్పుడు సెక్యూరిటీ గార్డ్ కు తెలియపరిచేందుకు ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్ల నియమించాలని, ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో నిత్యం రోజుకి 4 వేల మంది పైనే వైద్య సౌకర్యం నిమిత్తం వస్తున్నా పేషెంట్లకు వారి బంధువులకు పార్కింగ్ స్థలం తీవ్రత ఇబ్బందులకు గురి చేస్తుందని, ప్రజలకు అసౌకర్యాలు ఏర్పడకుండా బైక్ పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసి పార్కింగ్ సమస్య తీర్చాలని తాటిపాక మధు అన్నారు. ఈ కార్యక్రమానికిఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే విధంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు ఇటువంటి తరుణంలో కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు వచ్చే నూతన కమిటీ సెక్యూరిట్ గార్డ్ సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఈ సభలో మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిబాబు, సిటీ అధ్యక్షుడు మోహన్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్. అనిల్ కుమార్, ఎం జాన్ బాబు, కాటూరి రాజు, కే వెంకటేష్, వి వెంకటరమణ, షఫీ ఖాన్, మేరా బి, రత్నం, ఎం వెంకటలక్ష్మి, ఎస్. వెంకటలక్ష్మి, రామలక్ష్మి, వి దుర్గాభవాని, గీతా దుర్గాభవాని తదితర సభ్యులు ప్రసంగించారు.

## తుని హాస్టల్ ఘటన పై సమగ్ర విచారణ జరిపించాలి

**ప్రభుత్వ ఉన్నతాధికారులు హాస్టల్ లోని సమ్యసలు పరిశీలించి మెరుగైన సౌకర్యాలు కల్పించాలి.**
**ఎస్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఎం గంగ సూరిబాబు..**



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

మండలకేంద్రం అయిన తుని పట్టణంలో ఆంధ్రప్రదేశ్ గురుకులం పాఠశాలలకి సంబంధించిన విద్యార్థిని ఘటన పై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం గంగా సూరిబాబు శుక్రవారం మీడియా ప్రజలతో మాట్లాడుతూ అన్నారు. ఆ హాస్టల్ లో మెరుగైన విద్యార్థినిలకు సౌకర్యాలు కల్పించాలి గంగ సూరిబాబు డిమాండ్ చేశారు. తుని హాస్టల్ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి పూర్తి దర్యాప్తు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు డిమాండ్ చేసారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయం లో సుమారు 473 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని చెప్పారు. వీరికి ఒక ప్రిన్సిపాల్ ముగ్గురు టీచర్లు, ఒక స్టాఫ్ నర్స్ పర్మినెంట్ పోస్టులు ఉన్నారని చెప్పారు. మిగిలిన 22 పోస్టులు సీఆర్టీలో రెండు, గెస్ట్ లో 10, ఐఎంజీలో 10 పోస్టులతో ఈ పాఠశాల నడుస్తుందని వివరించారు. ఈ పాఠశాలలో 473 మంది పిల్లలకు కేవలం 10 రూములు మాత్రమే ఉన్నయని, ఒక్కొక్క రూములో 80 మంది చొప్పున నాలుగు రూముల్లోవారు సర్దు కుంటున్నారని ఆయన చెప్పారు., మిగిలిన విద్యార్థులు చాలీచాలని చోటు లో ఒకే రూమ్లో అక్కడే క్లాసులు అక్కడే పడుకునే పరిస్థితి హాస్టల్ లో ఉందన్నారు. ఉన్న గెస్ట్ ఔట్సోర్సింగ్ లో ఉన్నటువంటి స్టాఫ్ వాచ్మెన్ గా వ్యవహరిస్తున్నారు. దీనివలన ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని గంగ సూరిబాబు వ్యాఖ్యానించారు . అమ్మాయి ఇంజక్షన్ చేయించుకోవాలనే ఉద్దేశంతో వెళ్లడంతో ఈ ఘటన జరిగింది. అసలు హాస్టల్లో స్టాఫ్ నర్స్ ఉండగా ఆవిడ సెలవుల్లో ఉండడంతో అమ్మాయి బయటికి వెళ్లే అవకాశం వచ్చింది. అలా కాకుండా ప్రభుత్వమే స్టాఫ్ నర్స్ సెలవుల్లో ఉంటే అదనంగా స్థానిక సిహెచ్సి నుండి గాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి గాని కనీసం నర్సులు గానీ, ఏఎన్ఎం గాని అక్కడ బాధ్యతలు నిర్వర్తించి ఉంటే ఈ ఘటనకు అవకాశం ఉండకం పోనన్నారు . హాస్టల్ కు గ్రౌండ్ సౌకర్యం లేదు, హాస్టల్ కు పక్కన ఉన్నటువంటి స్థలం కేటాయింపు కోసం అనేక సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న నేటికీ జిల్లా అధికారులు లకు స్థలం కేటాయించుకోవడంతో గురుకులం పాఠశాల అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటుంది. హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలను కోరుతూ భారత విద్యార్థి ప్రదర్శన ఎస్ఎఫ్ఐ ఇప్పటికే అనేక దపాలుగా జిల్లా అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన కనీసం అధికారులు పట్టించుకోకపోవడం వల్ల ఇటువంటి ఘటంలో జరుగుతున్నాయని విమర్శించారు. .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పగడాల.సత్యం,పి.జైరామ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఇలాంటి గురుకుల పాఠశాలలో ఏ విధంగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు మాకు ఎటువంటి సౌకర్యాలు ఉన్నాయి ఇంకా ఏ సౌకర్యాలు ఏర్పాటు చేయాలి ఇలాంటి ఘటనలు తిరిగి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టవచ్చు అనే అంశాలను పరిగణలోకి తీసుకొని జిల్లాలో ఉన్న అన్ని గురుకుల పాఠశాలలో కనీసం వారానికి ఒక రోజైనా పర్యటించి పర్యవేక్షిస్తే విద్యార్థులు విద్యను అభ్యసించడంతోపాటు వారి అవసరాలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లవచ్చునని ఎన్ని పోరాటాలు చేసిన అధికారులకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఆయా పాఠశాలల ముంగిట సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేయాలని గంగ సూరిబాబు విజ్ఞప్తి చేశారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకించండి

**అక్టోబర్ 28న ప్రజా ఉద్యమానికి సిద్ధం కండి ప్రజలకు పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి**



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

రాష్ట్రం లోని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయనికి వ్యతిరేకంగా కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అధ్యర్యంలో శుక్రవారం కాకినాడ బాలాజీ చెరువు సెంటర్ లో కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ద్వారంపూడి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఉద్యమం రచ్చబండ కార్యక్రమం కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో శుక్రవారం బోరున వర్షం కురుస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా ప్రజల నుండి కోటి సంతకాలను సేకరించారు. ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్య అందకుండా చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు మాట్లాడుతూ ప్రజా డబ్బుతో నిర్మాణం ప్రారంభమైన పది ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ మేనేజ్మెంట్‌కు అప్పగిస్తూ, పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్(పీపీపీ) మోడల్‌లో నడపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థుల నుంచి వైద్య నిపుణుల వరకు అందరిలోనూ ఈ నిర్ణయం ఆందోళన రేపుతోంది. ఈ అడుగును తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో రాష్ట్రం ఉండడం వల్ల తీసుకోవాల్సిన ప్రయోజనకరమైన సంస్కరణగా అధికారపక్షం పేర్కొంటోంది. ప్రతిపక్ష వైసీపీ మాత్రం దీన్ని ప్రజల ఆస్తులను ప్రైవేటు చేతుల్లో పెట్టి సామాన్యులకు వైద్య విద్యను, ఆరోగ్య సేవలను అందని ద్రాక్షగా మార్చే ద్రోహాత్మక చర్యగా విమర్శిస్తోందన్నారు .మాజీ మేయర్ కాకినాడ సిటీ నగర అధ్యక్షురాలు సుంకర శివ ప్రసన్న సాగర్ మాట్లాడుతూ, జగన్ కాలంలో వైద్య కళాశాలలు పేదల కలలు నెరవేర్చాయని నేడు ఆ కలలపై ప్రైవేటు ముఠాలు దాడి చేస్తున్నాయని అన్నారు. ఇది వైద్య రంగంపై దాడి కాదని ప్రజల హక్కులపై దాడి అన్నారు.
కాకినాడ అర్బన్ దవలప్మెంట్ మాజీ చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి(కుమార్) మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల ఉన్నతి కోసం గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలను నిర్మాణానికి పూనుకుందన్నారు. వీటిలో 7 పూర్తి అయ్యాయని, రాష్ట్రంలో అభివృద్ధే జరగలేదంటూ కూటమి నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ కింద అందించే సేవలు బంద్ అయ్యాయని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ జరగకుండా ఆపేందుకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని తమ అధినేత వైఎస్ జగన్మోహన రెడ్డి చేపట్టారన్నారు. మాజీ కార్పొరేటర్ కిషోర్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం పేదలకు వైద్య విద్య ద్వారం తెరిచిందని అయితే చంద్రబాబు ఆ ద్వారం మూసేశాడని. వైద్య విద్య అంటే సేవ, దాన్ని వ్యాపారంగా మార్చడం పేదల భవిష్యత్తుపై దాడి గానే రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి సిటీ నగర అధ్యక్షురాలు సుంకర శివ ప్రసన్న సాగర్,కాకినాడ అర్బన్ దవలప్మెంట్ మాజీ చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, కాకినాడ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్ పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి, బాలత్రిపుర సుందరి మాజీ చైర్మన్ పెద్ది రత్నాజీ,మాజీ కార్పొరేటర్ రాగిరెడ్డి అరుణ్ కుమార్( బన్నీ)., కంపర బాబి , సంఘాని నందం,యార్లగడ్డ లక్ష్మి శ్రీరామచంద్రమూర్తి . ఖాలీద్ బిన వలి. బషీరుద్దీన్ . ఆలీ. బెజ్జంగి సుధాకర్. వరిపల్లి కృష్ణవేణి. దాకరపు వరప్రసాద్ సంగాని నందం పంతాడి బ్రహ్మానందం వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లా వెంకన్న నర్సరీని సందర్శించిన విద్యార్థులు

ప్రజా భూమి ప్రతినిధి ఆలమూరు

కడియం నర్సరీలు విజ్ఞానంతో పాటు ఆయుర్వేదానికి సంబంధించిన అన్ని మొక్కలు ఉత్పత్తి అవ్వడం మన అదృష్టమని, విద్యార్థులు ఈ నర్సరీలను సందర్శించి పరిశీలిస్తే ఎంతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని ఆలమూరు మండలం చెముడులంక ఎస్ టి ఎస్ ఎన్ ఎమ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శివరాంకుమార్ అన్నారు. శుక్రవారం విద్యార్థులు పరిశ్రమ సందర్శనలో భాగంగా కడియం పల్ల వెంకన్న నర్సరీని సందర్శించారు. ఈ నర్సరీలో ఉత్పత్తి అవుతున్న మొక్కల యొక్క ఉపయోగాలను ఆ పాఠశాల 9, 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి పరిశీలించి వాటి యొక్క ఉపయోగాలను నర్సరీ మేనేజింగ్ డైరెక్టర్ పల్ల గణపతి నుండి అడిగి తెలుసుకున్నారు. ఆయుర్వేదానికి సంబంధించిన వివిధ మొక్కలతో పాటు ఆహ్లాదానిచ్చే మొక్కలు, దేశ విదేశాల నుండి దిగుమతి చేసుకున్న మొక్కల నుండి కొత్త మొక్కల ఉత్పత్తి, వాటి యొక్క ఉపయోగాలు వాటిని పెంచే విధానాల గురించి విద్యార్థులకు వివరించారు. ఏ సమయంలో ఎరువులు వెయ్యాలి, మొక్కలపై రసాయన క్రిమిసంహారక మందులు పిచికారి చేయాలో వివరించారు. ఈ నర్సరీలో రూపుదిద్దుకుంటున్న ఒక్కొక్క మొక్క మానవ జీవితాలకు ముడిపడి ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బయాలజీ ఉపాధ్యాయురాలు ఎస్ లక్ష్మీరత్నం, వృత్తి విద్య ఉపాధ్యాయులు కే శ్రావణి, వి సూర్యకిరణ్, కోఆర్డినేటర్ రమేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI.NO:APTEL/25/A1220 CELL: 9502116677

ప్రజాభూమి

జనరల్ 13

శనివారం 25, అక్టోబర్ 2025

# ఇక నుంచి బ్యాంకు ఖాతాకు నలుగురు నామినీలు

## నవంబర్ 1 నుంచి అమలు




ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

బ్యాంకు ఖాతాలు, లాకర్లు ఉన్న వారికి ఇప్పటిదాకా ఒక్కరినే నామినీగా పేర్కొనే అవకాశం ఉండేది. కానీ, ఇకపై నలుగురిని నామినీగా ఉంచే వీలుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ కొత్త నిబంధనలు నవంబరు 1, 2025 నుంచి అమల్లోకి రానున్నాయి. మన దేశంలోని బ్యాంకుల్లో దాదాపు రూ.67,000 కోట్లకు పైగా డబ్బు ఎవరూ వెనక్కి తీసుకోకుండా అలా ఉండిపోయింది. ఖాతాదారుడు మరణించిన తర్వాత, ఉన్న ఒక్క నామినీ అందుబాటులో లేకపోవడం, లేదా క్లెయిమ్ చేసుకోకపోవడం వల్ల ఇలా జరుగు తోంది. దీంతో కుటుంబ సభ్యులు, డబ్బులు వెనక్కి తీసుకోవడం కోసం పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం ఈ కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. ఇవి బ్యాంకు పొదుపు ఖాతా, ఫిక్స్డ్, రికరింగ్ డిపాజిట్ ఖాతాలతో పాటు, లాకర్లకూ వర్తిస్తాయి.

**ఒకేసారి నలుగురి నామినేషన్ :** మీరు మీ ఖాతాకు ఒకేసారి నలుగురిని నామినీలుగా పేర్కొన వచ్చు. అంతేకాదు, ఎవరికి ఎంత వాటా (శాతం) వెళ్లాలి అన్నదీ మీరే నిర్ణయించుకోవచ్చు. జీవిత భాగస్వామికి 50 శాతం, మిగతాది పిల్లలకు అన్నట్లు పంపకాలు చేయొచ్చు.

**ఒకరి తర్వాత మరొకరు :** నలుగురు నామినీలను వరుస క్రమంలోనూ ఏర్పాటు చేయొచ్చు. అంటే, మొదటి నామినీ అందుబాటులో లేకపోతే, రెండో నామినీకి అర్హత వస్తుంది. వారూ లేకపోతే మూడో వారికి...ఇలా ఒకరి తర్వాత మరొకరికి అవకాశం ఉంటుంది. డిపాజిట్ ఖాతాలకు పైన చెప్పిన రెండు పద్ధతుల్లో మీకు నచ్చిన విధానాన్ని ఎంచుకోవచ్చు. నామినీ పేర్లను నమోదు చేసేటప్పుడు, వారి ఫోన్ నంబరు, ఇ-మెయిల్ ఐడీ వంటి వివరాలూ ఇవ్వాలి. దీనివల్ల అవసరమైన సందర్భంలో బ్యాంకు వారిని సులభంగా సంప్రదించగలదు. నలుగురు నామినీలను వరుస క్రమంలోనూ ఏర్పాటు చేయొచ్చు. అంటే, మొదటి నామినీ అందుబాటులో లేకపోతే, రెండో నామినీకి అర్హత వస్తుంది. వారూ లేకపోతే మూడో వారికి...ఇలా ఒకరి తర్వాత మరొకరికి అవ కాశం ఉంటుంది. డిపాజిట్ ఖాతాలకు పైన చెప్పిన రెండు పద్ధతుల్లో మీకు నచ్చిన విధానాన్ని ఎంచుకోవచ్చు. నామినీ పేర్లను నమోదు చేసేటప్పుడు, వారి ఫోన్ నంబరు, ఇ-మెయిల్ ఐడీ వంటి వివరాలూ ఇవ్వాలి. దీనివల్ల అవసరమైన సందర్భంలో బ్యాంకు వారిని సులభంగా సంప్రదించగలదు.

# పోలియోపై అవగాహన ర్యాలీ

ప్రజాభూమి ప్రతినిధి – జంగారెడ్డిగూడెం




ప్రపంచ పోలియో దినోత్సవాన్ని పురస్క రించుకుని శుక్రవారం జంగారెడ్డిగూడెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. రోటరీ ప్రెసిడెంట్ పెనుమర్తి సురేశ్ బాబు సెక్రెటరీ సంధ్యారాణి నేతృత్వంలో విద్యార్థులు ఉపాధ్యాయులు మెడికల్ సిబ్బంది పోలీసులు కార్యక్రమంలో పాల్గొన్నారు పోలియో నివారణకు ఏటా రూ. 11,000 కోట్లు ఖర్చు చేస్తున్న రోటరీ క్లబ్కు ప్రజలు సహకరించాని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా రోటరీ క్లబ్ వారు మాట్లాడుతూ పోలియో వచ్చే అనర్థాలను ప్రజలకు వివరించారు మరియు ఉపాధ్యాయులు మెడికల్ పోలీసులు వారి సైతం పోలియో కలిగే అబద్ధాల గురించి వివరిస్తూ వాటిని ఎలా నివారించాలో ఈ ర్యాలీలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు.

# పట్టిసీమలోఘనంగా దాకే అభిమన్యుడు వర్ధంతి

## పేదలకు చీరలు పంపిణీ చేసిన దాకే ఫౌండేషన్ నిర్వాహకులు దాకే సుధీర్ బాబు





ప్రజా భూమి ప్రతినిధి – పోలవరం

పోలవరం మండలం పట్టిసీమలో ప్రఖ్యాత విద్యావేత్త, సేవా బావి, సామాజిక కార్యకర్త డాక్టర్ అభిమన్యుడు 18 వ వర్ధంతిని దాకే ఫౌండేషన్ చైర్మన్ దాకే స్వర్ణలత ఆధ్వర్యంలో కుమారుడు దాకే సుధీర్ బాబు సమన్వయంతో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, శాప్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసి జగదీశ్వరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలిత పట్టిసీమ ఏటిగట్టు పైనున్న దాకే అభిమన్యుని విగ్రహానికి, దాకే ఫౌండేషన్ నిర్వాహకులు దాకే సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెల్లం బాలరాజు మాట్లాడుతూ దాకే అభిమన్యుడు ఒక చిన్న గ్రామంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి సేవా మార్గంలో విశిష్ట స్థానం సంపాదించారని పేర్కొన్నారు. ఆయన సేవాభావం సామాజిక దృక్పథం,ప్రేరణతోనే దాకే ఫౌండేషన్ ఎంతోమంది పేద, వెనకబడిన వర్గాల వారికి అండగా నిలుస్తుంది అని చెప్పారు. దాకే అభిమన్యుడు పేద ప్రజల కోసం నిరంతరం పాటు పడ్డారని, పేదలకు ఎన్నో సేవలు చేశారని అన్నారు. చదువు విలువ తెలిసిన ఆయన పేద ప్రజలు చదువుకోవడానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయన ప్రజలకు చేసిన సేవలకు ప్రజల గుండెల్లో నిరంతరం ఉంటారని గుర్తు చేశారు. తండ్రి ఆశయాలను పునికి పుచ్చుకొని సేవ మార్గంలో ముందుకు సాగుతున్న దాకే సుధీర్ బాబును ఆయన అభినందించారు. శాప్ డైరెక్టర్ కొవ్వాసి జగదీశ్వరి మాట్లాడుతూ లాభపేక్ష లేకుండా పేద ప్రజలకు దాకే అభిమన్యుడు చేసిన సేవలను కొనియాడారు. ఎటువంటి సదుపాయాలు లేని ఆ రోజుల్లో ఆయన చదువుకొని అన్ని డిగ్రీలు తెచ్చుకున్నారంటే మామూలు విషయం కాదని అని అన్నారు. తాను చదువుకోవడమే కాకుండా పేద ప్రజలందరూ చదువుకోవాలని అందరికీ చదువుకునే ప్రోత్సహించిన ఆయన మహానుభావుడు అని అన్నారు.విద్యతో జీవితం మారుతుందని, విద్య అనేది మనిషి జీవితానికి దిక్సూచిగా ఉంటుందని ఆమె అన్నారు. విద్యలో పేద ధనిక తేడా ఉండదని ఎవరు పట్టుదలతో ప్రయత్నిస్తే వారు తప్పకుండా విజయం సాధిస్తారని దానికి దాకే అభిమన్యుడు నిదర్శనమని ఆమె అన్నారు. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి పిల్లల్లో దేహదారుఢ్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం విద్య మరియు క్రీడలు విభాగాలకు ప్రత్యేక పథకాలు అమలు చేస్తుందని ఆమె ఆమె అన్నారు. అనంతరం పేదలకు చీరలు, ధోవతులు పంపిణీ, విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేశారు. ముఖ్య అతిథులకు శాలువాలు కప్పి, షీల్డ్ లు ఇచ్చి ఘనసత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో దాకే ఫౌండేషన్ నిర్వాహకులు దాకే స్వర్ణలత, దాకే సునీల్ కుమార్ ,పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, పోలవరం సొసైటీ అధ్యక్షులు కొణతాల ప్రసాద్, పోలవరం వైసిపి మండల కన్వీనర్ బుగ్గ మురళీకృష్ణ, పట్టిసీమ సర్పంచ్ సబ్బారపు శ్రీరామచంద్రమూర్తి ,జెడ్పిటిసి సభ్యురాలు కలుం హేమలత, పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు నునకాని రాంబాబు, వైసిపి నాయకులు సొబ్బన మోహన్, ఫాతి మున్నీసా, ఈర్నాల జాన్, ప్రొఫెసర్ డాక్టర్ బీరా విజయ్ బాబు, మేషిక్, దాకే ఆనంద్, వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పి4 పక్కాగా అమలు చేస్తున్నాయి

- భారత్ బలమైన ఆర్థిక శక్తిగా ఎదగనుంది
- స్థానిక సంస్థలలో బిజెపి విజయ దుందుభి మోగించాలి
- భాజపా జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్



సూర్యప్రతినిధి – జీలుగుమిల్లి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పి4 పక్కగా అమలు చేస్తున్నాయని, ప్రపంచంలో భారతదేశం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో గొప్ప ఆర్థిక శక్తిగా నిలువనుందని జిల్లా బిజెపి అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ తెలిపారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల పర్యటనకు వెళ్లే ముందు మండల కేంద్రం జీలుగుమిల్లిలో ఆ పార్టీ సీనియర్ నేత చాత్రాతి ప్రసాద్ ఇంటి వద్ద విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో 11వ స్థానంలో ఉన్న మన దేశం ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిలో నిలుపుతూ వృద్ధిలో నాలుగో స్థానానికి తీసుకొచ్చారని అన్నారు. దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడమే కాకుండా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ప్రధాని మోడీ కి దక్కుద్దన్నారు . రాష్ట్రంలో పేదలకు వైద్యం అందించేందుకు, విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. వైకాపా నాయకులు కూటమి ప్రభుత్వం మీద చేస్తున్న విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. పోలవరం నియోజకవర్గంలో రానున్న స్థానిక ఎన్నికల దృష్ట్యా పార్టీ బలోపేతానికి, క్యాడర్ లో చైతన్యాన్ని నింపేందుకు ఈ పర్యటన చేస్తున్నట్టు తెలిపారు. రానున్న ఎన్నికలలో బిజెపి దుందుభి మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షురాలు నిర్మలా కిషోర్, రాష్ట్ర బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బొరగం వెంకటలక్ష్మి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కేఎల్ ప్రసాద్,మండల బిజెపి అధ్యక్షులు గుడ్ల రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి, ఎం లక్ష్మణ్ నెహ్రూ రెడ్డి, కోటిరెడ్డి, ఊడ శ్రీనివాసరావు, బాలు, రామకృష్ణ, మురళి, ఒకే సూర్యచంద్రరావు. కిసాన్ మోర్చా నాయకులు, బూత్ లెవెల్ నాయకులు,టి. నర్సాపురం మండల అధ్యక్షులు సాయి విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు నాయకులు ఏకగ్రీవ ఎన్నిక



ప్రజాభూమి – జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెం డివిజన్లో రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం మాల మహానాడు సమావేశం జరిగింది ఈ సంద ర్భంగా ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాతూరి అంబేద్కర్ జంగారెడ్డిగూడెం పట్టణ అధ్యక్షుడిగా వెంపల రాజు చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జిగా కొండ్రు నాగరాజు పట్టణ జనరల్ సెక్రటరీగా సింగులూరి మనోజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సంద ర్భంగా నల్లి రాజేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మాలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని జంగారెడ్డిగూడెం మండలం వేగవరం గ్రామంలో మాల యువకుడుపై జరిగిన దాడి నీ తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ యువకుడికి సరైన న్యాయం జరగకపోతే ఆందోళన ఉద్ధృ తం చేస్తామని తెలిపారు.

# మద్యం దుకాణాన్ని తనిఖీ చేసిన ఏపీ ట్రైకార్ చైర్మన్



ప్రజాభూమి ప్రతినిధి – పోలవరం

పోలవరం మండలం స్థానిక మద్యం దుకాణాన్ని ఏపీ ట్రైకర్ చైర్మన్, పోలవరం నియోజ వర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు శుక్రవారం కూటమి నాయకులతో సందర్శించి మద్యం బాటిల్లను పరిశీలించారు. అనంతరం కూటమి ప్రభుత్వం ప్రారంభించిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ పై మద్యం వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం వినియోగదారులకు నాణ్యమైన మద్యం అందించాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ తీసుకురావడం జరిగిందన్నారు. మద్యం బాటిల్ మీద ఉన్న క్యూ ఆర్ కోడ్ను స్కాన్ చేయడంతో మద్యం నాణ్యతతో ఉందా లేదా తెలుసుకోవచ్చు అన్నారు. కల్తీ మద్యం నిషేధించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. కల్తీ మద్యం విక్రయిస్తే ఎటువంటి వారిపైనైనా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. మద్యం కొనుగోలు చేసే ముందు మద్యం బాటిల్ మీద ఉన్న క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసిన తరువాత మద్యం బాటిల్ ను కొనుగోలు చేయాలని వినియోగదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండలాధ్యక్షులు గునపర్తి చిన్ని, నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, సిద్ధన రామ కృష్ణ, పోసి, కూటమి నాయకులుపాల్గొన్నారు.

# సీఎం సహా కూటమి ప్రభుత్వంపై మాజీ సీఎం జగన్ చేసిన ఆరోపణలను తిప్పి కొట్టిన దెందులూరు ఎమ్మెల్యే




- సత్తా ఉంటే నిరూపించాలంటూ సవాల్
- ముఖ్యమంత్రిగా చేసిన జగన్ కౌన్సిలర్ కన్నా కింది స్థాయికి దిగజారి అబద్ధాలు ప్రచారం చేయడం దిగజారుడుతనం అన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రజా భూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

ముఖ్యమంత్రి చంద్రబాబు సహా కూటమి ప్రభుత్వంపై జగన్మోహన్ రెడ్డి చేసిన ఆరోపణలను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తిప్పికొట్టారు. పారదర్శకంగా, నిజాయితీగా పాలించారు కాబట్టే చంద్రబాబుకి ప్రజలు 4వ సారి సీఎం పదవి ఇచ్చారనీ, కానీ దొంగే దొంగ అని అరచినట్లు జగన్ కల్తీ మద్యం మీద మాట్లాడుతు కూటమి ప్రభుత్వం పై అసత్యాలతో బురద జల్లాలని చూస్తున్నారని, జగన్ ఎంత ఆరాట పడిన అతనికి జనం రెండవ సారి సీఎం పదవి ఇవ్వరనే విషయం జగన్కు అర్థం అయ్యి రోజు రోజుకి దిగజారి పోతున్నారని, అసలు రాష్ట్రంలో ఎంతో మంది మహిళల తాళిబొట్లు తెంచేలా జరిగిన కల్తీ మద్యానికి, లిక్కర్ స్కాంలకు బ్రాండ్ అంబాసిడర్ జగన్మోహన్ రెడ్డి అనేది ప్రజలదరికీ తెలుసు అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. వైసిపి నాయకులకు సత్తా ఉంటే ప్రతి 5బాటిల్స్ లో ఒకటి జగన్ కల్తీ అన్నారూ కాబట్టి, ప్రభుత్వం ఇచ్చిన ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా బహిరంగంగా వాటిని నిరూపించాలని సవాల్ విసిరారు. అసలు కల్తీ మద్యం కేసులను గుర్తించి పట్టుకున్నది కూటమి ప్రభుత్వమే అని, అలాగే ప్రజల కోసం ఎక్సైజ్ సురక్ష యాప్ కూడా లాంచ్ చేశామని, ముఖ్యమంత్రి చంద్రబాబు మీద, కూటమి ప్రభుత్వం మీద, లోకేష్ బాబు మీద మాట్లాడే నైతిక అర్హత జగన్ కి లేదు అని అన్నారు. జగన్ కల్తీ మద్యం వల్ల ఎంత మంది మహిళల తాలిబొట్టులు తెగిపోయాయో, ఎంత మంది చిన్నారులు తండ్రిని కోల్పోయి అభాగ్యులు అయ్యారో మర్చిపోయావా జగన్? అని ప్రశ్నించారు. తనపై చేసిన ఆరోపణలు సత్తా ఉంటే జగన్ నిరూపించాలి అంటూ చింతమనేని సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం పట్టుకున్న వాటితో మాపైనే అసత్యాలతో బురద జల్లడం జగన్ దిగజారుడుతనంకి నిదర్శనం అని అన్నారు. ముఖ్యమంత్రిగా చేసిన జగన్ కౌన్సిలర్ స్థాయి కన్నా కిందకి దిగజారి పోయి అబద్ధాలు మాట్లాడుతున్నారు అని అన్నారు. తన మీద కేసులు ఉన్నాయి అన్న జగన్ వాటిలో సగం అతను పెట్టిన తప్పుడు కేసులేగా అని ప్రశ్నించారు. జగన్ లాగా తన మీద ఆర్థిక దోపిడీ కేసులు లేవు, ఉండవు కూడా అని అన్నారు. మహిళా అధికారిపై దురుసుగా ప్రవర్తించాను అనేది నువ్వు ఆడిన కట్టుకథ, ఈనాటికి కూడా నేను అలా ప్రవర్తించాను అని ఎక్కడ కూడా ఆ మహిళ అధికారి చెప్పలేదు అని, కొట్టాను, తిట్టాను అంటున్నావు, నిన్ను కొట్టానా?..నీ కార్యకర్తను కొట్టానా? జగన్ అంటూ నిలదీశారు. తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని ఎవడో రాసిచ్చే స్క్రిప్టులు చదవటం కాదు జగన్ – 151 సీట్లతో జనం అధికారం ఇస్తే పాలించటం చేతకాక రాష్ట్రాన్ని నాశనం చేసి దోచేసావు అని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నిలదీశారు. తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్ లో వైసిపి నుంచి స్వార్థంతో, కుట్రలతో వచ్చి పార్టీలో చేరిన వారిపై టిడిపి అధిష్ఠానం పర్యవేక్షిస్తుందనీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,యువ నాయకులు, మంత్రి లోకేష్బాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చాలా పారదర్శకంగా రాష్ట్రంలో పాలన కొనసాగిస్తుంది అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

# ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే బొమ్మిడి



ప్రజాభూమి – నరసాపురం

గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా నరసాపురం నియోజకవర్గంలోని వేములదీవి గ్రామం పరిసర ప్రాంతాలు వడ్డివారిమెరక, సర్దుకొడప, కాపులకొడప ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం నియోజకవర్గ శాసనస భ్యులు బొమ్మిడి నాయకర్ శుక్రవారం వేములదీవి గ్రామాన్ని సందర్శించి, వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. వరదల కారణంగా నష్టపోయిన గృహాలను పరిశీలించి, బాధిత కుటుంబాలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం తరుపున బాధితులకు అన్ని విధాల సహాయం అందిస్తామని భరోసా కల్పిస్తూ, ప్రజలందరూ ధైర్యంగా ఉండాలని సూచిం చారు. అధికారులు తక్షణ చర్యలు తీసుకుని, అవసరమైన సహాయాన్ని అందించాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు జనసేన పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ



ప్రజా భూమి ప్రతినిధి – పోలవరం

పోలవరం మండలం ఎల్ ఎన్ డి పేటలో మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఆధ్వర్యంలో శుక్రవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భముగా తెల్లం బాలరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వములో మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలను తీసుకువస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు చేస్తుందని మండిపడ్డారు.. ఇప్పటికైనా ప్రైవేటీకరణ ప్రతిపాదన విరమించుకోకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పేద ప్రజలకు ఉచితముగా వైద్యం అందించాలని లక్ష్యంతో ఆనాడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పెడితే ప్రస్తుత ప్రభుత్వం అనారోగ్యశ్రీ గా మార్చేసారని ప్రైవేటు ఆసుపత్రులకు బకాయిలు చెల్లించకుండా పేదలకు వైద్యం అందకుండా దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వానికి పేదల శ్రేయస్సు కంటే ఆ పార్టీ నాయకుల క్షేమమే ముఖ్యమని అన్నారు. ప్రైవేటీకరణ పేరుతో ప్రజలను ప్రైవేటు ఆసుపత్రులకు దోచిపెట్టె కార్యక్రమం వెంటనే ఆపాలని, విద్యా వైద్యం రంగాలను ప్రైవేటు యాజమాన్యాల క్రిందకు తీసుకువెళ్లి విద్యార్థుల పేదల జీవితాలలో చలగాటం ఆడేందుకు సర్కారు తీసుకున్న నిర్ణయాన్ని ప్రజా పోరాటాలతో అడ్డుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ పార్టీ కన్వీనర్ బుగ్గ మురళి కృష్ణ, ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి, జడ్పీటీసీ కలుం హేమ కుమారి, వైసిపి నాయకులు సొబ్బన మోహన్, షేక్ ఫాతి మున్నిసా, ఇళ్ల కళ్యాణ్, పొడుం శ్యామ్, ధూళి బాపిరాజు, దొంతల పోసివర్మ, పులపర్తి ధర్మరాజు, కొడతాల త్రినాధులు, వైసిపి నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# వాడపల్లి ఏటిగట్టు రహదారికి రూ.6 కోట్లు మంజూరు

- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వినతిపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి.
- ఫలించిన ఎమ్మెల్యే బండారు కృషి నిధులు మంజూరు చేసినందుకు ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు.





ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గురువారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై వారు సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రావులపాలెం జాతీయ రహదారి నుంచి వాడపల్లి వరకు ఏటిగట్టు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి చెయ్యడంతో ఆయన అభ్యర్థనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తక్షణమే స్పందించి, రూ.6 కోట్లు పంచాయతీరాజ్ శాఖ నిధులు మంజూరు చేశారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే కోనసీమ తిరుమలగా పేరొందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు 216వ నంబర్ జాతీయ రహదారి నుంచి గోదావరి గట్టు మీదుగా నేరుగా చేరుకునే అవకాశం కలుగుతుంది. సుమారు 7 కిలోమీటర్ల పొడవు గల ఈ రహదారి భక్తుల రాకపోకలకు విపరీతమైన సౌలభ్యాన్ని కల్పించడమే కాకుండా, ఆధ్యాత్మిక పర్యాటక అభివృద్ధికి తోడ్పడనుందని, నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో 12 రోడ్ల నిర్మాణం కోసం రూ.18.33 కోట్ల నిధులు మంజూరు చేయాలని, అలాగే గోదావరి డెల్టా ఆధునీకరణ పనులకు నిధులు కేటాయించాలని ఉప ముఖ్యమంత్రిని కోరారన్నారు. ఈ ప్రతిపాదనలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించి, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని విధాలా సహకారం అందిస్తానని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి తక్షణ స్పందనకు కృతజ్ఞతలు తెలుపుతూ, “వాడపల్లి ఏటిగట్టు రహదారికి నిధులు మంజూరవడం కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధికి మరొక ముఖ్యమైన ముందడుగు” అని పేర్కొన్నారు.

## మోడరన్ హ్యూమానిటీ క్లబ్ 11వ యూనిట్ చైర్మన్‌గా మినర్వా రమేష్



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ భావనతో త్వరలో ప్రారంభించనున్న మోడరన్ హ్యూమానిటీ క్లబ్ ఆవిష్కరణలో భాగంగా శుక్రవారం మినర్వా విద్యాసంస్థల అధినేత రమేష్ ని ప్రత్తిపాడులో మర్యాదపూర్వకంగా కలిసారు.మోడరన్ హ్యూమానిటీ క్లబ్ యూనిట్ చైర్మన్ గా ఆయనను జి. వి. రావు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మోడరన్ హ్యూమానిటీ క్లబ్ విధివిధానాలు జి. వి. రావు,రమేష్ కి సవివరంగా తెలియజేశారు. ఈ ప్రతిపాదన పట్ల రమేష్ సానుకూలంగా స్పందించినట్లు జి. వి. రావు ఈసందర్భంగా పేర్కొన్నారు.అలాగే రమేష్ ఆధ్వర్యంలో 30 మంది కూడా సభ్యత్వం తీసుకొనడానికి కార్యచరణ రూపొందించినట్లు జి.వి.రావు పేర్కొన్నా రు. ఈ కార్యక్రమాన్ని దశలవారీగా మరింత విస్తృతం చేసేలా ప్రణాళిక రూపొందించినట్లు జి. వి. రావు తెలియజేసారు. మోడ్రన్ విద్యాసంస్థల ఉద్యోగులు మోడ్రన్ విద్యాసంస్థల ఉద్యో గులు, శ్రేయోభిలాషులు, పూర్వ ప్రస్తుత విద్యార్థులు, శ్రేయోభిలాషులు మోడరన్ హ్యూమానిటీ క్లబ్ నందు భాగస్వామ్యులుగా చేరతారని జి. వి. రావు పేర్కొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ, కోటి సంతకాల సేకరణ



ప్రజా భూమి ప్రతినిధి–మామిడికుదురు

మామిడికుదురు మండలం నగరం గ్రామంలో వైఎస్ఆర్పిపి రాష్ట్ర నాయకులు జక్కంపూడి వాసు అధ్యక్షతన వైఎస్ఆర్పిపి పి గన్నవరం కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ మరియు కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమ కార్యక్రమం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి నీతిపూడి గణేష్ బాబు తోరం సూర్య భాస్కర్ రావు మరియు వైఎస్ఆర్పిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంకంపాలెం గ్రామంలో యూరియా కొరతతో రైతులుకు ఇబ్బందులు

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ఆత్రేయపురం మండలంలోని అంకంపాలెం గ్రామంలో శుక్రవారం రైతులు తీవ్ర ఆందోళన చేపట్టారు. రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ గ్రామ పరిధిలో సుమారు మూడు వేల ఎకరాల వరకు వ్యవసాయ భూములు ఉండగా, ఇటీవల సాగు సీజన్ ప్రారంభమైన తర్వాత కూడా సరిపడా యూరియా ఎరువులు అందడం లేదని, రైతుల అభిప్రాయం ప్రకారం వ్యవసాయ విభాగం నుండి సరఫరా అవుతున్న యూరియా పరిమాణం చాలా తక్కువగా ఉండడం వల్ల పంటలు దెబ్బతింటున్నాయని, వారు అధికారులు వెంటనే చర్యలు తీసుకుని యూరియా సరఫరా పెంచాలని కోరుతున్నారు.

## త్వరలో మంత్రి అనంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- ఏటిగట్టు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఉపముఖ్యమంత్రికి కృతజ్ఞతలు.
- వకుళమాత అన్నదాన భవన నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ఆత్రేయపురం – కోనసీమ తిరుమలలో వకుళమాత అన్నదాన భవన నిర్మాణ పనులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శుక్రవారం ఆలయ ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమీషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, డీఈ ఉదయ్ కుమార్, ఆర్కిటెక్ట్ సుబ్బారావు, దాతలు శ్రీరామరాజు, విశ్వనాథరాజు, కాయల జగన్నాధం తదితరులతో కలిసి పరిశీలించారు. అన్నదాన భవన నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి త్వరలో భక్తులకు అందుబాటులోకి తేవడానికి యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవడం జరిగిందన్నారు. అన్నదాన భవనంలో రూ.1.5కోట్లతో సెంట్రలైజ్డ్ కిచెన్, డైనింగ్, టేబుల్స్, మినరల్ వాటర్ ప్లాంట్, గ్యాస్ సరఫరా యూనిట్ అందజేయడానికి ముందుకు వచ్చిన దాతలు పశ్చిమగోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ శ్రీరామరాజు, విశ్వనాథరాజు బృందాన్ని ఆయన అభినందించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రావులపాలెం జాతీయరహదారి నుంచి ఏటిగట్టు రోడ్డు నిర్మాణం కొరకు కోరిన వెంటనే రూ.6కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని కంపార్ట్మెంట్, స్లాట్ విధానాలు తీసుకురావాలనుకుంటున్నట్లు, కొన్ని కంపార్ట్మెంట్ల ఏర్పాటుకు డిజైన్లను రూపొందించి అనుమతుల కోసం పంపనున్నట్లు తెలిపారు. త్వరలో దేవాదాయ ధర్మాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వాడపల్లి రానున్నారని తెలిపారు. రూ.12కోట్లతో శ్రీనివాసం పేరుతో 54రూములు, డార్మిటరీలు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. రూ.1కోటితో క్యూలైన్ల ఏర్పాటు, రూ.1కోటితో టెన్సెల్ షెడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారన్నారు. వాడపల్లి అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మాస్టర్ ప్లాన్ ఏర్పాటుకు ఆరోజే నిర్ణయించే అవకాశం ఉందన్నారు. వాడపల్లి వారధి నుంచి సెంటర్ వరకూ డబుల్ లైన్ రహదారిగా చేయాలని అందుకు ఉన్న అవకాశాలపై మంత్రితో చర్చించనున్నట్లు తెలిపారు.

## ముంపు ప్రాంతాన్ని పరిశీలించిన రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధి–సఖినేటిపల్లి

గత నెల రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వలన జనావాసాలు ముంపుకు గురైయ్యాయి.శుక్రవారం రాజోలు శాసన సభ్యులు దేవ వరప్రసాద్ కేశవదశ పాలెం లో నీట మునిగిన ఆగస్టు కాలనీని అధికారులు, ఎన్ డి ఏ కూటమి నాయకులతో కలిసి పర్యటించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ముంపు నీటిని కాలనీ నుండి త్వరితగతిన తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నీటిని ఇంజన్లతో పంపు అవుట్ చేయడానికి ఉన్న అవకాశాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాజోలు టిడిపి ఇన్చార్జ్ గొల్లపల్లి అమూల్య టిడిపి నాయకులు ముప్పర్తి నాని గుబ్బల ఫణీంద్ర మరియు వీర మహిళలు మెండు అంజన,మేళం శాంతి లీల పాల్గొన్నారు.

## పిఠాపురంలో ముంపు ప్రాంతాలను పరిశీలించిన కాకినాడ ఎంపీ శ్రీ ఉదయ్ శ్రీనివాస్



ప్రజా భూమి ప్రతినిధి–పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా పిఠాపురం పట్టణంలో నీట మునిగిన పలు ప్రాంతాలను రోడ్లను 15 వార్డు మోహన్ నగర్ లో వీధిలో ఉన్న రోడ్డు పైనుంచి నీటి మునిగిన ఇల్లును శుక్రవారం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అధికారులతో కలిసి పరిశీలించారు. తొలుత ఆయన కరివేపాకుపేట 26 వార్డులో పర్యటించి నీట మునిగిన గృహాలను పరిశీలించారు. అనంతరం చిట్టోడి దిబ్బలో 28, 29.15 మోహన్ నగర్ వార్డుల్లో పర్యటించి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. కాలనీల్లో వర్షపు నీరు బయటకు పంపేందుకు తక్షణం ఏర్పాటు చేయాలని,

అలాగే పిఠా పురం పట్టణంలో లోతట్టు ప్రాంతాల్లో డ్రైనేజీల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్, ‘పడా’ అధికారులు సమన్వయంతో పనిచేసి పిఠాపు రం నియోజవర్గంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు పిఠాపురం ఇంచార్జ్ కమిషనర్ పి. రాజు, మునిసిపల్ అధికారులు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రింగ్ రోడ్డుకు శంకుస్థాపన చేసిన రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి–మామిడికుదురు

రాజోలు నియోజకవర్గం మామిడికుదురు మండలం గెద్దాడ గ్రామం నందు 60 లక్షల రూపాయలతో 1.350 కిలోమీటర్ల మేర నిర్మించే గెద్దాడ రింగు రోడ్డుకు శుక్రవారం శాసనసభ్యులు దేవ వరప్రసాద్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో రాజోలు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గొల్లపల్లి అమూల్య సర్పంచ్ గుబ్బల గీతా భవాని ఎంపీటీసీ జవ్వాది పద్మావతి గోదావరి డెల్టా నీటి సంఘం చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ మరియు ఎన్ డి ఏ కూటమి నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాకినాడ సెజ్ పునరావాస ప్రజల ఆందోళన

- మహాప్రభో మా కుటుంబాలను ఆదుకోండి
- దిక్కుతోచని స్థితిలో పునరావాస ప్రజలు.






ప్రజా భూమి ప్రతినిధి–పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ యు.కొత్తపల్లి మండలం కొత్త మూలపేట పంచాయతీ పునరావాస ప్రజలు ఆందోళన, కాకినాడ స్పెషల్ ఎకానమిక్ జోన్,అభివృద్ధికి పరిశ్రమలు అవసరం అన్నారు. పరిశ్రమలు ఉంటేనే అభివృద్ధి అన్నారు. పొలాలు ఇస్తే చదువుకున్న పిల్లల భవిష్యత్తు బంగారుమయం అవుతుందన్నారు, హామీలిచ్చారు భూములు, ఇల్లులు తీసుకున్నారు కానీ హామీలు అమలు చేయడం మరిచారు. అంత చేస్తాం, ఇంత చేస్తాం అన్నారు,ఇంకేముంది పిల్లల భవిష్యత్తు బంగారం మయంగా ఉంటుందని కొత్త మూలపేటలో నిర్మించిన పునరావస కేంద్రానికి తరలి వచ్చాం. పిఠాపురం, తుని నియోజకవర్గలలో కొత్తపల్లి, తొండంగి మండలాలలో అప్పటి ప్రభుత్వం సుమారుగా 10వేల ఎకరాలు సేకరించారు. పరిశ్రమలు లేవు. అభివృద్ధి అంతకంటే లేదు. నాటి నుంచి నేటి వరకూ ఏ ఒక్కటీ జరగలేదు. ఇదీ యు.కొత్తపల్లి మండలంలోని కాకినాడ స్పెషల్ ఎకనామిక్ జోన్ (కె ఎస్ ఈ జెడ్) నిర్వాసితుల గోడు. 2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సెజ్ కోసం మండలంలో శ్రీరాంపురం, పొన్నాడ గ్రామ పంచాయితీల పరిధిలోని 12 గ్రామాల నుంచి భూములు సేకరించారు. ఒకవైపు భూములు సేకరిస్తూనే మరోవైపు వీరి కోసం ప్రత్యేకంగా కొత్తమూలపేట (ఆర్ అండ్ ఆర్) గ్రామంలో 967 గృహాలు బాధితులకు ఇచ్చి గ్రామంలో ప్రజలు ఏమైపోయారు ఎలా ఉన్నారు అని పట్టించుకున్న దాఖనాలు లేవు అప్పటి నుంచి తమ కష్టాలు ప్రారంభమయ్యాయని కాలనీ వాసులు ధర్నాలకు, నిరసనలకు దిగడం జరుగుతూనే ఉంది. అప్పటికే చేసుకున్న అగ్రిమెంటు ప్రకారం ఇళ్ళు, భూములు కోల్పోయిన వారికి జాబ్కర్డు, జీవన భృతి కోసం రూ.66.250 ఇవ్వడం కూడా జరిగింది. అతరువాత కేఎస్ ఈ జెడ్ నుంచి జియంఆర్ కు భూములు బదలాయించారు. జి ఎమ్ ఆర్ కూడా ఏ విదంగా బాధిత కుటుంబాలకు న్యాయం చేయలేదు. ఉపాధికుడా కలిపించలేక పోయింది, అన్యాయమైపోతున్నామని నిర్వాసితులు “తమగోడు మొర” పెట్టుకోగా 2012.13.17. న చేసుకున్న అగ్రిమెంటు ప్రకారం జాబ్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికిదాపాలుగా రూ.52,000, ఇచ్చారు.జాబ్ కార్డు ఇచ్చిన ప్రతి కుటుంబానికి జాబులు ఇస్తామని చెప్పడం పరిపాటిగా జరుగుతుందే తప్ప తమకు న్యాయం జరగడంలేదని వాపోతున్నారు. భూములు ఉన్నప్పుడు కూలీనాలీ చేసుకొని జీవించే తాము కెఎస్ ఇజెడ్ పునరావాస కోలనీలో అడుగు పెట్టినప్పటి నుంచి పొలాలు లేకపోవడంతో కూలిపనులు కూడా లేకుండా పోయాయని, రెవన్యూ, గ్రామాలు లేకపోవడంతో ఉపాధి పనులు ఉండడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు పెరిగి పెద్దవారు అవడంతో పాటు పెళ్ళిళ్ళు జరిగి చిన్న ఇళ్ళలో కాపురాలు చేయడం కూడా కష్టతరమువుతుందంటూ ప్రభుత్వాలు భూములు చేతులు మారుతున్నాయే తప్పతమ తలరాతలు మారడం లేదు అంటూ తెలుపుతున్నారు కెఎస్ఈ జెడ్ నిర్వాసితులు ఆవేదన కన్నీటి పర్యంతమవుతున్నారంటే వారి కష్టాలను అర్ధంచేసుకోవచ్చు. భూములు ఇచ్చి నష్టపోవడంతో పాటు పిల్లాపాపలతో పూట గడవడం కూడా కష్టంగానం ఉంటుందని వాపోతున్నారు. తాము ఇచ్చిన భూముల్లో అభివృద్ది జరగకపోవడంతో పాటు ఉపాధి లేక నానా పాట్లు పడుతున్నట్లు చెబుతున్నారు. తమకున్న భూములను కె ఎస్ ఈ జెడ్ అభివృద్ధికి ఇవ్వడంతో స్థానికంగా పనులు లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి దాపురించిందని కాలనీ వాసులు కన్నీటితో చెబుతున్నారు. పనులు కల్పించి తమను ఆదుకోవాలంటూ ఇటీవల ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు ఇవ్వడంతో పాటు నిరసనలు వ్యక్తంచేస్తున్నారారు. ప్రభుత్వాలు మారడంతో భూములు చేతులు మారుతున్నాయే తప్ప తమ తలరాతలు మారడం లేదంటున్నారు. అభివృద్ధికి భూములు ఇవ్వడంతో చేసుకోవడానికి చేతినిండా పనులు లేకపోవడం తమ దురదృష్టమంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు స్పందించి తమను శాశ్వతంగా ఆదుకునే ప్రయత్నాలు చేపట్టాలని కోరుతున్నారు. జియంఆర్ సంస్థ ఆధీనంలో ఉన్న భూములను ఇటీవలే అరవిందో సంస్థ కొనుగోలు చేయడం గమనార్హం..పునరావాస కాలనీ ప్రజలను పూర్తిగా పట్టించుకోవడం మానేసిన విషయం అందరికీ తెలిసినదే.. ఇప్పటికైనా ఎవరైనా న్యాయం చేస్తారని గ్రామస్తులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. పునరావస కాలనీ అభివృద్ధి మరిచి ఇతర గ్రామాలు అభివృద్ధి చేస్తున్నారు కోనపాపేట, ఎండపల్లి, ఉప్పాడ, అమీనాబాద్ తదితర గ్రామాలకు అరబిందో యాజమాన్యం నిధులు కేటాయించి రోడ్లు నిర్మిస్తున్నారు కానీ పరిశ్రమల కోసం భూములు, ఇల్లులు ఇచ్చి పునరావస కాలనీ కి తరలివచ్చిన వారిని మర్చిపోయారు అంటూ వాపోతున్నారు.ఉపాధి లేకపోవడంతో పిల్లల పెళ్లిళ్లు కోసం, ఉన్నత చదువులు వైద్యం కోసం పునరావస కాలనీలో ఇచ్చిన ఇల్లులు బ్యాంకుల్లో తాకట్టు పెట్టుకున్నాం ఇప్పటివరకు సుమారు 150 మంది పైనే ఇంటి పత్రాలు పెట్టి బ్యాంకు రుణాలు తీసుకున్నాం ఉపాధి లేక జీవించడం కష్టతరంగా ఉంది సరిగా తినడానికి తిండి లేక అలమటిస్తున్నాం మాపై రాజమండ్రి ది జాంపేట కో –ఆపరేటర్ బ్యాంక్ వారు వచ్చి చట్టం 2002సెక్షన్ 13(4) ప్రకారం ఈ ఆస్తి బ్యాంకు చెందినది అని బ్యాంకు మేనజర్ కొత్తపల్లి పోలీస్ వారి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి నోటిసు గోడ పై అంటించి ఈ ఆస్తులు పై ఏ విధమైన లేవాదేవీలు జరపవద్దని హెచ్చరించారు. బాధితులు అందరూ మమ్మలను నమ్మించి మీ భూములు, ఇల్లు కెఎస్ఈ జెడ్ కి ఇవ్వండి మీ భవిష్యత్, మీపిల్లలు భవిష్యత్ బాగుంటది అని అధికారులు నమ్మిచి సుమారు 13 గ్రామాల ప్రజలను పునరావాస కోలని 2008లో తరలించారు. అప్పటి నుండి ఎన్నో సార్లు సెజ్ అధికారులకు, జిల్లా కలెక్టర్ లకు ఎన్ని సార్లు విన్నపాలు ఇచ్చిన పట్టించుకున్నవారే లేరు.2019లో వైస్సార్సీపీ ప్రభుత్వం కుడా 900ఎకరాలు రైతులకు వెనకకు ఇచ్చింది, ఇప్పుడు కూటమి ప్రభుత్వం కుడా రైతులకు 2180ఎకరాలు భూమిని రైతులకు ఇచ్చింది, కానీ మా బ్రతుకులు బాగుంటాయి అని వచ్చినందుకు ఇక్కడ అభివృద్ధి లేదు,మాకు ఉద్యోగాలు లేవు బ్యాంకు వారు వచ్చి మా కుటుంబాలను రోడ్డున పడయక ముందే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పావన్ కళ్యాణ్ కొత్త మూలపేట పంచాయతీ దుస్థితి పై కమిటీ వేసి ఇక్కడ ఉన్నా ప్రజలను ఆదుకోవాలని లేదంటే మాకు చావేలిమహాప్రభో మా కుటుంబాలను ఆదుకోండి.

ప్రజాభూమి

జనరల్ 15

శనివారం 25, అక్టోబర్ 2025

# బస్సు దగ్ధమైన ఘటన తీవ్రంగా కలచివేసింది

## ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

ప్రజా భూమి ప్రతినిధి - జీలుగుమిల్లి

ఏలూరు జిల్లా పోలవరం మండలం చేగొండపల్లిలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో బస్సు దగ్ధమైన ఘటన తీవ్రంగా కలచివేసింది.. కొందరు ప్రయాణికులు సజీవ దహనం అయ్యారన్న వార్త తెలిసి తీవ్ర ఆందోళనకు గురయ్యాను. ఇలాంటి దుర్ఘటన చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను. ఈ కష్ట సమయంలో వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. మృతుల కుటుంబాలకు అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుంది.ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.



# నాడు వైసీపీ పాలనలో విధ్వంసం.. నేడు కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం

## రూ 3.50 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి రామానాయుడు

ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

వైసిపి ఐదేళ్ల పాలనలో విధ్వంసం తప్ప అభివృద్ధి చూడలేదని... నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి సంక్షేమానికి సమ ప్రాధాన్యతనిస్తుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు పట్టణంలో రూ 3.50 కోట్ల అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. రూ 28. 50 లక్షలతో 24,25 వార్డుల్లో మంచినీటి సరఫరా పైపులైన్, 28వ వార్డు హనుమాన్ కాలనీలో 14.38 లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మాణం, మరో ఆరు లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం, చంద్రజీ నగర్ లో 6.35 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం, 31 వ వార్డులో 17.11 లక్షలతో సిమెంట్ రోడ్డు, పదో వార్డు జి ప్లస్ వన్ కాలనీలో 39 లక్షలతో సిమెంట్ రోడ్లు, హిందూ స్మశాన వాటికలో 17.50 లక్షలతో ప్రొటెక్షన్ మెస్ నిర్మాణం, రెండో వార్డు బ్రాడీపేటలో 40 లక్షలతో తూర్పు కాపుల కళ్యాణ మండప పునర్నిర్మాణం పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా



కళ్యాణ మండపంలో జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత వైసిపి ఐదేళ్ల విధ్వంసం, కక్షలు, వేధింపులు, హత్యలు వంటి రాక్షస పాలన జరిగిందన్నారు. కనీసం అభివృద్ధి సంక్షేమాన్ని కూడా పట్టించుకోలేదని కేవలం దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి విచ్ఛిన్నం చేసిన ఘనుడు జగన్ అని.... ఆ పాలనకు విసుగెత్తి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేకుండా 11 సీట్లకు పరిమితం చేసి బుద్ధి చెప్పారన్నారు. మళ్లీ అబద్ధాలు అసత్యాలతో అధికారంలోకి రావాలని ప్రజలను మభ్యపెడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న జగన్ ను భవిష్యత్తులో ఆ 11 సీట్లు కూడా లేకుండా వైసీపీని భూస్థాపితం చేసేందుకు ప్రజలంతా ఉన్నారన్నారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే అభివృద్ధి సంక్షేమం సమ ప్రాధాన్యతగా ముందుకు వెళ్తున్నాయని ప్రజలు స్వేచ్ఛగా ఆనందంగా ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని మోడీల కలయికతో మంచి పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆశీర్వదించాలని మంత్రి రామానాయుడు కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చిందని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో వృద్ధులు వితంతువులకు పెన్షన్ 1000 రూపాయలు పెంచడానికి జగన్కు ఐదు ఏళ్లు పట్టిందని నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే వృద్ధులు, వితంతువులకు ఒకేసారి రూ 3000 నుంచి 4000,దివ్యాంగులకు 3000 నుంచి 6000, 10000 చొప్పున పెంచిందన్నారు. గత ప్రభుత్వం పేదలపై కక్షతో మూసివేసిన అన్న క్యాంటీన్లు పునరుద్ధరణ, డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ, తల్లికి వందనం కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమలు, సంవత్సరానికి మూడు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, అన్నదాత సుఖీభవ కింద 20,000 సాయం, మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో 20,000 సాయం వంటివి అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వందేనన్నారు. పాలకొల్లు నియోజకవర్గం లో కొట్లాది రూపాయలతో జరిగిన అభివృద్ధి పనులను మంత్రి రామానాయుడు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పిచ్చెట్టి బాబు గండేటి వెంకటేశ్వరరావు కర్నేన గౌర్ నాయుడు తులా రామలింగేశ్వర రావు జక్కంపూడి కుమార్ కొలికొండ ప్రసాద్ శిడగం సూరి ఉన్నమట్ల కపర్ది మండాది అవినాష్ అల్లం తాతాజీ అప్పన్న ఎర్ర బాబి డబ్బా ఇస్తే రాణి పులి మాధురి కెల్లా లక్ష్మీనారాయణ సభ్యత వెంకటరెడ్డి కిలారి రామారావు బూసి రాజేషు బొంతు తిరుమలరావు మజ్జి అప్పలనాయుడు మధ్య సన్యాసినాయుడు భక్తుల మేరీ నిర్మల కుమారి పీతల ఆనందు ముప్పిరి సత్యనారాయణ గంధం వెంకట సుబ్బారావు పొట్నూరి వెంకట రమేష్ కొల్లు ఉదయ పవన్



చామంతుల సత్యనారాయణ దుగ్గిన రాము దుగ్గిన రవికుమార్ మల్లుల ప్రవీణ్ గ్రంధి శ్రీనివాస్ సలాది బాబు నాయుడు పొట్నూరి పోలేక మహేష్ పిసిని రాము మీసాల నారాయణ నడిపెల్లి ఆంజనేయులు బేరం శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నిలిచిన 108 వాహన సేవలు

## పోలవరం ప్రభుత్వ ఆసుపత్రిలో 108 వాహనం లేక పేషంట్ల అవస్థలు

ప్రజాభూమి ప్రతినిధి - పోలవరం




పోలవరం నియోజవర్గానికి ప్రధాన కేంద్ర మైన పోలవరం ప్రభుత్వ ఆసుపత్రిలో 108 వాహనం లేక పేషెంట్లు అవ స్థలు పడుతున్నారు. నియోజవర్గ ముఖ్య కేంద్ర మైన పోలవరం ప్రభుత్వాసుపత్రికి స్థానిక ప్రజలే కాక, నిత్యం ఏజెన్సీ గిరిజన ప్రాంతాల నుండి, పోలవరం ప్రాజెక్టు నుండి వైద్య సేవలకు ఆసుపత్రికి వస్తుంటారు. జ్వరం, కడుపునొప్పి వంటి చిన్న చిన్న వాటికి వైద్యులు అప్పటికప్పుడు వైద్య సేవలు అందిస్తున్నారు. కానీ ఒక్కొక్కసారి సీరియస్ కేసులు, యాక్సిడెంట్, డెలివరీ కేసులు వంటివి వస్తే పేషెంట్ ని రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేస్తున్నారు. ఇటువంటి అత్యవసర పరిస్థితులలో వైద్యశాలకు 108 వాహనం లేక పేషంటును గంటలకి గంటలు ఆసుపత్రిలో ఉంచి ఎక్కడినుండో ఇతర ప్రాంతాల నుండి 108 వాహనమును తెప్పించి మెరుగైన వైద్యం కొరకు రాజమండ్రి పంపిస్తున్నారు. అప్పటికి పేషెంట్ పరిస్థితి బాగా ఉంటే సరి లేకపోతే ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ మధ్యకాలంలో అత్యవసర కేసులు చాలా వచ్చాయి, శుక్రవారం నాడు పోలవరం గ్రామానికి చెందిన ఒక యువకుడు పట్టిసీమ డెలివరీ పాయింట్ వద్ద మోటార్ సైకిల్ పై పడిపోగా తలకి బలమైన గాయమై పోలవరం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకురాగా ప్రథమ చికిత్స అనంతరం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేయగా 108 అందుబాటులో లేక ప్రైవేటు వాహనంపై అత్యవసర వైద్యం కొరకు వారి బంధువులు రాజమండ్రి తీసుకువెళ్లారు, ఇదే రోజు ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థికి తలకు గాయం కాగా చికిత్స అనంతరం ఈ విద్యార్థిని కూడా రాజమండ్రి ప్రభుత్వ వైద్యశాలకు రిఫర్ చేయగా ఆ విద్యార్థి తల్లిదండ్రులు పేదవారు కావడంతో ప్రైవేటు వాహనం పెట్టుకొని వెళ్లలేక బయట ప్రాంతం నుంచి ఎప్పుడో గంటల తర్వాత వచ్చిన 108 వాహనంలో రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్లడం జరిగినది. పోలవరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఇప్పటికే 108 వాహనం విషయమై 108 వాహనం మేనేజర్ కు, పై అధికారులకు తెలియజేసినప్పటి వరకు 108 వాహనాన్ని పోలవరం ప్రభుత్వ ఆసుపత్రికి సమకూర్చకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. పోలవరం నియోజవర్గ ముఖ్య కేంద్రమైన పోలవరం ప్రభుత్వ ఆసుపత్రికి 10 వాహనం అందుబాటులో లేకపోవడంతో స్థానిక ప్రజలతో పాటు, ఏజెన్సీ గిరిజన గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై రెండు రోజుల క్రితం 108కి సంబంధించిన మేనేజర్ కి ఫోన్ లో సంప్రదించగా వెంటనే సాయంత్రానికి వాహనాన్ని ఆసుపత్రికి పంపిస్తామని చెప్పారు. ఇప్పటికీ రెండు రోజులు గడుస్తున్నా 108 వాహనం ఆస్పత్రికి రాకపోవడం శోచనీయం.

# నిత్య అన్నదానం కోసం రూ. లక్ష అందజేత




ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పాలకొల్లు పట్టణంలో వేంచేసియున్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు జరుగు నిత్య అన్నదానము నందు ఉప్పల నారాయణస్వామి భానుమతి పేరు మీద నిత్య అన్నదానం చేయుటకు రూ. 1,00,002లు (అక్షరాల ఒక లక్ష రెండు రూపాయిలు )విరాళముగా శుక్రవారం అనగా ఆలయ కార్యనిర్వాహణాదికారి ముచ్చెర్ల శ్రీనివాసరావుకి దాత అందజేసినారు. ఈకార్యక్రమములో ఆలయాల సూపరింటెండెంట్ వాసు, ఆలయసిబ్బంది పాల్గొన్నారు.

# వివాహ శుభకార్యానికి హాజరైన జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు, లక్ష్మి దంపతులు

ప్రజా భూమి ప్రతినిధి - దెందులూరు



దెందులూరు నియోజకవర్గం అమ్మపాలెం గ్రామంలో మల్లెలి - చిట్టూరి వార్ల వివాహానికి దెందులూరు నియోజకవర్గ జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు, కొఠారులక్ష్మి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు జనసైనికులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# పంచాయతీల పరిధి నుండి సచివాలయ వ్యవస్థను వేరు చేస్తేనే సంస్కరణల సత్ఫలితాలు

## గ్రామ సచివాలయాలు పర్యవేక్షణకు అదే సచివాలయంలోని ఉద్యోగికి బాధ్యతలు అప్పగించాలి

ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీ పాలన సంస్కరణలు నేరుగా ఫలితాలు ప్రజలకు అందాలనే సదుద్దేశంతో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో నవంబర్ ఒకటో తేదీ నుంచి ప్రాంతీయ అభివృద్ధి కార్యాలయ వ్యవస్థ అమలు చేస్తున్నట్లు ప్రకటించిన విషయంవిధితమే. సంస్కరణలన్ని మండల స్థాయి, డివిజన్, స్థాయిలో చేపట్టి గ్రామ స్థాయిలో చేపట్టకపోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**పంచాయతీల పరిధి నుండి సచివాలయ వ్యవస్థను వేరు చేస్తేనే సంస్కరణల సత్ఫలితాలు:**




రాష్ట్రవ్యాప్తంగా క్లస్టర్ వ్యవస్థను రద్దుచేసి 13,351 పంచాయతీలను స్వతంత్ర యూనిట్లుగా తీర్చిదిద్దుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. డివిజన్ స్థాయిలో ప్రాంతీయ అభివృద్ధి అధికారులు (డి డి వో) లు, మండల స్థాయిలో డిప్యూటీ ఎంపీడీవోలు, ఎంపీడీవోలును నియమించి గ్రామపంచాయతీ స్థాయిలో పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామ కార్యదర్శి డెసిగ్నేషన్ పేరు పంచాయతీ అభివృద్ధి అధికారిగా మార్చినప్పటికీ పని భారం గురించి పట్టించుకోకపోవడం పట్ల గ్రామ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ పని భారం గ్రామ అభివృద్ధి అధికారికి ఇకపై తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థపై వేరుగా అదే సచివాలయ వ్యవస్థలో పని చేస్తున్న ఒకరికి బాధ్యతలు అప్ప గించాలని కోరుతున్నారు. గ్రామపంచాయతీ వ్యవస్థలో శానిటేషన్, విద్యుత్తు, మంచినీటి సరఫరా, ప్రజా సమస్యలు, పన్నుల వసూలు, సర్వేలు, తదితర విధుల్లో క్షణం తీరిక లేకుండా పనిచేస్తున్న గ్రామ కార్యదర్శులకు సచివాలయ వ్యవస్థ గోరుచుట్టుపై రోకలి పోటుగా మారిందని అంటున్నారు. పైగా సచివాలయం నిర్వహణ వ్యయం కూడా నెలకు రు. 7000 పైబడి పంచాయతీ లకే అవుతోందని చెబుతున్నారు. సచివాలయంలో వచ్చే ఫీజుల ఆదాయాన్ని ఖర్చు చేసుకోవాలి తప్ప, ఆ వ్యవస్థ ఖర్చు కూడా పంచాయతీలు భరాయించాల్సి రావడం మరింత భారంగా మారిం దని కార్యదర్శులు అంటున్నారు. రాష్ట్రవ్యాప్తం గా చేపట్టిన గ్రామ పంచాయతీ వ్యవస్థ సంస్క రణల ఫలితాలు ప్రజల కు రావాలంటే యుద్ధ ప్రాతిపదికన గ్రామ పంచాయతీల తోను, కార్యదర్శి తోను సంబంధం లేకుండా గ్రామ సచివాలయ వ్యవస్థకు సంబంధించి అదే సచివాలయంలో ఉద్యోగికి పర్యవేక్ష బాధ్యతలు అప్పగించాలని, సచివాలయంలకు నెలవారి ఖర్చులను సచివాలయం ఆదాయం పోను తగ్గితే ప్రభుత్వమే నేరుగా చెల్లించాలని ప్రస్తుత గ్రామ కార్యదర్శులు కోరుతున్నారు. ఆ దిశగా గ్రామపంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవాలని ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ కార్యదర్శులు కోరుతున్నారు.

# ఎక్కడైనా ఫ్లెక్స్ పెడతాం ఏ స్థలమైన ఆక్రమిస్తాం మమ్మల్ని ఆపేది ఎవరు







ప్రజా భూమి ప్రతినిధి - పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో మెయిన్ రోడ్డు నందు ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడం, ఆక్రమణలకు నిలయంగా మారింది పిఠాపురం పట్నంలో ఎక్కడైనా ఫ్లెక్స్ కడతావు ఎక్కడైనా కారు పెడతాం ఎక్క డైనా ఆటో నిలుపుతాం. ఏదైనా కబ్జా చేస్తాం మమ్మల్ని అడిగేది ఎవరు. మమ్మల్ని ఆపేది ఎవరు. బరితెగించిన నాయకులు. ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. రోడ్డు విస్తరణ పేరుతో పిఠాపురం మహారాజు వారు విద్యాభివృద్ధి కోసం దానం చేసిన పాఠశాల, క్రీడా స్థలాన్ని ప్రభుత్వ అధికారులు విద్యా శాఖా ధికారులను బెదిరించి స్వాధీ నం చేసుకొని గత పది సంవత్సరాలనుండి రోడ్డు విస్తరణ చేపట్ట కుండా, ఆటో స్టాండ్లు, లారీ స్టాండ్లు, బడ్డీకొట్లు, చేపల బజార్లు, అనేక రకాలుగా ఇతరులకు దారా దత్తం చేసారు. ప్రవేట్ స్థలం యాజమా న్యం రోడ్డుకు మధ్యలో ఉన్నా ప్రభుత్వాధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, సంబందించిన అధికారులు రోడ్డు విస్తరణ చేపట్టాలని, లేని పక్షంలో ప్రభుత్వ పాఠశాల స్థలాలను తిరిగి అప్పగించగలరని కోరుతున్నాము. కొండేపూడి శంకరరావు. ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థి సంఘ్ ప్రతినిధి. పిఠాపురం.

# రూ.17.4 లక్షల సిఎం సహాయంనిధి చెక్కులు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల పక్షపాతిగా పాలన సాగిస్తూ ఆపత్కాలంలో ఉన్న వారికి భరోసాగా నిలుస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో వివిధ కారణాలతో అనారోగ్యం పాలైన వారి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్ లను శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబా లకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతిస్తూ పాలన సాగి స్తుందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15 నెలల కాలంలోనే రామచంద్రపురం నియోజకవర్గంలో పలు దఫాలు గా సీఎం రిలీఫ్‌ఫండ్‌కిందచెక్‌లను బాధిత కుటుంబాలకు అందించి ఆదుకోవడం జరిగిందని, ఈ రోజు 19 మంది లబ్ధిదారులకు రూ. 17 లక్షల 40 వేల 308 చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభు త్వం హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అందని ద్రాక్షగా ఉండే దని, గత పాలకులు వైద్య రంగాన్ని పూర్తిగా విస్మరించారిని ఆయన విమర్శించారు. అటు ఆరోగ్యశ్రీలో వీలు కాని, అత్యవసర పరిస్థితుల్లో వైద్య చికిత్స చేసుకున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అందించి ఆదుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కూటమి పార్టీ సీని యర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పలువురు కూటమి పార్టీ నాయకులు, టీడీపీ పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, రూరల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, కె గంగవరం మం డల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్ , మాజీ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, కంచుమర్తి బాబురావు, వైట్ల సూర్య ప్రకాష్, విత్తనాల వెంకట రమణ, వనుం వీరబ్రహ్మం, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి - పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో15వ వా ర్డు మోహన్ నగర్ కించి వరపు ఎర్ర నాయుడు మున్సిపల్ ప్రైమరీ స్కూ ల్ నందు వార్డ్ కౌన్సిలర్ రాయుడు శ్రీనుబాబు ఆధ్వర్యంలో, స్కూల్ టీచర్స్ ప్రధానోపాధ్యాయులు సుభాష్ స్కూల్లో ఒకటవ తరగతి నుండి ఫిఫ్త్ క్లాస్ వరకు ఐడి కార్డ్స్ స్కూల్ స్టూడెంట్స్ కి ఇవ్వడం జరిగింది. మా స్కూల్ నందు స్కూల్ పిల్లలు చక్కగా చదువుతారు చక్కగా తెలుగు మాట్లాడుతారు ఇంగ్లీష్ మాట్లాడుతారు. హిందీ మాట్లాడతారు. మా స్కూల్ చాలా చక్కగా ఉంటుంది పూల మొక్కలతో అలంక రించి పూల మొక్కల్లో స్కూలు ఉందా అని ఆశ్చర్యం కలిగించే విధంగా ఉంటుంది మా స్కూలి పూలవనంలో కాలుష్యం లేని ప్రదేశంలో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయులకు కౌన్సిలర్ రాయుడు శ్రీనుబాబు అభినందనలు తెలిపారు.

ప్రజాభూమి
జనరల్
శనివారం, అక్టోబరు 25, 2025


# పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన జగన్

జగన్ పై టీడీపీ నాయకుల అనుచిత వ్యాఖ్యలు సమంజసం కాదు

జిల్లా వైకాపా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా నేతలు

ప్రజాభూమి, లేపాక్షి:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై లేపాక్షి తెలుగుదేశం పార్టీ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని జిల్లా వైకాపా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా లేపాక్షి మండలం వైకాపా కన్వీనర్ ని సార్ అహమ్మద్ తో కలసి శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో అర్హులందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందజేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై బురద చల్లడం మంచి పద్ధతి కాదన్నారు. ఏ గ్రామంలో చూసిన అందరికీ సంక్షేమ పథకాలందాయన్నారు. లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాలు అమలు కాని ప్రజలు లెక్కకు మిక్కిలిగా ఉన్నారని ఆ విషయాలపై టిడిపి నేతలు దృష్టి సారించాలని సూచించారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నత స్థానాన్ని సంపాదించారన్నారు. ప్రజల మనసుల్లో నిలిచిన జగన్మోహన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదని వారు టిడిపి నేతలకు హితవు పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఆమానుల్లా, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.



# వైయస్సార్ సిపి పార్టీ పదవులు పొందిన వారికి ఘన సన్మానం

ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని వైయస్సార్సీపి పార్టీ పదవులు పొందిన ఎస్టీ సేల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేవరకొండ రమేష్ ను, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎం చౌడప్పను, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గరడంపల్లి నారాయణస్వామిని, రూరల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కూనుతురు గోపాల్, అనుబంధ విభాగాలలో పదవులు వచ్చాయి. పట్టణంలోని ఎన్జీవో హోం లో మిత్రులు, తోటి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా వీరందరినీ బడన్నపల్లి నరసింహులు, వారి మిత్రబృందం సన్మానించారు. అనంతరం సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ.. వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధికి, వచ్చే ఎన్నికల్లో తాము అహర్నిశలు కృషి చేస్తామని వారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బడనపల్లి నరసింహులు, బడనపల్లి ముట్ట, తేజ, నటరాజ, మల్లికా, పోతులయ్య, రాఘవ తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలతో వైవిఆర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత


యోగివేమన జలాశయం గేట్ల నుంచి ప్రవహిస్తున్న నీరు

ప్రజాభూమి, ముదిగుబ్బ

ముదిగుబ్బ మండలంలోని అడవిబ్రాహ్మణపల్లి సమీపంలో నిర్మించిన యోగివేమన రిజర్వాయర్ (వైవిఆర్ ప్రాజెక్టు) గేట్లను అధికారులు శుక్రవారం ఎత్తి నీటిని వదిలారు. ప్రస్తుతం కురుస్తున్న భారీవర్షాల కారణంగా పైతట్టు ప్రాంతాల నుంచి ప్రాజెక్టులోకి పెద్ద ఎత్తున నీరు వచ్చి చేరింది. దీంతో ఇరిగేషన్ శాఖ డీఈ రాజన్న, జేఈ కృష్ణకుమార్ పర్యవేక్షణలో రెండు గేట్లను అడుగు చొప్పున ఎత్తి నీటిని విడుదల చేశారు. నీటి నిల్వ పరిస్థితి ప్రాజెక్టు సామర్థ్యం: 0.85 టీఎంసీప్రస్తుత నిల్వ: 0.81 టీఎంసీప్రవాహం: 1685 క్యూసెక్కులు సెకనుకువిడుదల: అదే స్థాయిలో రెండు గేట్ల ద్వారాజేఈ కృష్ణకుమార్ మాట్లాడుతూ –> "ప్రాజెక్టులోకి భారీగా నీరు వస్తుండటంతో జాగ్రత్త చర్యలుగా రెండు గేట్లు ఎత్తాము. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి" అని తెలిపారు. గ్రామాల్లోఅధికారులు పర్యటన...ప్రాజెక్టు గేట్లు ఎత్తకముందే తహసీల్దార్ నారాయణస్వామి, ఆర్ఐ భాస్కర్ రెడ్డి, రెవెన్యూ, ఇరిగేషన్ సిబ్బంది కలిసి దొరిగల్లు, నక్కలపల్లి, నాగలగుబ్బల, అడవిబ్రాహ్మణపల్లి, ఏబీపల్లి తండా, ఇందుకూరు, మర్తాడు గ్రామాల్లో పర్యటించారు.రైతులకు, గొర్రెల కాపరులకు, పశువుల యజమానులకు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు.> "నది పరివాహక ప్రాంతాల వద్ద పశువులు, వ్యవసాయ పరికరాలు, బోర్లు, స్టార్టర్లు భద్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచనలు ఇచ్చారు." విడుదల చేసిన నీరు నక్కలపల్లి, దొరిగల్లు, ఇందుకూరు, మర్తాడు గ్రామాల మీదుగా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి చేరనుంది. అదేవిధంగా ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల గుండా మండలంలోని పలు చెరువులలోకి నీరు చేరనుంది.ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో రెవెన్యూ, ఇరిగేషన్, పోలీసు శాఖల సిబ్బంది పహారా కాస్తున్నట్లు చెప్పారు.శనివారం ఉదయం వరకు గేట్లు ఎత్తి ఉంచనున్నట్లు అధికారులు తెలిపారు.

# యూటీయూసీ రాష్ట్ర మహాసభల కరపత్రాల విడుదల


ప్రజాభూమి, హిందూపురం టౌన్

యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (యూటీయూసీ) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు పట్టణంలోని ఆర్. అండ్.బి అతిథి గృహంలో శుక్రవారం మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డిసెంబర్ 27, 28 తేదీలలో హిందూపురంలో రెండు రోజులపాటు ఈ మహాసభలు జరుగుతాయన్నారు. మహాసభల్లో ప్రధాన అంశాలుగా దేశ, రాష్ట్ర రాజకీయ పరిణామాలు, ఉద్యోగ, కార్మికులపై ఎలాంటి ప్రభావితం చూపుతున్నాయని అంశాలపైన, కనీస వేతనాలపైన, సంక్షేమ పథకాల పైన, పిఎఫ్, పెన్షన్ సమస్యల పైన, కాంట్రాక్ట్ ఉద్యోగులు రెగ్యులరైజేషన్, సామాజిక భద్రత, ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ అంశాలన్నింటిని చర్చించడం జరుగుతుందన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఏ.శ్రీనివాసులు, తిప్పన్న, కోటేశ్వరుడు, తిమ్మక్క, నరసింహులు, శ్రీరాములు, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

# పదోన్నతి ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలో పురపాలక సంఘం పాఠశాలల్లో విధులు నిర్వహిస్తూ పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు శుక్రవారం ఎస్.టి.యు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యం లో శుక్రవారం అజీజీయా ము న్సిప ల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానిం చారు. అదే విధంగా మండల విద్యాశాఖ అధికారి గా తన సర్వీసును 20 సంవత్సరాలు పూర్తి చేసు కున్న నేపథ్యంలో ఎంఈఓ గంగప్పను ఉపాధ్యాయులు అందరూ కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు గతంలో ఎప్పుడూ లేని విధంగా పురపాలక సంఘ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు పెద్ద ఎత్తున పదోన్నతులను కల్పించడం పై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడంపై పెట్టిన శ్రద్ధ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంపై కూడా దృష్టి సారించాలన్నారు. అలాగే ఇటీవల ఉపాధ్యాయులకు టీచర్ అర్హత టెస్ట్ నిర్వహించడం అసంబద్ధమైన నిర్ణయమని, వెంటనే టీచర్ అర్హత టెస్ట్ ను ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్సీ కమిషన్ నియమించి తక్షణమే ఐఆర్ ప్రకటించాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంఈఓ-2 ప్రసన్నలక్ష్మి, ఎస్.టి.యు జిల్లా ఆర్థిక కార్యదర్శి గోపాల్ నాయక్, పట్టణ అధ్యక్షు లు సమీవుల్లా, వివిధ పాఠశాలల హెచ్ఎంలు సామ్రాజ్యం, కృష్ణమోహన్, రమణ, విజయ కుమార్ నాయక్, పెన్నోబులం, రోహిణి, గంగాధర్, లీలావతి, వసీం, జబీవుల్లా, రాము తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల తీరుపై ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఆగ్రహం

## -మండల గ్రాంట్ ఏం చేశారంటూ నిలదీత

## -సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీల ప్రశ్నల వర్షం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

అవినీతి అధికారులకు హిందూ పురం రూరల్ మండల పరిధి లోని తూముకుంట గ్రామం, పారిశ్రామిక వాడ కల్పవృక్షంగా మారిందని, ఈ ప్రాంతంలో కాలుష్యంతో పాటు విద్యుత్ శాఖ అధికారులు పోల్ ఎక్కాలి అంటే ప్రజలు రూ.700 ముట్ట చెప్పాల్సిన పరిస్థితి ఉందని ఎంపీటీసీ షమీం ఆరోపించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ రత్నమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల వ్యాప్తంగా దాదాపు 28 శాఖల అధికారులు పాల్గొనాల్సి ఉన్నప్పటికీ కేవలం తూ తూ మంత్రంగా పలు శాఖల అధికారులు మాత్రమే, అది కూడా మండల స్థాయి అధికారులు కాకుండా కిందిస్థాయి సిబ్బంది పాల్గొన్నారు. దీంతోపాటు మండల వ్యాప్తంగా 14 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటికి అనుసంధానంగా 16 సచివాలయాలు ఉన్నాయి. అయితే కేవలం ముగ్గురు కార్యదర్శులు లో మాత్రమే సమావేశానికి హాజరు కావడంతో ఎంపీపీతో పాటు వైస్ ఎంపీపీలు ఎంపీడీవో ఆనంద్ ప్రసాద్ పై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సమావేశానికి మండల స్థాయి అధికారులు రావాల్సి ఉన్నప్పటికీ ఏ ఒక్క సమావేశంలో కూడా మండల స్థాయి అధికారులు పాల్గొనడం లేదు. కనీసం మీ పరిధిలో పనిచేస్తున్న గ్రామ సచివాలయ కార్యదర్శులు సైతం సమావేశానికి హాజరు కావడం లేదంటే, మీరు ఎంత నిర్లక్ష్యంగా పనిచేస్తున్నారో అర్థమవుతోందన్నారు. ఇకపై జరిగే సమావేశాలకు తప్పనిసరిగా మండల స్థాయి అధికారులతో పాటు ప్రతి కార్యదర్శి పాల్గొనే విధంగా చూడాలన్నారు. అనంతరం ఆయా శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించి పనితీరును వివరించారు. దీనిపై వైస్ ఎంపీపీలు రఘునాథ్ రెడ్డి, రామాంజి, పలువురు ఎంపీటీసీలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ ప్రతి మూడు నెలలకు ఒకసారి వార్తలు చదివినట్లు ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికను చదువుతున్నారే తప్ప గ్రామస్థాయిలో ఏ ఒక్క అధికారి కూడా కనిపించడం లేదన్నారు. సమస్యలు ఉన్నాయని అధికారులకు విన్నవిస్తున్నప్పటికీ వారిలో కనీస చలనం లేదన్నారు. ఇలా ఎంపీటీసీలు అధికారులతో ప్రశ్నల వర్షం కురిపించారు. ఇక ఆర్టీసీ అధికారులు అయితే ఉచిత బస్సు అంటూ గొప్పలు చెబుతున్నారు. 14 గ్రామపంచాయతీలలో ఏ గ్రామానికి ఆర్టీసీ బస్సు నడుపుతున్నారో చెప్పాలన్నారు. దీనిపై ఆర్టీసీ అధికారి తమ వద్ద పూర్తిస్థాయిలో బస్సులు, సిబ్బంది లేకపోవడంతో నడపడం లేదన్నారు. కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మండల గ్రాంట్ ఎంత వచ్చింది, వచ్చిన గ్రాంట్ లో గ్రామాలలో ఏ అభివృద్ధి పనులు వివరించాలని అధికారులకు నిలదీశారు. దీనిపై ఎంపీడీవో ఆనంద ప్రసాద్ నూతనంగా బాధ్యతలు స్వీకరించానని, సిబ్బంది నుంచి నివేదికలు తెప్పించుకొని సభ్యులందరికీ వివరిస్తానన్నారు. తుమకుంట ఎంపీటీసీ షమీం మాట్లాడుతూ, పారిశ్రామిక వాడలో రసాయన పరిశ్ర మలు, స్టీల్ పరిశ్రమల వల్ల తీవ్ర కాలుష్యం ఏర్పడుతున్నది. ఈ విషయంపై పలుమార్లు సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ఏ ఒక్క అధికారులలో కూడా కనీస స్పందన రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక విద్యుత్ శాఖ అధికారుల తీరు అయితే మరి అధ్వాన్నంగా ఉందని, విద్యుత్ స్తంభాలు ఎక్కలేని వారికి లైన్ మెన్ గా ఉద్యోగం ఎలా ఇచ్చారన్నారు. అతను విద్యుత్ స్తంభం ఎక్కకపోవడంతో వేరే వారిని బినామీలుగా పెట్టుకున్నారని, అతను గ్రామంలోకి వచ్చి విద్యుత్ స్తంభం ఎక్కితే ప్రజలు రూ. 700 ఇవ్వాల్సిన దుస్థితి ఉందన్నారు. దీంతో డబ్బులు లేక చిన్న చిన్న మరమ్మత్తులు ఏర్పడితే చేయించుకోలేని దుస్థితిలో మా ప్రాంత ప్రజలు ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో అధికారులు సమావేశానికి హాజరు కాలేదని, దీంతో సమావేశాన్ని వాయిదా వేసి మరో వారం రోజుల్లో మండల స్థాయి అధికారులు అందరిని హాజరు పరిచే విధంగా చర్యలు తీసుకొని సమావేశాన్ని నిర్వహించాలని ఎంపీపీకి వైస్ ఎంపీపీలు సూచించారు. దీనిపై ఎంపీపీ అధికారులతో చర్చించి సమావేశాన్ని నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో జెడ్ పి టి సి నాగభూషణ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు



మండల సమావేశం


అధికారులు రాకపోవడంతో ఖాళీగా ఉన్న కుర్చీలు

# జూమాకులపల్లిలో వైభవంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ

## -మహిళల దీపోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మండలంలో కొటిపి సమీపంలోని జూమాకులపల్లి లో శుక్రవారం వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రాణప్రతిష్ఠాపన, మూర్తిహోమం, కళాహోమం, అంగ హోమం, గోవు, మహాకుంభాభిషేకం వంటి పూజలను వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ నిర్వహించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగం చేశారు. ఈ సందర్భంగా మహిళలు బియ్యం పిండి, బెల్లంతో తయారుచేసిన సెలిమిడిని ప్రత్యేకంగా అలంకరించుకొని ఊరేగింపుగా దేవాలయానికి చేరుకుని హారతులు ఇచ్చి దీపోత్సవం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, మానవత విలువలు సమాజంలో మానవుడు నివాసయోగ్యమైన విధానాన్ని రామాయణ గ్రంథం ద్వారా విశ్వానికి చెప్పినవాడు ఆదికవి మహర్షి వాల్మీకి అన్నారు. రామాయణాన్ని ఏడు ఖండాలు, 24 వేల శ్లోకాలను ద్వారా సామాజిక పరిస్థితులు, ప్రజల జీవన విధానాన్ని వివరించారన్నారు. మహర్షి వాల్మీకి పరివర్తన మార్గాన్ని ప్రపంచానికి చూపించారని, అటువంటి మహోన్నతను ఋషికి ఆలయం ద్వారా పూజించుకోవడం సుకృతమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవినహళ్లి ఆనంద్ కుమార్, మాజీ జడ్పిటిసి ఆదినారాయణ, వాల్మీకి సంఘం అధ్యక్షులు వెంకట రమణప్ప, వాల్మీకి నాయకులు ఆకుల సూరి, రాజశేఖర్, ఎన్.బి.కె.రాజు, స్థానిక వాల్మీకి నాయకులు కిష్టప్ప, ఛాలెంజ్ రాముడు, జయప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


దీపోత్సవ దృశ్యం


దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న వాల్మీకి నాయకులు


ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

# చౌడేశ్వరి దేవి నూతన ఆలయానికి శంకుస్థాపన

## -హాజరైన మున్సిపల్ చైర్మన్, ఎమ్మెల్యే కార్యదర్శులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లి నంది సర్కిల్ వద్ద నూతనంగా చౌడేశ్వరి దేవి ఆలయ నిర్మాణానికి ఆలయ ధర్మకర్త బండారం బాలాజీ ఆధ్వర్యంలో శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆలయంలోని అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. నూతన ఆలయ నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, బాలాజీ శంకుస్థాపన చేశారు. తెల్లవారుజామున శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి పంచామృత మహాభిషేకం, కలశార్చన, గణపతి హోమం, నవగ్రహ హోమం, సుదర్శన హోమం, శ్రీ చౌడేశ్వరి దేవి చండీ హోమం, మహా పూర్ణాహుతి మహా మంగళహారతి ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట ఆంజినప్ప, టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్లు భారతి, మహాలక్ష్మి, రాఘవేంద్ర, మద్దన జయరాములు, టీడీపీ నాయకులు నాగేంద్ర, హరీష్ కుమార్, అమర్ నాథ్, నెట్టప్ప, నారాయణ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో బస్సు ప్రమాదం భాధాకరం

## – జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేముల



కర్నూలు జిల్లా, కల్లూరు మండలం, చిన్నటేకూరు వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం అత్యంత భాధాకరమని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా. దాసరి రవిశంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు దగ్ధమై ప్రయాణికులు సజీవ దహనం కావడం విషాదకరమని అన్నారు. గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని , వారికి అటు ప్రభుత్వము, ఇటు బస్సు యాజమాన్యం పరిహారం చెల్లించాలని రవిశంకర్ విజ్ఞప్తి చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. చనిపోయిన వారి ఆత్మలకు శాంతిని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు.

# పాపాగ్ని నదిలోకి వరద నీరు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సీఐ. టి. నరసింహులు

ప్రజాభూమి, వేంపల్లె



తుఫాను ప్రభావం కారణంగా భారీగా వర్షాలు కురుస్తున్నాయని, అందులో భాగంగా వేంపల్లె లో ఎడతెరిపి లేకుండా వర్షం కురు స్తుండటం వల్ల పాపాగ్ని నదిలోకి భారీగా వరద నీరు చేరుతోందని, దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉం డాలని సీఐ. టి.నరసింహులు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్ర వారం తన సిబ్బందితో కలిసి పాపాగ్ని నది ఒడ్డున హెచ్చరిక సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ అల్పపీడనం ప్రభావం వల్ల గత నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో వాగులు, వంకలు నదీ ప్రవాహం పెరుగుదల అయ్యే అవకాశం ఉందని అన్నారు. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ వాగులు, వంకలు, నదీ ప్రవాహం దగ్గర కు వెళ్లకుండా ఉండాలని సూచించారు. పట్టణానికి సమీపంలో ఉన్న పాపాగ్ని నది కి వరద నీరు చేరుతోందని, నదిలో అక్కడక్కడ పెద్ద పెద్ద గుంతలు ఉండటంతో ప్రజలు ఎవరూ పాపాగ్ని నదిలోకి వెళ్లరాదని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులు అయితే తప్ప ప్రజలు బయటకు రావద్దని తెలిపారు. ఏదైన సహాయం కొరకు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ. నరసింహులు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి

ప్రజాభూమి, వేముల



మండల కేంద్రంలోని చర్చిలో శుక్రవారం జరిగిన , క్రిస్టియన్ కాలనీ టీడీపీ సీనియర్ నాయకుడు వేల్పుల, సోసైటీ డైరెక్టర్ తొలిసాకు రాము కుమారుడు, కోడలు తొలిసాకు అజయ్ -పూజిత ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి అయన సోదరుడు పేర్ల శేషా రెడ్డి , వేల్పుల సోసైటీ అధ్యక్షుడు రాగిపిండి సుధాకర్ రెడ్డి

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

## సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు



ప్రజాభూమి పోరుమామిళ్ల :

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం పోరుమామిళ్ల లోని అంబేద్కర్ సర్కిల్ లో పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు సబ్ ఇన్స్పెక్టర్ ఆర్ వి కొండారెడ్డి మరియు సిబ్బందితో వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, మైనర్ పిల్లల డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రికార్డులు లేని వాహనాలను సీజ్ చేసి వాటి పై చలానాలు విధించడం అయినది.

ఇందులో భాగంగా సుమారు 15 నెంబర్ ప్లేట్ లేని, ముగ్గురు మైనర్ పిల్లలు నడిపే వాహనాలను సీజ్ చేయడం జరిగింది పేర్కొన్నారు.

# నష్ట నివారణకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలి

## ముంపు పొలాలను పరిశీలించిన జేడిఏ విజయ్ కుమార్



కాజులూరు, ప్రజా భూమి ప్రతినిధి

గత నాలుగు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు నేలనంటిన వరి చేల విషయంలో అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కాకినాడ జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు ఎన్ విజయ్ కుమార్ అధికారులు సూచించారు. ఈ



మేరకు శుక్రవారం కాజులూరు మండల పరిధిలోఅకాల వర్షాలతో ముంపుకు గురైన పంట పొలాలను జెడిఏ ఎన్. విజయ్ కుమార్, పెద్దాపురం ఏరువాక డాట్ సైంటిస్ట్ ఏ సీతారామ శర్మ సంయుక్తంగా పరిశీలించారు. మండల పరిదిలో పెదలంక ,కోలంక, నామావానిపాలెం, పల్లిపాలెం గ్రామాలతోపాటు పల్లపు ప్రాంతాలను పరిశీలించి రైతులకు నష్ట నివారణ చర్యలుపై పలు సూచనలు సలహాలు చేశారు .ఈ సందర్భంగా జేడిఏ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల అకాల వర్షాల కారణంగా మండలంలోని అనేక ప్రాంతాల్లో పొలాలు ముంపుకు గురయ్యాయని ఈనిక దశనుండి గింజ పాలు పోసుకునే దశలో ఉన్నాయని ఇవన్నీ నేల నంటడంతో రైతులు చాలా నష్టపోతారన్నారు.పల్లపు ప్రాంతాల్లో నిలిచిన నీటి వల్ల పంటలు దెబ్బతిని, రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారనీ ఈ పరిస్థితుల్లో వ్యవసాయ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవడం అవసరం ఉందన్నారు. ప్రస్తుతం వరిపంట గింజపాలు పోసుకునే దశ నుండి గింజగా మారుతున్న దశలో ఈవర్షాలు వల్ల అధిక శాతం రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని గుర్తించారు.ముంపు ప్రభావిత ప్రాంతాలను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి రైతులతో చర్చించి వారి సమస్యలను వినడం, తగిన సాంకేతిక సలహాలు ఇవ్వడం అత్యవసరం అని గుర్తించామని తెలిపారు .నీటి పారుదల వ్యవస్థలో లోపాలను గుర్తించి, భవిష్యత్తులో ముంపు పునరావృతం కాకుండా నివారణ చర్యలు చేపట్టడం కూడా అవసరం అన్నారు.మొత్తంగా, ముంపు వల్ల కలిగిన నష్టాన్ని తగ్గించేందుకు అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు రావాలనీ రైతులు నిరాశలో కాకుండా తిరిగి పంట సాగు చేయగలుగు తారని ప్రభుత్వం,వ్యవసాయ శాఖ కలసి పనిచేయాలని ఇలాగే కృషి చేస్తే మాత్రమే రైతు ఆర్థికంగా బలపడతాడనీ రైతులు ఆశభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కడప ఏడీఏ బాబురావు మండల వ్యవసాయ అధికారి వి.అశోక్, కోలంక సహకార సంఘం చైర్మన్ బోండా వెంకట నరసింహా నాయుడు, నీటి సంఘం డీసీ చైర్మన్ దాట్ల విజయ రాజు, కోలంక మాజీ సహకార సంఘం అధ్యక్షులు భూపతిరాజు రామచంద్ర రాజు వ్యవసాయ శాఖ సహాయకులు దుర్గాప్రసాద్ , సాయిప్రసన్న, పలువురు రైతులు కౌలు రైతులు పాల్గొన్నారు.

# వంక వారి గూడెం కల్వర్టు 24 గంటల పూర్తవుకమునుపే కొట్టుకుపోయిన తూరలు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ఆగమేఘాల మీద వంక వారి గూడెం కల్వర్టును పూర్తి చేశారు. 24 గంటలు గడవక మునుపే తోర్లు కొట్టుకుపోవడంతో గిరిజన గ్రామ ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ ప్రాంతంలో చిన్నపాటి బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని ఏళ్ల తరబడి గొంతెమ్మ కోరిక లాగా కోరుతున్నామని అయినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బ్రిడ్జి ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు తయారు చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు.

# స్థిరమైన సాంకేతిక అభివృద్ధికి సెన్సార్లు కీలకం వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి

రాజమహేంద్రవరం



ప్రస్తుత ప్రపంచం గ్లోబల్ వార్మింగ్, కాలుష్యం వంటి అనేక పర్యావరణ సమస్యలను ఎదుర్కొంటుందని, ఈ తరుణంలో స్థిరమైన సాంకేతికతల అభివృద్ధికి సెన్సార్లు కీలక పాత్ర పోషిస్తాయని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ తెలిపారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఒకరోజు వర్క్ షాప్ ను నిర్వహించారు. శుక్రవారం యూనివర్సిటీ సెమినార్ హాల్లో "సెన్సార్లు ఇంటర్ఫేసింగ్ అండ్ ఇంటెగ్రేషన్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్" అనే అంశంపై నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విసి ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ హాజరై వర్క్ షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ స్థిరత్వాన్ని సాధించడంలో, వన్ హెల్త్‌కు మద్దతు ఇవ్వడంలో మరియు స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను (%ాణ+ం%) నెరవేర్చడంలో సెన్సార్ల కీలక పాత్రపై దృష్టి పెడుతుందన్నారు. స్థిరమైన అభివృద్ధిని సాధించడంలో, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, యంత్ర అభ్యాసం, 5జీ కమ్యూనికేషన్ మరియు క్లౌడ్ కంప్యూటింగ్ వంటి సాంకేతికతలు పర్యవేక్షణ మరియు నివారణ అనువర్తనాల కోసం ఉపయోగించబడ్డాయన్నారు. అయితే సెన్సార్లు ఈ తెలివైన, స్థిరమైన సాంకేతిక పురోగతికి ప్రాథమిక వెన్నెముకగా పనిచేస్తాయన్నారు.మానవ వనరుల అవసరాలను తగ్గించడం మరియు సమాజ శ్రేయస్సు కోసం వనరుల సామర్థ్యం మరియు స్థిరత్వాన్ని మెరుగుపరచడం ద్వారా వివిధ రంగాలలో స్మార్ట్ మరియు ఇంటెలిజెంట్ సెన్సింగ్ పరికరాల యొక్క పెద్ద ఎత్తున ఉపయోగపడుతున్న అన్నారు. రిసోర్స్ పర్సన్స్ ఎన్ఐటి వరంగల్ కెమికల్ ఇంజనీరింగ్ విభాగం డాక్టర్ కె.ఎస్. రాజమోహన్, సి ఎస్ ఐ ఆర్ హైదరాబాద్ నుండి ఇన్స్ట్రుమెంటేషన్ విభాగం ఎయిర్‌బోర్న్ మరియు ఇంజనీరింగ్ జియోఫిజిక్స్ సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ జి వంశీకృష్ణ హాజరై "సెన్సార్లు ఇంటర్ఫేసింగ్ అండ్ ఇంటెగ్రేషన్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్" పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందజేశారు. గ్రీన్ నానోటెక్నాలజీ మరియు వ్యర్థాల నుండి సంపద మాడ్యూళ్ల ఏకీకరణతో మద్దతు ఇచ్చే సెన్సార్లలో స్థిరత్వాన్ని సాధించడానికి సవాళ్లు మరియు ప్రత్యామ్నాయ పరిష్కారాలను తెలియజేశారు. రెండు సాంకేతిక సెషన్‌లు స్థిరమైన అభివృద్ధి యొక్క కీలకమైన ప్రాముఖ్యతను మరియు దానిని సాధించడంలో తెలివైన సెన్సార్ టెక్నాలజీలు పోషించే కీలక పాత్రను వివరించారు. సాంకేతిక పురోగతి యొక్క వేగవంతమైన వేగం వివిధ పర్యావరణ సవాళ్లకు దారితీసింది, కఠినమైన విధానాలు మరియు వినూత్న పరిష్కారాలు అవసరం. ఏ ఐ తో సెన్సార్‌లను అనుసంధానించడం ద్వారా, కాంపాక్ట్ మరియు ఇంటెలిజెంట్ బయోసెన్సర్ మాడ్యూల్‌లు అభివృద్ధి చేయబడ్డాయని, శుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పెంపొందించడం మరియు మెరుగైన భవిష్యత్తు కోసం స్థిరత్వ లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. తర్వాత అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా పి వెంకటేశ్వరరావు, కన్వీనర్ జె. హనుమంతు, కో కన్వీనర్లు డా డి శ్రీనివాసరావు, డా డి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# 2027 గోదావరి పుష్కరాల విజయవంత నిర్వహణకు సమగ్ర కార్యాచరణ అవసరం

## సుమారు 6 కోట్ల మంది భక్తులు పుణ్య స్థానాలు చేస్తారని అంచన...

## భక్తులకు మౌలిక సదుపాయాలు సమకూర్చాలి...

## తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాలు



ప్రజా భూమి ప్రతినిధి

రాజమహేంద్రవరం

2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు.

శుక్రవారం బొమ్మూరు కలెక్టరేట్ సమావేశ మందిరంలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళికలు, సన్నద్ధతపై సంబంధిత శాఖలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.పోలీస్, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పుష్కరాలకు చేపడుతున్న ఏర్పాట్లను వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత పుష్కరాల అనుభవాలను పరిగణలోకి తీసుకొని 2027 గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సూచించారు. సుమారు ఆరు కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు చేయనున్నారని అంచనా ఉన్నందున, మౌలిక సదుపాయాలు, క్రౌడ్ మేనేజ్మెంట్, రవాణా వ్యవస్థ, వసతి, ఆహారం, వైద్య సేవలు మరియు స్వచ్ఛత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలను నిర్దేశించి దశలవారీగా పనులు పూర్తి చేయాలని, ట్రాఫిక్, క్రౌడ్ మరియు డిజాస్టర్ మేనేజ్మెంట్ అంశాలపై పోలీస్ శాఖ రూపొందించిన ప్రణాళికలను మరింత శాస్త్రీయంగా అమలు చేయాలని సూచించారు.

విశాఖపట్నం, విజయవాడ, ఖమ్మం ప్రాంతాల నుంచి రాజమండ్రి మీదుగా వచ్చే వాహనాలను పట్టణంలోకి రానివ్వకుండా ప్రత్యామ్నాయ రోడ్డు మార్గాలు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పుష్కరాలకు వచ్చే వాహనాలు పట్టణ సరిహద్దుల్లో ఏర్పాటు చేయబోయే ప్రత్యేక పార్కింగ్ జోన్లలో నిలిపి, అక్కడి నుంచి షటిల్ బస్సులు నడిపి భక్తులను ఘాట్లకు తరలించడం ద్వారా ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించాలన్నారు. పుష్కరాల సమయంలో రోజుకు సుమారు రెండు లక్షల మంది రైలుమార్గంలో, 25 వేల మంది బస్సుల ద్వారా రావచ్చని అంచనా ఉన్నందున, రైల్వే, ఆర్టీసీ, రవాణా శాఖలు సమన్వయంతో వారం రోజుల్లో సమగ్ర ప్రణాళిక సమర్పించాలని సూచించారు.పుష్కరాల దృష్ట్యా పట్టణంలోని సుమారు 25 ప్రధాన రోడ్ల విస్తరణ ప్రతిపాదనలో ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. వీటిలో ముఖ్యంగా తూర్పు రైల్వే స్టేషన్, ఎయిర్‌పోర్ట్, కాతేరు, మొరంపూడి నుంచి సరస్వతి ఘాట్ రోడ్డు మరియు కోటిలింగాల ఘాట్ రోడ్డు మార్గాల విస్తరణ ద్వారా ట్రాఫిక్ మరియు భక్తుల రాకపోకలు సులభతరం అవుతాయని వివరించారు.రాజమహేంద్రవరం పట్టణంలోని ఖాళీ స్థలాలను గుర్తించి పార్కింగ్ జోన్లు, తాత్కాలిక వసతి గృహాలు, ఆహార పంపిణీ కేంద్రాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాల వేదికలు ఏర్పాటు చేయాలని సూచించారు.

ప్రస్తుతం రాజమహేంద్రవరం పట్టణంలో 34 ఘాట్లు, కొవ్వూరు నియోజకవర్గంలో 31 ఘాట్లు కలిపి మొత్తం 65 ఘాట్లు 2.7 కిలోమీటర్ల మేర ఉన్నాయని, కొత్తగా 1.95 కిలోమీటర్ల మేర ఘాట్లను విస్తరించడం, నూతనంగా నిర్మించడం ద్వారా మొత్తం 4.7 కిలోమీటర్ల మేర ఘాట్లు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.విఐపీల కోసం విమానాశ్రయం, జాతీయ రహదారుల సమీపంలో ప్రత్యేక ఘాట్లను ఏర్పాటు చేయాలని, వృద్ధులు, మహిళలు, వికలాంగులు పుష్కర స్నానాలు చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ధవలేశ్వరం నుంచి సీతానగరం వరకు గోదావరి ఫ్లడ్ బ్యాంక్ రహదారి అభివృద్ధి చేయడం ద్వారా రాజమహేంద్రవరం పట్టణ ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుందని ఇరిగేషన్ అధికారులు వివరించారు.పుష్కరాలు వర్షాకాలంలో జరిగే అవకాశం ఉన్నందున, వరదల ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని డ్రైనేజ్ సిస్టమ్, ఘాట్ల స్థిరత్వం, భక్తుల భద్రత వంటి అంశాలపై సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు.భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక కంట్రోల్ రూమ్, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్, సీసీ కెమెరా పర్యవేక్షణ, హెల్ప్ సెంటర్లు, ఫైర్ అండ్ డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్స్, స్వచ్ఛత సిబ్బంది మరియు వాలంటీర్లను సమన్వయంతో పనిచేయించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, డీఆర్ఓ టి. సీతారామమూర్తి, ఆర్డీవోలు రాణి సుష్మిత, ఆర్. కృష్ణ నాయక్, ఆర్.ఎం.సి అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వృద్ధుడి నేత్రదానం

## భార్య ఆశయాన్ని నెరవేర్చిన కుటుంబ సభ్యులు





ప్రజా భూమి ప్రతినిధి


రాజమహేంద్రవరం.

గ్రామీణ ప్రాంతాల్లో కూడా రక్తదానం మాదిరిగా నేత్రదానంపై అవగాహన పెరుగుతుంది. మనిషి మరణాంతరం మళ్లీ చూడ గలిగే అవకాశం కలుగుతుంది ఈ నేత్ర దానం వల్ల అందుకునే డాక్టర్ బీఅర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక గ్రామానికి చెందిన చోడపనీడి వీర్రాజు (81) వృద్ధాప్యంతో గురువారం రాత్రి మృతి చెందాడు. అయితే తన భర్త కళ్లు దానం చేయాలని వీర్రాజు భార్య సరస్వతి పట్టుపట్టడంతో వారి కుటుంబ సభ్యులు ఆయన నేత్రాలు దానం చేయడానికి నిడదవోలు రాజేశ్వరి రామకృష్ణనన్ నేత్ర వైద్యశాలకు సమాచారం ఇచ్చారు. ఆ లయన్స్ క్లబ్ ప్రతినిధులు చెముడులంక వచ్చి వీర్రాజు నేత్రాలను సేకరించి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వీర్రాజు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ 81 సంవత్సరాలు వచ్చినప్పటికీ ఎప్పుడు కళ్ళజోడు అవసరం లేకుండా ఎంతో ఆరోగ్యవంతంగా ఉన్న ఆయన నేత్రాలు ఆయనతో పాటు మంటల్లో కలిసిపోకుండా ఉండేందుకు ఇలా దానం చేసి మరో ఇద్దరికి చూపుని ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే ఆ కంటి ఆసుపత్రి ప్రతినిధి సుధారాణి మాట్లాడుతూ మనిషి మరణించిన తర్వాత ఆరు గంటల లోపు తమకు సమా ఇవ్వాలన్నారు. మృతి చెందిన వారు కంటిపై తడిగుడ్డ ఉంచాలన్నారు. అలాగే ఫ్రీజర్ బాక్స్ లో మృత దేహాన్ని ఉంచితే 24 గంటల వరకు నేత్రాలు సేకరించడానికి అవకాశం ఉంటుందన్నారు. తమ ఆసుపత్రికి ఫోన్ నెం.9390434887 ద్వారా సమాచారం ఇవ్వొచ్చున్నారు.వీర్రాజు నేత్రాలు దానం చేసిన ఆ కుటుంబ సభ్యలను పలువురు అభినందించారు.

# కోటి దీపోత్సవంలో పాల్గొని పునీతులు కండి.... తేజోమూర్తుల సుబ్రహ్మణ్య శర్మ

ప్రజా భూమి ప్రతినిధి

ప్రత్తిపాడు



కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో డిసిసిబి బ్యాంకుకి వెనక ఉన్న ఖాళీ స్థలంలో గురు భవాని పత్రి రమణ ఆధ్వర్యంలో తలపెట్టిన కోటి దీపోత్సవం,సహస్ర లింగార్చన కార్యక్రమాల్లో హిందూ బంధువులు హాజరై జయప్రదం చేయాలని ప్రముఖ పురోహితులు తేజోమూర్తుల సుబ్రహ్మణ్య శర్మ మీడియాతో శుక్రవారం అన్నారు.ఈ సందర్భంగా కోటి దీపోత్సవం కమిటీతో ఏర్పాట్లను పర్యవేక్షించిన అనంతరం సుబ్రహ్మణ్య శర్మ మీడియాతో మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసంలో 2వ సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుండి 1000 రూపాయలు టిక్కెట్ పొందిన దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించి శంభో శంకరుడికి ఇష్టమైన పలు రకాల ద్రవ్యాలతో అభిషేకించి సాయంత్రం 5 గంటలకు కోటి దీపోత్సవం కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న అయ్యప్ప స్వాములకు,గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చిలకమర్తి వీరభద్రం,గురుభవాని గానాల గంగాధర్,మార్లపూడి అప్పలరాజు,కంఠస్ఫూర్తి బుజ్జి, అంబటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళా స్వయంసహాయ సంఘాల ఆర్థిక బలోపేతానికి సమిష్టి కృషి అవసరం

## సమస్యలు డీఆర్‌డీఏ దృష్టికి తీసుకురావాలి

## ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్. మూర్తి

## బ్యాంకర్ల సహకారం అత్యవసరం ఎల్‌డీఎమ్ డి.వి. ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం






రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలని, బ్యాంకర్లు సహకరించాలని డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్. మూర్తి కోరారు.తూర్పు గోదావరి జిల్లా డీఆర్‌డీఏ-సెర్ప్ ఆధ్వర్యంలో శుక్రవారం రాజమహేంద్రవరం రూరల్‌లోని సైన్స్ మ్యూజియం సమావేశ మందిరంలో అన్ని బ్యాంక్ కంట్రోలర్లు, బ్యాంక్ మేనేజర్లు, డీఆర్‌డీఏ సిబ్బంది పాల్గొన్న కన్వర్జెన్స్ సమావేశం ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్. మూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ, స్వయంసహాయక సంఘాల మహిళల ఆర్థిక చేకూర్పు చేసే విధానంలో ఎట్టి పరిస్థితుల్లోనూ మహిళా సంఘాలను ఇబ్బందులకు గురి చేయరాదని, రుణాల విడుదలలో పారదర్శకత పాటించాలని సూచించారు.

మైక్రో క్రెడిట్ ప్లాన్ (ఎం.సి.పి.) అనుసరించి ఎం.సి.పి.ల అమలులో ఆంక్షలు, నిలుపుదల, మహిళా నేతృత్వంలోని వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్, ఎస్సెచ్‌జీ ( ఎస్ హెచ్ జి ) పొదుపు మొత్తంలో స్థిర డిపాజిట్లు, ఎన్‌పిఎ ఎస్సెచ్‌జీల రికవరీ, అలాగే పీఎమ్‌ఈజీపీ ( పి ఎం ఈ జి పి ) %-% ప్రధాన్ మంత్రి ఉపాధి సృష్టి పథకం, పీఎమ్‌ఎఫ్‌ఎమ్‌ఈ ( పి ఎం ఎస్ ఎం ఈ ) %-% ప్రధాన్ మంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ పథకం యూనిట్ల గ్రౌండింగ్ వంటి అంశాలపై చర్చ నిర్వహించి, వాటి పరిష్కారం కోసం సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రభుత్వ పథకాల ద్వారా మంజూరు చేసిన మొత్తాన్ని రుణ మొత్తానికి సర్దుబాటు చేయకుండా జాగ్రత్త వహించాలని, అంతర్గత రుణాల సక్రమ వినియోగం జరగాలని ఆయన సూచించారు. ప్రతి కుటుంబం నుండి ఒక మహిళ పారిశ్రామిక వేత్తగా తయారవ్వడం ప్రభుత్వ లక్ష్యం అని, అందుకు ప్రతి బ్యాంకు, అధికారులు, డీఆర్‌డీఏ సిబ్బంది తమ వంతు బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు.2025%-%26 ఆర్థిక సంవత్సరానికి ఎం.సి.పి. మోడల్ కింద లక్ష్యం: 9246 ఎస్సెచ్‌జీలు ?698.83 కోట్ల రూపాయలు, కాగా ఇప్పటివరకు 6182 ఎస్సెచ్‌జీలు %- ?%461.18 కోట్ల రూపాయలు సాధించినట్లు తెలిపారు. బ్యాంకు రుణాల చెల్లింపులు, వసూళ్లలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే డీఆర్‌డీఏ దృష్టికి తీసుకురావాలని సూచించారు. బ్యాంకర్ల మధ్య పరస్పర సహకారం, సమన్వయం (మ్యూచువల్ అండర్‌స్టాండింగ్) తో లక్ష్య సాధన సులభమవుతుందని అన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ (ఎల్‌డీఎమ్) డి.వి. ప్రసాద్ మాట్లాడుతూ, మహిళా స్వయంసహాయ సంఘాల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంలో బ్యాంకర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి బ్యాంకు శాఖ మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం ఎస్సెచ్‌జీలకు సమయానికి రుణాలు మంజూరు చేయాలని, గ్రౌండింగ్ ప్రక్రియలో బ్యాంకులు చురుకైన భాగస్వామ్యం వహించాలని సూచించారు. బ్యాంకు స్థాయిలో ఎన్‌పిఎ ఎస్సెచ్‌జీల రికవరీ, పునరుద్ధరణ చర్యలు, స్థిర డిపాజిట్ల రూపంలో పొదుపులు పెంపు వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేస్తే మహిళా సాధికారతకు గట్టి బలాన్నిస్తుందని తెలిపారు. బ్యాంకు అధికారుల మధ్య సమన్వయం, డీఆర్‌డీఏ సిబ్బందితో పరస్పర అవగాహనతో కార్యక్రమాలు సాఫీగా సాగుతాయని బ్యాంకర్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.టి. నాయుడు, డీపీఎమ్ వై. జనార్ధన రెడ్డి, అన్ని బ్యాంక్ కంట్రోలర్లు, బ్రాంచ్ మేనేజర్లు, డీఆర్‌డీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


## యు వి ఆర్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ ఉమ్మడి వెంకట్రావు ఆధ్వర్యంలో

# ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి గుడి వద్ద మహా అన్నదానం...



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరంలో యు వి ఆర్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ ఉమ్మిడి వెంకట్రావు ఆధ్వర్యంలో ఆర్టీసి కాంప్లెక్స్ ప్రాంగణంలో శుక్రవారం శ్రీ కనక దుర్గమ్మ గుడి వద్ద మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా ఘనంగా నిర్వహించారు. దేవీ నవరాత్రులు అయిన తర్వాత దుర్గ గుడి మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.కార్తీక మాస విశిష్టత నిష్ఠా,నియమాలు పాటించి అయ్యప్ప స్వాములుకు,



శివ మాల భక్తులకు, భవాని భక్తులకు, సత్యదేవుని దీక్షా భక్తులకు దుర్గదేవి సన్నిధిలో ప్రత్యేక ఏర్పాట్లు తోభక్తి శ్రద్ధలతో నియమాలు పాటించి యు వి ఆర్ సంస్థ ఈ పుణ్య కార్యం నిర్వహించింది .బీజేపీ జిల్లా మాజి అధ్యక్షుడుచిలుకూరి రామ్ కుమార్, బీజేపీ జిల్లా మాజీ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకటరావు, నగర పంచాయితీ చైర్ పర్సన్ అలమండ సత్య వతి చలమయ్య,కౌన్సిలర్లు బోదిరెడ్డి గోపి, మూది నారాయణ స్వామీ, బదిరెడ్డి గోవిందు.పార్టీలకు అతీతంగా యు వి అర్అభిమానులు తరలి వచ్చారు.ఏలేశ్వరం పుర ప్రజలతో పాటు, పరిసర ప్రాంతాలకి చెందిన ప్రజలు, భక్తులు భారీగా తరలి వచ్చి సమారు 500మంది అన్న ప్రసాదం స్వీకరించి, అన్న దాత సుఖీభవ అంటూ యు వి ఆర్ కుటుంబ సభ్యులను దీవించి వెళ్లారు.

ప్రజాభూమి
జనరల్ 18
శనివారం , 25 అక్టోబర్, 2025

# వైసీపీ బీసీ నాయకురాలు అనూ యాదవ్ అక్రమ అరెస్టుపై మాజీ ఎంపీ మార్గాని భరత్ మండిపాటు

**త్రీటౌన్ వద్ద ఉద్రిక్తత**
**పోలీసు స్టేషన్ వద్ద బైఠాయింపు వైసీపీ శ్రేణుల ఆందోళన**
**అనూ యాదవ్ కు 41 నోటీసు ఇచ్చి పంపించిన పోలీసులు**
**బీసీ మహిళను రెండు గంటలు పోలీసు స్టేషన్ లో కూర్చోబెడతారా ?**
**పోలీసులను నిలదీసిన మార్గాని భరత్**





ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం

రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఫ్లెక్సీ పై పేడ రాశారనే అభియోగంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అను యాదవ్ పై కేసు నమోదు చేసి త్రీటౌన్ పోలీసు స్టేషన్ కు తీసుకురావడంతో మాజీ ఎంపీ, వైసీపీ నగర అధ్యక్షుడు,రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ స్టేషన్ వద్ద బైఠాయించి ఆందోళన చేపట్టడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆమె ఇంటికి వెళ్ళిన పోలీసులు శుక్రవారం అనూ యాదవ్ ను స్టేషన్ కు తీసుకు వచ్చి రెండుగంటలు కూర్చోబెట్టారు.ఈ విషయం తెలిసి అక్కడకు చేరుకున్న వైసీపీ శ్రేణులు భరత్ ఆధ్వర్యంలో ఆందోళన చేయడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.పోలీసులు దిగివచ్చి ఆమెకు 41 సీఆర్పీ నోటీసులు ఇచ్చి బయటకు పంపించారు. వైసీపీ శ్రేణులు ఇంటికి వెళ్ళిపోతుండగా పోలీసు స్టేషన్ గేటు వద్ద అడ్డుకున్న సీఐ అప్పారావు మళ్లీ స్టేషన్ లోకి రావాలని కోరడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేసారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులపట్ల. త్రీ టౌన్ ఎస్ఐ అప్పలరాజు దురుసుగా ప్రవర్తించడంతో మాజీ ఎంపీ మార్గాని భరత్ మండిపడ్డారు.

దీంతో మళ్లీ ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది.దురుసుగా ప్రవర్తించిన ఎస్.ఐపై. చర్యలు తీసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డిమాండ్ చేశాయి.ఈ సందర్భంగా మార్గాని భరత్ మీడియాతో మాట్లాడుతూ మహిళలపై వరుసగా జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా ఫ్లెక్సీలోని రాజమండ్రిలో ఈవీఎం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముఖంపై కోపంతో ఎవరైనా పేడ రాసి ఉండొచ్చు.అంతమాత్రం చేత బీసీ వర్గానికి చెందిన మహిళా నాయకురాలు అనూ యాదవ్ ను అరెస్టు చేసి ఎలా తీసుకు వస్తారని ప్రశ్నించారు.తుని,రాజమండ్రి ప్రభుత్వ వసతి గృహంలో జరిగిన సంఘటనలపై మహిళలు ప్రశ్నిస్తే ఈవీఎం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కేసు పెట్టిస్తారా అని ఆయన నిలదీశారు.అసలు బాలికల వసతి గృహం వద్ద ఈవీఎం ఎమ్మెల్యే ఫ్లెక్సీ ఎందుకు,దానికి పర్మిషన్ ఉందా అని ఆయన ప్రశ్నించారు.మోరంపూడి ఫ్లై ఓవర్ వద్ద తన పేరుతో ఉన్న శిలాఫలకాన్ని ఆదిరెడ్డి వాసు అనుచరులు గునపాలతో బద్దలు కొట్టినప్పుడు తాను ఫిర్యాదు చేసినా ఎవరి మీద చర్యలు తీసుకోలేదని,ఇప్పుడు మాత్రం పేడ రాశారని ఏకంగా పదిమంది పోలీసులు అనూ యాదవ్ ఉంటున్న అపార్టమెంట్ కు వెళ్ళి అరెస్టు చేయడమేమిటని భరత్ నిలదీశారు.ఇది ఆమె గౌరవానికి భంగం కలిగించడమేనని మండిపడ్డారు.ఎమ్మెల్యే మనిషి మద్యం సిండికేట్ కు సంబంధించి మాట్లాడిన ఆడియో బయటపెడితే ఎలాంటి చర్యలు తీసుకోని పోలీసులు మహిళను రెండు గంటలు స్టేషన్ లో కూర్చోబెట్టారని ఆయన విమర్శించారు. వారిపై కోర్టులో కేసు వేస్తామని హెచ్చరించారు.అప్పటికీ ఇప్పటికీ పాలన ఎలా ఉందో ప్రజలు గమనిస్తున్నారని మార్గాని భరత్ వ్యాఖ్యానించారు.అనూ యాదవ్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఫ్లెక్సీపై పేడ రాసినట్లు సీసీ ఫుటేజీ ఉందని పోలీసులు చెబుతున్నారని,మరి నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు ఆడియో ను తమ నాయకుడు మార్గాని భరత్ బయటపెడితే పోలీసులు చర్య తీసుకోలేదని విమర్శించారు.ఇలాంటి కేసులకు తాను భయపడేది లేదన్నారు.న్యాయవాది శంభూ ప్రసాద్ మాట్లాడుతూ 41 నోటీసులు ఇచ్చి పంపాల్సిన ఈ కేసులో పోలీసులు అతిగా స్పందించి అనూ యాదవ్ ను అరెస్టు చేసి స్టేషన్ కు తీసుకు వచ్చారని,దీనిపై న్యాయపరంగా పోరాటం చేస్తామని చెప్పారు.

# కర్నూలు ఉదంతంతో వింజమూరులో విషాదఛాయలు

- ఒకే కుటుంబీకులు నలుగురు మాంసపు ముద్దలుగా మారిన వైనం
- తల్లిదండ్రులకు మిగిలిన క్షోభ
- కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్

నెల్లూరు ప్రజా భూమి ప్రతినిధి





కర్నూలు జిల్లా, కర్నూలు పట్టణ సమీప ప్రాంతంలో చోటు చేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం ఉదంతంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృత్యువాత పడ్డ సంఘటనతో నెల్లూరు జిల్లా వింజమూరు మండలం గొల్లవారి పల్లె గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి. వింజమూరు మండలం గొల్లవారిపల్లె గ్రామానికి చెందిన గొల్ల మాల కొండయ్య సుశీలమ్మ దంపతుల ఏకైక కుమారుడు గోళ్ళ రమేష్ తన కుటుంబంతో బెంగళూరులో జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే ఇటీవల దీపావళి పర్వదినం పురస్కరించుకొని బెంగళూరు నుంచి హైదరాబాదుకు బంధువులతో కలసి వెళ్లి విహారయాత్ర పూర్తి చేసుకున్నారు. కావేరి వోల్వ ఏసీ బస్సులో గురువారం రాత్రి గొళ్ల రమేష్(35)భార్య అనూష(32), కుమారుడు శశాంక్(8), కుమార్తె మన్విత(6) లు వారి బంధువులతో కలిసి హైదరాబాదులో గురువారం రాత్రి బయలుదేరారు. ఈ క్రమంలో భాగంగా కర్నూలు దాటిన తరువాత చోటు చేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఏర్పడిన అగ్ని కీలలో వారంతా కుటుంబంతో కలిసి మాంసపు ముద్దలుగా కూర్చున్న సీటులోనే కనిపించటం జరిగినది తెలిసిందే. ఈ ఉదంతం చూపరులను సైతం కంటతడి పెట్టించినట్లుగా కనిపిస్తుంది. ఈ ఉదంతంతో రమేష్ తల్లిదండ్రులకు వృద్ధాప్య దశలో క్షోభను మిగిల్చింది అని చూడగలం. వింజమూరు గొల్లవారిపల్లెలోని తల్లిదండ్రులు, బంధువులు శోకసముద్రంలో మునిగిపోయారు. గొల్ల రమేష్ వివాహము చేసుకున్నది కూడా స్వయాన అక్క కుమార్తె కావడం విశేషం. రమేష్ అక్కకు కుమారుడు, కుమార్తె సంతానం. రమేష్ అక్క గతంలో భర్తను, కుమారుని కోల్పోయి ఉంది. ప్రస్తుతం ఉన్న ఒక్క కుమార్తె కుటుంబంతో చనిపోవడంతో ఆమె కూడా ఒంటరి స్థితికి చేరింది.

ఈ ఉదంతం గమనిస్తున్న స్థానికులు, బంధువులు ఆ కుటుంబానికి ఎందుకిన్ని కష్టాలు దేవుడు పెట్టాడని ప్రశ్నిస్తున్నారు. ఈ ఉదంతం వి, ప్రచార మాధ్యమాల్లో చూస్తూ ఉన్న యావత్తు గ్రామం వారు విషాదఛాయలు అలుముకున్నాయి వైనం కనిపిస్తుంది. ఈ సంఘటన తెలుసుకున్న ఉదయగిరి నియోజకవర్గం శాసనసభ్యులు కాకర్ల సురేష్, అధికార యంత్రాంగంతో కలసి ఆ గ్రామానికి చేరుకుని రమేష్ తల్లిదండ్రులను, బంధువులను ఓదార్చే క్రమంలో మునిగిపోయారు. రమేష్ తల్లిదండ్రులకు బంధువులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు.

గత ఎలక్షన్లలో రమేష్ తనకు ఎంతగానో ఈ ప్రాంతం నుండి సహకరించిన వైనం గుర్తు చేశారు. ఈ సందర్భంగా కుమారుడి కుటుంబాన్ని కోల్పోయిన గొల్ల మాలకొండయ్య సుశీలమ్మ దంపతులకు వారి కుమార్తె కు, ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రభుత్వం నుంచి రావలసినటువంటివి అన్ని వచ్చేటట్లు చేస్తామని ఆయన భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

## తుని సంఘటన లాంటివి పునరావృతం కాకుండా చూడాలి..

**ఈ మధ్య విద్యార్థినిలు మహిళలపై జరుగుతున్న అమానుష్యమైన సంఘటనల రాష్ట్రంలో ఎక్కువ అయ్యాయి..**
**తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టికె విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపణ..**

ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం





రాజమహేంద్రవరంలో ఇటీవల గవర్నమెంట్ హాస్టల్ బాలికపై జరిగిన అత్యాచార సంఘటనకు వ్యతిరేకంగా శుక్రవారం ఉదయం గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులు, ఆడపిల్లలు, మహిళలపై జరుగుతున్న అమానుషమైన సంఘటనలు ఈ మధ్య కాలంలో రాష్ట్రంలో ఎక్కువయ్యాయని వాటిని నిర్మూలించడానికి కూటమి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకొని అవి మరలా రాష్ట్రంలో జరగకుండా చూడాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులపై ఉందని అన్నారు.రాజమహేంద్రవరంలో గవర్నమెంట్ హాస్టల్లో ఉన్న విద్యార్థినిపై జరిగిన సంఘటనతో తల్లిదండ్రులు విద్యార్థినులను (ఆడపిల్లలను) బయటికి పంపాలంటే జంకుతున్నారని అన్నారు.రాజమహేంద్రవరంలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థినిపై అఘాయిత్యానికి పాల్పడిన వారిపై కఠినాతి కఠినమైన సెక్షన్లను నమోదు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి త్వరగా విచారించి వారికి కఠినాతి కఠినమైన శిక్ష విధించాలని అన్నారు. అలాగే విధి నిర్వహణలో నిర్లక్ష్య వైఖరి వ్యవహరించిన హాస్టల్ వార్డెన్ ని ఉద్యోగం నుండి తొలగించాలని సూచించారు. మహిళా కళాశాలలు, మహిళా హాస్టల్ లు వంటి వాటి దగ్గర ఇటువంటి సంఘటనలు జరగడానికి ఎక్కువగా ఆస్కారం ఉంటుందని అటువంటి చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేటట్లు అధికారులు చూడాలని, అక్కడికి పోలీసు వారిని ప్రతిరోజు పంపించి మానిటరింగ్ చేయమని సూచిస్తూ,లోగడ మహిళా కళాశాలల దగ్గరికి ఉదయం పూట పోలీసు వారిని పంపి మానిటరింగ్ చేసే వారిని అలాగే కళాశాలలు విడిచి పెట్టే సమయానికి కూడా పోలీసు వారిని పంపి మానిటరింగ్ చేసే వారిని, తగిన శాఖల మానిటరింగ్ ఈ మధ్యకాలంలో జరగటం లేదు మానిటరింగ్ లేనందువలన ఇటువంటి సంఘటనలు జరగడానికి ఆస్కారం ఉంటుంది కనుక పోలీస్ వారిని పెట్రోలింగ్ నిమిత్తం మహిళా కళాశాలల దగ్గరకు ఉదయం పూట మరియు సాయంత్రం పూట వెళ్లేటట్లు ఏర్పాటు చేయాలని వివిధ శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మోతా శారద, నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మేడవరపు భద్రం దొర, రాజానగరం నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ వడయార్, పిసిసి జనరల్ సెక్రెటరీ చిన్న మురళీకృష్ణ, కడియం నియోజకవర్గం ఇన్చార్జి కోఆర్డినేటర్ టి. రామారావు, ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వడయార్, ఆల్ ఇండియా ఎన్.ఎస్.యు.ఐ పట్టాభి, ఎస్సీ కమిటీ బత్తిన చంద్రరావు, దొంతమల్ల రామ్ కుమార్, దయ్యాల రాజు, అమ్మాజీ, రామలక్ష్మి, తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## బాలల సంరక్షణ - వ్యక్తిగత భద్రతపై అవగాహన కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం భాగంగా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ, వ్యక్తిగత భద్రతపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమం జిల్లా బీసీ వెల్ఫేర్ మరియు సాధికారత అధికారి బి. శశాంక అధ్యక్షతన రాజమహేంద్రవరం కోటిపల్లి బస్టాండ్ వద్ద గల బీసీ వెల్ఫేర్ హాస్టల్లో శుక్రవారం నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ సాధికారత అధికారి టి. శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు కృషి చేసి అభివృద్ధి సాధించడంతో పాటు వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మంచి స్పర్శ, చెడు స్పర్శల మధ్య తేడా తెలుసుకోవడం ద్వారా పిల్లలు తమను తాము రక్షించుకోవచ్చని వివరించారు. మంచి స్పర్శ అనేది తల్లిదండ్రుల ప్రేమలో మాత్రమే లభిస్తుందని, అసౌకర్యం కలిగించే లేదా అసహ్యం అనిపించే స్పర్శను వెంటనే డోంట్ టచ్ అని నిరాకరించాలన్నారు.అలాగే పోక్సో చట్టం %-% 2012 (బాలలపై లైంగిక వేధింపుల నిర్మూలన చట్టం) మరియు బాల్యవివాహ నిషేధ చట్టం %-% 2006 గురించి వివరించారు. కనీస వివాహ వయస్సు అబ్బాయికి 21 సంవత్సరాలు, అమ్మాయికి 18 సంవత్సరాలుగా నిర్ధారించబడినది, ఈ వయస్సు నిండకముందు జరిగే వివాహం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. అలాంటి బాల్యవివాహానికి సహకరించే వారిపై రెండు సంవత్సరాల జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా లేదా రెండూ విధించబడతాయని తెలిపారు.అదేవిధంగా ఎక్కడైనా బాల్యవివాహం జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్లైన్ %-% 1098 కు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఆర్. అనంత ప్రదీప్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ( ఎన్ఐసి) జి. క్రాంతిలాల్, వన్ స్టాప్ సెంటర్ పారా లీగల్ ఆఫీసర్ డి. మంజు భార్గవి, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎ. సుబ్బారావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ వి. శిరీష, అవుట్రీచ్ వర్కర్ ఎస్. పావని, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎ. సూర్యకుమారి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించిన ఏవో జోకా అమృత

**మంతా తుఫాన్ నేపథ్యంలో రైతులకు ఏవో పలు సూచనలు**



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ఇటీవల కురిసిన వర్షాలకు ప్రత్తిపాడు మండలంలో ప్రస్తుతానికి ఎటువంటి పంట నష్టం జరగలేదని ప్రత్తిపాడు వ్యవసాయ శాఖ అధికారిణి జోకా అమృత ఒక ప్రకటనలో తెలియచేసారు. ఈ సందర్భంగా ఆమె ఎమ్మార్వో సూర్య ప్రభ,ఆర్ఐ గోపాలకృష్ణ,వ్యవసాయ సిబ్బందితో కలిసి పొలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటన వివరాలు సేకరించారు. మంతా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో మండలంలో ఉన్న రైతులు అందరూ అప్రమత్తంగా ఉండాలని,అలాగే రైతులకు వ్యవసాయ శాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలని ఏవో జోకా అమృత ఆదేశించారు.అలాగే పంట పొలాల్లో వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను తన సిబ్బంది ద్వారా రైతులకు తెలియచేయాలని ఏవో జోకా అమృత సూచించారు.

## దొండగుంట రేవు వద్ద అక్రమ ఇసుక రవాణా పట్టివేత కలెక్టర్ ఆదేశాలతో సంయుక్త తనిఖీ

**ఎడి మైన్స్ ఫణి భూషణ్ రెడ్డి**

ప్రజా భూమి ప్రతినిధి కొవ్వూరు.



జిల్లా స్థాయి ఇసుక కమిటీ తూర్పుగోదావరి జిల్లా చైర్మన్ %ట% జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు సాధారణ తనిఖీ కార్యక్రమం శుక్రవారం చేపట్టడం జరిగింది.ఈ నేపథ్యంలో జిల్లా గనులు మరియు భూగర్భశాఖ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి, రాయల్టీ ఇన్స్పెక్టర్ శ్రీమతి డి. జ్యోతిర్మయి, ఇన్స్పెక్టర్ ఆంజనేయులు తదితర జిల్లా స్థాయి ఇసుక టాస్క్ ఫోర్స్ అధికారులు కలిసి కొవ్వూరు మండలం దొండగుంట గ్రామంలోని డిసిల్టేషన్ రీచ్ వద్ద గల ఇసుక ర్యాంపును సందర్శించి తనిఖీ చేశారు.తనిఖీ సందర్భంగా పరిమితికి మించి అధిక లోడ్తో వెళ్తున్న AP07TG 6881, AP39TY 3333, AP39UY 1259, AP39TK 1249 వాహనాలు గుర్తించబడ్డాయి. వాటిని తదుపరి చర్యల కోసం సంరక్షణ నిమిత్తం కొవ్వూరు పోలీస్ స్టేషన్కు అప్పగించడమైనది.అలాగే, పట్టుపల్లిరెడ్డి సుధీర్ రెడ్డి, రావులపాలెం (వి), గంపలగూడెం (ఎం), ఎన్టీఆర్ జిల్లా వారు TS05UE 4899, TS07UK 6129, TS05UF 3555 వాహనాలలో ఒక్కొక్క లారీకి సుమారు 36 టన్నుల ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. విచారణలో, ఉచిత ఇసుక విధానం %-% 2024లో ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని 12.09.2025 నుండి 23.10.2025 మధ్య మొత్తం 2071 మెట్రిక్ టన్నుల ఇసుక పొందినట్లు తేలింది.అయితే, సంబంధిత గ్రామమైన రావులపాలెం (వి), గంపలగూడెం (ఎం) వద్ద అధికారులు తనిఖీ చేసినప్పుడు ఎటువంటి ఇసుక నిల్వలు లేవని నిర్ధారించబడింది. దాంతో, ఇసుకను దొండగుంట గ్రామం నుండి రావులపాలెం పేరుతో తరలించి, వాస్తవానికి తెలంగాణ రాష్ట్రానికి రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. అందువల్ల, ఆ వాహనాలను సంరక్షణ నిమిత్తం కొవ్వూరు పోలీస్ స్టేషన్కు అప్పగించి, చట్టపరమైన చర్యలు ప్రారంభించడమైనది.ఉచిత ఇసుక విధానం 2024 మార్గదర్శకాలను ఉల్లంఘించినవారు, పరిమితికి మించి ఇసుక రవాణా చేసినవారు లేదా నిషేధితంగా ఇతర రాష్ట్రాలకు ఇసుక తరలించినవారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అధికారులు హెచ్చరించారు. ఫణి భూషణ్ రెడ్డి జిల్లా గనులు భూగర్భశాఖ అధికారి. జ్యోతిర్మయి రాయల్టీ ఇన్స్పెక్టర్ఆంజనేయులు ఇన్స్పెక్టర్,జిల్లా స్థాయి ఇసుక టాస్క్ ఫోర్స్ అధికారులు ఈ తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తిరుమాలిలో ఉచిత పశు వైద్య శిబిరం



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.

ఏలేశ్వరం మండలంలోని తిరుమాలి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు.ఈ శిబిరంలో 50 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స నిర్వహించి ఉచితంగా మందులు అందజేసారు. అలాగే 300 పశువులకు గాలి కుంటు వ్యాధి కి టీకాలు వేశామని సంస్థ ఉపసంచాలకులు డాక్టర్ కాంతారావు తెలిపారు. ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం చెయ్యి దూడలు పుట్టించే వీర్యాన్ని రూ 500 నుండి 150 రూపాయలకు తగ్గించిందన్నారు.ఈ వాతావరణ పరిస్థితులు దృశ్య ప్రతి రైతు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో ప్రత్తిపాడు సహాయ సంచాలకులు డాక్టర్ యోగేశ్వర్, డాక్టర్ ప్రసాద్,డాక్టర్ సాయి కృష్ణ,గ్రామ సర్పంచ్ సూతి వీర కృష్ణ ప్రసాద్, కూటమి నాయకులు సూది వీర ప్రభాకర్ తదితరులు ఉన్నారు.